జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు


9440231967, 7989694528

రంగారెడ్డి | గురువారం 18 సెప్టెంబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 264 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# మహిళల భద్రతలో విశాఖ అగ్రస్థానం




- ప్రధాని మోదీ దేశానికి అతిపెద్ద ఆస్తి.
- గత నాయకులు టెలికామ్ రంగంలో సంస్కరణలు చేపట్టలేదు
- వాజ్‌పేయి హాయంలోనే టెలికామ్ రంగంలో సంస్కరణలు మొదలయ్యాయి
- మౌలిక సదుపాయాల రంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చారు
- ఐటీ రంగంలో భారత్ చాలా బలంగా ఉంది
- గణితం, ఆంగ్లంలో ముందుండడం కలిసి వస్తోంది.

**విశాఖపట్నం**

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దేశ పురోగతిలో తనవంతు పాత్ర పోషిస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. విశాఖలో నిర్వహించిన గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ బిజినెస్ సమ్మిట్‌లో సీఎం మాట్లాడారు. "సరైన సమయంలో సరైన నాయకుడు.. ప్రధాని మోదీ. 75వ జన్మదినం జరుపుకొంటున్న మోదీకి శుభాకాంక్షలు. ప్రధాని మోదీ దేశానికి అతిపెద్ద ఆస్తి. గత నాయకులు టెలికామ్ రంగంలో సంస్కరణలు చేపట్టలేదు. వాజ్‌పేయి హాయంలోనే టెలికామ్ రంగంలో సంస్కరణలు మొదలయ్యాయి. మౌలిక సదుపాయాల రంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చారు. 1991లో పీవీ నరసింహారావు ఆర్థిక సంస్కరణలు తీసుకొస్తే.. రెండో తరం సంస్కరణలు నేను తీసుకువచ్చాను. ఐటీ రంగంలో భారత్ చాలా బలంగా ఉంది. గణితం, ఆంగ్లంలో ముందుండడం కలిసి వస్తోంది. - మిగతా3లో



## కనురెప్పపాటులో పాక్‌ను మన సైనికులు మోకాళ్లపై కూర్చోబెట్టారు

- నిజాం పాలనలో హైదరాబాద్ సంస్థానంలో ఎన్నో దారుణాలు: మోదీ
- "ఈ రోజు సెప్టెంబర్ 17. ఇది మరో చరిత్రాత్మకమైన రోజు
- సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎంతో ధైర్య సాహసాలు చూపించి హైదరాబాద్‌ను దేశంలో విలీనం చేశారు
- దీంతో నిజాం అకృత్యాల నుంచి సంస్థానానికి విముక్తి లభించింది
- దానికి గుర్తుగా హైదరాబాద్ విమోచన దినం నిర్వహిస్తున్నాం"
- దేశ ఐక్యత కోసం మన సైనికులు అనేక త్యాగాలు చేశారు.



## చోరబాటుదారులను కాపాడేందుకే కాంగ్రెస్ ర్యాలీలు

- చొరబాటుదారుల ఓట్లతో గెలవాలని కాంగ్రెస్ చూస్తోంది
- దేశ ఓటర్లను విశ్వసించడం లేదు
- హస్తం పార్టీ అసలు స్వరూపాన్ని గుర్తించే సమయం ఆసన్నమైంది
- ఓటర్ల జాబితా ప్రక్షాళన కోసం ప్రత్యేక సమగ్ర సవరణకు భాజపా మద్దతిస్తోంది"
- కేంద్ర మంత్రి అమిత్ షా




## ఈవీఎంలపై ఈసీ కీలక నిర్ణయం

- బిహార్ ఎన్నికల నుంచి ఈసీ కొత్త నిబంధనలు అమలు
- ఈవీఎంలపై గుర్తులతో పాటు అభ్యర్థుల కలర్ ఫొటోలు ఏర్పాటు
- ఈవీఎంపై 20 ఎంఎం సైజులో అభ్యర్థి కలర్ ఫోటోతో పాటు 40 ఎంఎం సైజులో పార్టీ సింబల్

## ఇది ఆరంభం మాత్రమే.. ఇంకా ఎన్నో సంస్థలతో చర్చలు జరుగుతున్నాయి




- సీఎం చంద్రబాబు వల్లే 15 నెలల్లో ఏపీకి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి
- క్వాంటమ్ వ్యాలీ, డేటా సిటీలతో ఏపీ రూపురేఖలు మారిపోతాయి
- పరిశ్రమల స్థాపనకు ప్రతిబంధకంగా ఉన్న నిబంధనలను సవరిస్తున్నాం

**ఇంటర్నెట్ డెస్క్:**

స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను చేతల్లో చూపిస్తున్నామని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. యూకేలో బిజినెస్ ఫోరమ్ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఎం చంద్రబాబు వల్లే 15 నెలల్లో ఏపీకి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. క్వాంటమ్ వ్యాలీ, డేటా సిటీలతో ఏపీ రూపురేఖలు మారిపోతాయన్నారు. పరిశ్రమల స్థాపనకు ప్రతిబంధకంగా ఉన్న నిబంధనలను సవరిస్తున్నట్లు వివరించారు. "భారతదేశంలో అతిపెద్ద స్టీల్ ప్లాంట్‌ను ఆర్సెలార్ మిత్తల్ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయబోతోంది. నవంబర్‌లో దీని నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. - మిగతా3లో

## బలపడుతున్న రూపాయి

- భారత్, అమెరికా మధ్య వాణిజ్య చర్చలు పునఃప్రారంభం కానుండటంతో మార్కెట్‌లో సానుకూల వాతావరణం
- రూపాయి బుధవారం ట్రేడింగ్‌లో భారీ లాభాలు నమోదు
- అమెరికా ఆర్థిక వ్యవస్థ మాంద్యం అంచున ఉందని వస్తున్న వార్తలతో డాలర్ ప్రపంచవ్యాప్తంగా ఒత్తిడికి గురైంది.






## జీఎస్టీ సంస్కరణలతో ప్రజల చేతుల్లో డబ్బు పెరుగనుంది

- జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాలు ఈ నెల 22 నుంచి అమల్లోకి వస్తాయి
- అనేక రంగాల్లో ఇప్పటికే జీఎస్టీ ప్రయోజనాలు చేకూరాయి
- పన్ను శ్లాబ్‌లను నాలుగు నుంచి రెండుకు తగ్గించాం
- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

# డంపింగ్ యార్డు రహిత రాష్ట్ర సాధనే లక్ష్యం




- అమృత్-2.0 పనులకు త్వరలో టెండర్లు పిలుస్తాం
- ప్రతి ఇంటికీ కుళాయిల ద్వారా స్వచ్ఛమైన నీటిని ఇస్తాం
- ఖజానా ఖాళీ అయినా గౌరవ సీఎం అపార అనుభవంతో అభివృద్ధి వైపు పరుగులు
- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పట్టణ ప్రాంతాల్లో పనులు చేపడుతున్నాం
- ముఖ్యమంత్రి స్వచ్ఛతకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నారు
- పూర్తిస్థాయిలో స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛభారత్ సాకారంలో ప్రజలు భాగస్వామ్యం కావాలి
- స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో మునిసిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ

**విజయవాడ**

ఆంధ్రప్రదేశ్‌ను డంపింగ్ యార్డు రహితంగా మార్చేందుకు వినూత్న విధానాలను అనుసరిస్తున్నామని, పూర్తిస్థాయిలో స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛ భారత్ సాకారంలో ప్రజలు భాగస్వాములు కావాలని రాష్ట్ర మునిసిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు పి.నారాయణ పిలుపునిచ్చారు. మంత్రివర్యులు పి.నారాయణ బుధవారం విజయవాడ - మిగతా3లో

# ఆ డబ్బంతా ఎవరి జేబుల్లోకి వెళ్తోంది?

- వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి మేరుగ నాగార్జున
- జగన్ తెచ్చిన మెడికల్ కాలేజీలను చంద్రబాబు సర్కార్ అమ్ముకునే ప్రయత్నం
- "అసలు మెడికల్ కాలేజీల కోసం చంద్రబాబు, జగన్‌లలో ఎవరు కృషి చేశారో చర్చించే దమ్ము టీడీపీ నేతకు ఉందా?
- చివరికి జగన్ ఇచ్చిన ఇళ్ల పట్టాలను కూడా రద్దు చేసే ఆలోచన చేయటం సిగ్గుమాలిన చర్య
- రెండు రోజులపాటు నిర్వహించిన కలెక్టర్ల సమావేశంలో ఏం నిర్ణయం తీసుకున్నారు?.
- "యూరియా కొరత నుండి గిట్టుబాటు ధర వరకు అన్నివిధాలా రైతులు నష్టపోతున్నా పట్టించుకోవటం లేదు.



# కనురెప్పపాటులో పాక్‌ను మన సైనికులు మోకాళ్లపై కూర్చోబెట్టారు

**ఇంటర్నెట్‌డెస్క్:** నిజాం పాలనలో హైదరాబాద్ సంస్థానంలో అనేక దారుణాలు జరిగాయని ప్రధాని నరేంద్ర మోదీ గుర్తుచేశారు బుధవారం మధ్యప్రదేశ్‌లోని ధార్ జిల్లాలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. "ఈ రోజు సెప్టెంబర్ 17. ఇది మరో చరిత్రాత్మకమైన రోజు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎంతో ధైర్య సాహసాలు చూపించి హైదరాబాద్‌ను దేశంలో విలీనం చేశారు. దీంతో నిజాం అకృత్యాల నుంచి సంస్థానానికి విముక్తి లభించింది. దానికి గుర్తుగా హైదరాబాద్ విమోచన దినం నిర్వహిస్తున్నాం" అని మోదీ అన్నారు. దేశ ఐక్యత కోసం మన సైనికులు అనేక త్యాగాలు చేశారని కొనియాడారు.

**ఆపరేషన్ సిందూర్‌పై ప్రశంసలు..**

అణు ముప్పులకు నవ భారతం భయపడదని మోదీ అన్నారు. "ఇది నవభారతం. ఎవరికీ భయపడదు. శత్రువుల భూభాగంలోకి వెళ్లి వారిని మన బలగాలు మట్టుపెట్టాయి. అణుబెదిరింపులకు తలొగ్గదు" అని స్పష్టం చేశారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసీం మునీర్ అణు బెదిరింపులపై మరోసారి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పహల్గాం ఉగ్రదాడికి ఆపరేషన్ సిందూర్ తో భారత్ గట్టి బదులు ఇచ్చిన సంగతి తెలిసిందే.




ఈ దాడుల్లో జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్ కుటుంబంలోని పలువురు ప్రాణాలు కోల్పోయినట్లు నాడు కథనాలు వచ్చాయి. తాజాగా ఈ విషయాన్ని జైషే కమాండర్ మసూద్ ఇలియాస్ కశ్మీరీ అంగీకరించిన సంగతి తెలిసిందే. భారత్ ఆర్మీ తమ రహస్య స్థావరాల్లోకి ప్రవేశించి ఎలా దాడులు చేసిందనే విషయాలను వెల్లడిం చాడు. పాకిస్థాన్ బుద్ధిని వారు బయటపెట్టారంటూ దీనిని ఉద్దేశించి మోదీ వ్యాఖ్యలు చేశారు.

**'స్వస్థ్ నారీ సశక్త్ పరివార్' కార్యక్రమం ప్రారంభం..**

పుట్టిన రోజున మధ్యప్రదేశ్‌లో పర్యటిస్తోన్న ప్రధాని మోదీ.. స్వస్థ్ నారీ - సశక్త్ పరివార్, రాష్ట్రీయ పోషణ్ మాహ్ కార్యక్రమాలను ప్రారంభించారు. మహిళల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, మెరుగైన వైద్య సేవల ద్వారా కుటుంబాలను, దేశాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో ఈ పథకాలను తీసుకొచ్చారు.

గత ప్రభుత్వాల తీరును పరోక్షంగా విమర్శిస్తూ, "దశాబ్దాలు గడిచిపోయినా ఈ చారిత్రక విజయాన్ని ఎవరూ పెద్దగా జరుపుకోలేదు. కానీ మా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చిరస్మరణీయం చేసింది. మేము ఈ రోజును 'హైదరాబాద్ విమోచన దినం'గా జరపడం ప్రారంభించాం. ఈ రోజు హైదరాబాద్‌లో ఈ వేడుకను ఎంతో గర్వంగా జరుపుకుంటున్నారు" అని తెలిపారు. 1948 సెప్టెంబర్ 17న నాటి హైదరాబాద్ రాష్ట్రం భారత యూనియన్‌లో విలీనమైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సెప్టెంబర్ 17న అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పట్టణ స్థానిక సంస్థలు, గ్రామ పంచాయతీలలో జాతీయ జెండాను ఎగురవేస్తారు.

# జీఎస్టీ సంస్కరణలతో ప్రజల చేతుల్లో డబ్బు పెరుగనుంది

దేశవ్యాప్తంగా మొత్తం 140 కోట్ల మందికి వర్తించే జీఎస్టీపై పెద్ద నిర్ణయం తీసుకున్నామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాలు ఈ నెల 22 నుంచి అమల్లోకి వస్తాయని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నం సిటీలోగల మధురవాడలో జీఎస్టీ సంస్కరణలపై నిర్వహించిన సమావేశంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడారు. అనేక రంగాల్లో ఇప్పటికే జీఎస్టీ ప్రయోజనాలు చేకూరాయని, పన్ను శ్లాబ్‌లను నాలుగు నుంచి రెండుకు తగ్గించామని చెప్పారు. 12 శాతం పన్ను పరిధిలో ఉండే వస్తువుల్లో దాదాపు 99 శాతం వస్తువులను 5 శాతం పన్ను శ్లాబ్ పరిధిలోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా 28 శాతం పన్ను శ్లాబ్‌లో ఉండే సిమెంట్ సహా 90 శాతం వస్తువులను 18 శాతం పన్ను శ్లాబ్ పరిధిలోకి తెచ్చినట్లు చెప్పారు. 2017కు ముందు మొత్తం 17 రకాల పన్నులు ఉండేవని, వాటిపై 8 సెస్సులు కూడా ఉండేవని ఆర్థిక మంత్రి గుర్తుచేశారు. ఉదాహరణకు 2017కు ముందు




సబ్బు ధర ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా ఉండేదని, అన్నింటినీ కలిపి దేశవ్యాప్తంగా ఒకే పన్ను, నాలుగు శ్లాబ్‌ల రూపంలో జీఎస్టీని తీసుకొచ్చామని మంత్రి చెప్పారు. 2017-18 ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ ద్వారా రూ. 7.19 లక్షల కోట్ల ఆదాయం వచ్చిందని, 2024-25 ఆర్థిక సంవత్సరంలో అది రూ. 22.08 లక్షల కోట్లకు చేరిందని అన్నారు. ప్రజలపై భారం తగ్గించేందుకే జీఎస్టీ తీసుకొచ్చామని తెలిపారు. పాలు, పెరుగు సహా పలు నిత్యావసరాలను 5 శాతం పన్ను శ్లాబ్ నుంచి సున్నా శాతానికి తీసుకొచ్చామని చెప్పారు. మధ్యతరగతికి ఉపశమనం కలిగించేలా చర్యలు తీసుకున్నామన్నారు. కారు, ఫ్రిజ్, ఏసీని 28 శాతం నుంచి 18 శాతానికి తీసుకొచ్చామని చెప్పారు. ఆత్మనిర్భర్ భారత్‌కు జీఎస్టీ నూతన సంస్కరణలు పెద్ద ఊతమని పేర్కొన్నారు. మహిళల ఆరోగ్యం కోసం శానిటరీ న్యాప్‌కిన్స్‌పై పన్నును సున్నా చేశామని చెప్పారు. యూపీఏ హయాంలో 30 శాతం పన్ను పరిధిలో ఉన్న వస్తువులను ఇప్పుడు 5 శాతానికి తెచ్చామని తెలిపారు. సరళతరమైన పన్ను విధానాన్ని తీసుకురాలేని వాళ్లు ఇప్పుడు విమర్శలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు.

# అటెండన్స్ పక్కా చేసిన సీబీఎస్ఈ

**న్యూఢిల్లీ :** సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డు తాజాగా కీలక మార్గదర్శకాలను జారీ చేసింది. బోర్డు ఆధ్వర్యంలో నిర్వహించే 10, 12 తరగతుల బోర్డు పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల అర్హత నిబంధనలను మరింత కఠినతరం చేస్తూ ప్రకటన వెలువరించింది. కఠినమైన విద్యా పనితీరు, కనీస అటెండెన్స్ లేకుండా ఏ విద్యార్థి పరీక్షలు రాయడానికి వీలులేదంటూ స్పష్టం చేసింది. కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ పరిధిలోని సీబీఎస్ఈ ఈ మేరకు నూతన మార్గదర్శకాలను జారీ చేసింది. జాతీయ విద్యా విధానం 2020కి జవాబుదారీతనం, క్రమశిక్షణ, సరైన అమలును నిర్ధారించడానికి వీటిని జారీ చేసింది. రెగ్యులర్ తరగతులకు హాజరు కాకుండా నమోదు చేసుకునే డమ్మీ విద్యార్థులు, తగిన సౌకర్యాలు లేకుండా అనుమతి లేని సబ్జెక్టులను అందించే పాఠశాలలు, ఇంటర్నల్ అసెస్‌మెంట్‌కు హాజరుకాని విద్యార్థుల కోసం వీటిని తీసుకువచ్చినట్లు బోర్డు పేర్కొంది.

బోర్డు నూతన మార్గదర్శకాలు ఇవే..

సీబీఎస్ఈ అధికారికంగా పదవ తరగతి, పన్నెండో తరగతిని రెండేళ్ల ప్రోగ్రామ్‌లుగా పరిగణిస్తున్నట్లు ప్రకటించింది. అంటే తొమ్మిదవ తరగతి, పదో తరగతి కలిసి 10వ తరగతి పరీక్షకు పూర్తి కోర్సుగా ఏర్పడతాయి. అలాగే 11వ తరగతి, పన్నెండో తరగతి కలిసి 12వ తరగతి పరీక్షకు పునాదిగా నిలుస్తాయి. బోర్డు తరగతుల్లో తీసుకున్న ఏదైనా సబ్జెక్టు వరుసగా రెండు సంవత్సరాలు చదివి ఉండాలి.

ఆలస్యంగా చేరడం లేదా ఫౌండేషన్ తరగతులను దాటవేసే విద్యార్థులు బోర్డు పరీక్షలకు అనర్హులు.

బోర్డు పరీక్షలకు అర్హత సాధించాలంటే విద్యార్థుల కనీస హాజరు 75 శాతం కలిగి ఉండాలి. ఈ మేరకు పాఠశాలలు రోజువారీ రిజిస్టర్లను నిర్వహించాల్సి ఉంటుంది.

వైద్యపరమైన అత్యవసర పరిస్థితులు, జాతీయ స్థాయిలో క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం వంటి తీవ్రమైన పరిస్థితులలో మాత్రమే 25 శాతం వరకు హాజరు మినహాయింపు ఉంటుంది. అయితే తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే డాక్యుమెంటేషన్ ఉండాలి.హాజరు తక్కువగా ఉండి, సరైన కారణాలు లేని విద్యార్థులు రెగ్యులర్ అభ్యర్థులుగా




నమోదు చేసుకున్నారా? లేదా? అనే దానితో సంబంధం లేకుండా అనర్హులుగా గుర్తిస్తారు.

ఔఇఖ-2020 ప్రకారం అంతర్గత మూల్యాంకనాలు ఇకపై ఐచ్ఛిక యాడ్-ఆన్ కాదు. ఇంటర్నర్ అసెస్‌మెంట్ (అంతర్గత మూల్యాంకనం) రెండు సంవత్సరాల పాటు నిర్వహించబడుతుంది.

పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరు కాని విద్యార్థులు ఈ మూల్యాంకనాలను కోల్పోవల్సి ఉంటుంది.

అంతర్గత మూల్యాంకన రికార్డులు లేకుండా, సీబీఎస్ఈ ఫలితాలను ప్రకటించదు. అటువంటి విద్యార్థులు థియరీ పరీక్షలకు హాజరైనప్పటికీ 'ఎసెన్షియల్ రిపీట్' విభాగంలో ఉంచబడతారు.

పదవ తరగతి విద్యార్థులు తప్పనిసరి ఐదు సబ్జెక్టులకు అదనంగా మరో రెండు సబ్జెక్టులను ఎంచుకోవచ్చు.

పన్నెండో తరగతి విద్యార్థులు ఒక అదనపు సబ్జెక్టును మాత్రమే తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. రెండేళ్ల ప్రోగ్రామ్ అంతటా వీటిని చదవవల్సి ఉంటుంది.

ఉపాధ్యాయులు, సీబీఎస్ఈ స్కూల్ అధికారిక అనుమతి లేకపోతే విద్యార్థులు ప్రధాన లేదా అదనపు పేపర్ల సబ్జెక్టులను నమోదు చేసుకోవడానికి అనుమతి ఉండదు.

గతంలో అదనపు సబ్జెక్టులను ఎంచుకున్న విద్యార్థులు కంపార్ట్‌మెంట్ లేదా ఎసెన్షియల్ రిపీట్ కేటగిరీలలో ఉంచబడిన వారు ప్రైవేట్ అభ్యర్థులుగా పరీక్ష రాయాల్సి ఉంటుంది.

నిర్దేశించిన రెండేళ్ల అధ్యయనం, హాజరు నిబంధనలను పాటించని విద్యార్థులు ప్రైవేట్ అభ్యర్థులుగా అదనపు సబ్జెక్టులను ఎంచుకోవడానికి అనర్హులు.


రెండేళ్ల తరగతి గది అభ్యాసం, తప్పనిసరి హాజరు, నిరంతర అంతర్గత మూల్యాంకనంతో అనుసంధానించడానికి సీబీఎస్ఈ 360-డిగ్రీల విధానాన్ని అమలు చేస్తోంది. ఈ సంస్కరణలు ఔఇఖ-2020కి అనుగుణంగా ఉన్నాయి. ఇది బట్టీ విధానం, పరీక్ష-కేంద్రీకృత అభ్యాసం కంటే సమగ్రమైనది. సంవత్సరం పొడవునా మూల్యాంకనానికి ప్రాధాన్యత ఇస్తుంది.

## అక్టోబరు 1 నుంచి రైల్వే కొత్త నిబంధనలు

**న్యూఢిల్లీ :** తక్కువ ఖర్చులో సుదూరం ప్రయాణించడానికి రైలు ప్రయాణమే ఉత్తమమైన మార్గం. కొన్ని ప్రాంతాల్లో కేవలం రైలు ప్రయాణాలపైనే ఆధారపడతారు. ఎందుకంటే ఈ ప్రయాణంలో ఎలాంటి అలసట ఉండదు. అంతేకాకుండా చార్జీలు కూడా తక్కువగా ఉంటాయి. ఎంత దూరమైనా వెళ్లే అవకాశం ఉంటుంది. అయితే రైలు ప్రయాణం చేసే సమయంలో రైల్వే బోర్డ్ విధించే నిబంధనలను తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికే ఎన్నో రకాల నియమాలను రైల్వే బోర్డ్ ప్రవేశపెట్టింది. ముఖ్యంగా టికెట్ల బుకింగ్ విషయంలో ఎప్పటికప్పుడు కొత్త నిబంధనలను తీసుకొస్తుంది. తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇవి అక్టోబర్ 1 నుంచి అమల్లోకి రానున్నాయి. సాధారణంగా రిజర్వేషన్ టికెట్ బుక్ చేసుకోవడానికి మూడు నెలల ముందే సెర్చ్ చేస్తూ ఉండాలి. ఈ సమయంలో ఏ ట్రైన్ అవైలబుల్ ఉందో దానిని సెలెక్ట్ చేసుకుని బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. తిరుపతి, ముంబై, ఢిల్లీ వంటి ముఖ్యమైన ప్రాంతాలకు నిత్యం ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. దీంతో ఈ రూట్లో ఎప్పుడూ టికెట్ల డిమాండ్ ఉంటుంది. ఆయా రూట్లో రిజర్వేషన్ టికెట్స్ రిలీజ్ చేసిన వెంటనే బుకింగ్ అయిపోతాయి. అయితే కొందరు అక్రమార్కులు కొన్ని సాఫ్ట్వేర్ల ద్వారా ఈ టికెట్లను బుక్ చేసి బ్లాక్ లో అమ్ముకుంటున్నారు. దీంతో సాధారణ ప్రయాణికులు వీటిని దక్కించుకునే అవకాశం లేకుండా పోయింది.అయితే ఈ సమస్యను గుర్తించిన రైల్వే బోర్డ్ తాజాగా కొత్త నిబంధనలను తీసుకొచ్చింది. ఎవరైతే రైల్వే టికెట్ బుక్ చేసుకుంటారో.. వారి ఆధార్ అథెంటికేషన్ తప్పనిసరిగా చేసింది. అంటే ప్రయాణికులు ఎవరైనా ఎఖీఉఅ ద్వారా టికెట్ బుక్ చేసుకోవాలని అనుకుంటే తమ ఆధార్ను వెరిఫై చేయాల్సి ఉంటుంది. ఈ నిబంధన ఇప్పటివరకు తత్కాల్ టికెట్లకు ఉంది. ఇప్పుడు కొత్తగా రిజర్వేషన్ టికెట్లకు కూడా వర్తింపజేయనున్నట్లు తెలుస్తోంది. దీని ద్వారా సాధారణ ప్రయాణికులు సైతం సొంతంగా టికెట్ బుక్ చేసుకుని అవకాశం ఉంటుంది. ఈ నిబంధన అక్టోబర్ 1 నుంచి అమల్లోకి రానున్నట్లు రైల్వే బోర్డు తెలిపింది.ఉదాహరణకు తిరుపతికి వెళ్లాలని అనుకునే వారు 60 రోజుల ముందే టికెట్ బుక్ చేసుకోవాలనుకుంటే.. తమ ఆధార్ ను తప్పనిసరిగా వెరిఫై చేసుకోవాల్సి ఉంటుంది. దీంతో కొందరు ట్రావెల్స్ ఏజెన్సీలు టికెట్లను పక్కదారి పట్టించే అవకాశం ఉండదు.

## చొరబాటుదారులను కాపాడేందుకే కాంగ్రెస్ ర్యాలీలు

**ఇంటర్నెట్ డెస్క్:** ఓటర్ల జాబితా ప్రక్షాళన కోసం 'ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియకు భాజపా మద్దతిస్తోందని కేంద్ర మంత్రి అమిత్ షా వెల్లడించారు. చొరబాటుదారుల ఓట్లతో గెలవాలని కాంగ్రెస్ చూస్తోందని ఆరోపించారు. ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా దిల్లీలోని త్యాగరాజ్ స్టేడియంలో



స్థానిక ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. "చొరబాటుదారులను కాపాడేందుకే రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఇటీవల 'ఓటర్ అధికార్ యాత్ర' నిర్వహించింది. వారి ఓట్లతో ఎన్నికల్లో గెలవాలని చూస్తోంది. దేశ ఓటర్లను విశ్వసించడం లేదు. హస్తం పార్టీ అసలు స్వరూపాన్ని గుర్తించే సమయం ఆసన్నమైంది. ఓటర్ల జాబితా ప్రక్షాళన కోసం ప్రత్యేక సమగ్ర సవరణకు భాజపా మద్దతిస్తోంది" అని అమిత్ షా పేర్కొన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశంలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని అమిత్ షా తెలిపారు. గత 11 ఏళ్లలో 60 కోట్లమంది పేదలకు ప్రాథమిక సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు. సర్జికల్ స్ట్రైక్స్, వైమానిక దాడుల ద్వారా ప్రధాని మోదీ దేశ సరిహద్దుల్లో భద్రతను కాపాడుతున్నారని ప్రశంసించారు. 'ఆపరేషన్ సిందూర్'తో పాకిస్థాన్‌కు గట్టి గుణపాఠం చెప్పారన్నారు.


## ఈవీఎంలపై ఈసీ కీలక నిర్ణయం




**ఢిల్లీ:** ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ అనేది భారతదేశంలో ఎన్నికల నిర్వహణ కోసం ఉపయోగించే ఒక పోర్టబుల్ ఎలక్ట్రానిక్ పరికరం. పేపర్ బ్యాలెట్ విధానానికి ప్రత్యామ్నాయంగా రూపొందించబడిన ఈ వ్యవస్థపై రాజకీయ పార్టీల అభ్యంతరాల సంగతి తెలిసిందే. అయితే అవకతవకలకు ఎలాంటి తావు లేదంటూ ఈవీఎంలను కేంద్ర ఎన్నికల సంఘం సమర్థించుకుంటూ వస్తోంది. ఈ క్రమంలో.. బిహార్ ఎన్నికల నుంచి ఈసీ కొత్త నిబంధనలు అమలు చేయనుంది. ఈవీఎంలపై గుర్తులతో పాటు అభ్యర్థుల కలర్ ఫొటోలు ఏర్పాటు చేయనుంది. ఈవీఎంపై 20 ఎంఎం సైజులో అభ్యర్థి కలర్ ఫోటోతో పాటు 40 ఎంఎం సైజులో పార్టీ సింబల్ ఉంచనున్నారు. బిహార్ ఎన్నికల నుంచి ఈ ప్రక్రియను ఎన్నికల కమిషన్ ప్రారంభించనుంది. కాగా, దేశవ్యాప్తంగా పలు లోక్‌సభ నియోజకవర్గాల్లో లక్షలాది ఓట్లను తొలగించి పరోక్షంగా ఓటుహక్కును అపహరించారన్న కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఆరోపణలను ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానే శ్రీకుమార్ ఇటీవల తీవ్రంగా ఖండించిన సంగతి తెలిసిందే. "ఆయన ఆరోపణల మేరకు ఓటు చోరీపై ఏడు రోజుల్లో సమగ్ర అఫిడవిట్ సమర్పించాలి. లేని పక్షంలో దేశప్రజలకు తక్షణం క్షమా పణ చెప్పాలి" అంటూ డిమాండ్ చేశారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అక్కడ చేపట్టిన ఓటు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) అత్యంత పారదర్శకంగా సాగుతోందని సీఈసీ చెప్పారు. దీనిపై కొన్ని విపక్షాలు ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తున్నాయన్నారు. శాశ్వత స్థిరనివాసంలో ఒకటి, వేరే ప్రాంతానికి వలస వెళ్లడం వల్ల మరోటి... ఇలా కొందరికి రెండు ఓటర్ గుర్తింపు కార్డులు ఉండొచ్చు. ఇలాంటి తప్పిదాలను సరిచేసేందుకు పోలింగ్ యంత్రాంగం కృషి చేస్తోందంటూ ఆయన చెప్పుకొచ్చారు.

## గడ్చిరోలిలో ఎన్‌కౌంటర్

**ముంబై:** గడ్చిరోలిలో ఎన్‌కౌంటర్ జరిగింది. గడ్చిరోలి దండకారణ్యంలో భద్రతబలగాలు,మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఎదురు కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. బుధవారం ఉదయం మహరాష్ట్ర పోలీసులు,భద్రత బలగాలకు గడ్చిరోలి జిల్లాలోని దండకారణ్యంలో



ఎటపల్లి తాలూకాలోని మోదస్కే గ్రామ సమీపంలో మావోయిస్టులు ఉన్నారనే సమాచారం అందింది. అప్రమత్తమైన భద్రతబలగాలు, పోలీసులు కూంబింగ్ నిర్వహించాయి. గడ్చిరోలి పోలీసుల ప్రత్యేక యాంటీ-నక్సల్ కమాండో దళం సీ-60 ఐదు యూనిట్లతో పాటు, అహేరి నుండి పోలీసులు వెంటనే ఆపరేషన్ ప్రారంభించారు. సీ-60 దళం అటవీ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపడుతున్న సమయంలో మావోయిస్టులు వారిపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. మావోల ఎదురు కాల్పులు పోలీసులు తిప్పికొట్టారు. ఇద్దరు మహిళా నక్సలైట్లను ఎన్‌కౌంటర్ చేశారు. వారి వద్ద నుంచి ఆటోమేటిక్ ఏకే-47 రైఫిల్, అధునాతన పిస్టల్, మందుగుండు సామగ్రి స్వాధీనం చేసుకున్నట్లు పోలీసు అధికారులు తెలిపారు. ఆ ప్రాంతంలో నక్సల్ వ్యతిరేక ఆపరేషన్ కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.

## బలపడుతున్న రూపాయి

**ముంబై :** అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి బుధవారం ట్రేడింగ్‌లో భారీ లాభాలను నమోదు చేసింది. భారత్, అమెరికా మధ్య వాణిజ్య చర్చలు పునఃప్రారంభం కానుండటంతో మార్కెట్‌లో సానుకూల వాతావరణం నెలకొంది. దీనికి తోడు అంతర్జాతీయంగా డాలర్ బలహీనపడటంతో, రూపాయి మారకం విలువ రెండు వారాల్లో తొలిసారిగా 88 మార్కు కంటే దిగువకు చేరింది. ఉదయం ట్రేడింగ్ ప్రారంభంలో రూపాయి 23 పైసలు బలపడి 87.82 వద్ద కొనసాగింది.మంగళవారం నాటి ట్రేడింగ్‌లో రూపాయి 7 పైసలు లాభపడి 88.09 వద్ద ముగిసిన సంగతి తెలిసిందే. అయితే, ఈరోజు అంతకంటే మెరుగైన ప్రదర్శన కనబరిచింది. రూపాయి బలపడటానికి అంతర్జాతీయ పరిణామాలు కూడా తోడయ్యాయి. అమెరికా ఆర్థిక వ్యవస్థ మాంద్యం అంచున ఉందని వస్తున్న వార్తలతో డాలర్ ప్రపంచవ్యాప్తంగా ఒత్తిడికి గురైంది. ప్రముఖ క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ ప్రధాన ఆర్థికవేత్త మార్క్ జాండీ ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. అమెరికాలో ఉద్యోగాలు, ఉత్పాదకత, వ్యయాలకు సంబంధించిన డేటాను బట్టి చూస్తే దేశం మాంద్యం ముంగిట ఉందని ఆయన విశ్లేషించారు.ఈ సానుకూల పరిణామాలు ఉన్నప్పటికీ, ఇన్వెస్టర్లు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లపై తీసుకోబోయే నిర్ణయం కోసం మార్కెట్ వర్గాలు ఎదురుచూస్తున్నాయి. ఫెడ్ వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం ఉందని అంచనాలు వెలువడుతున్నాయి. ఈ నిర్ణయం ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడుల ప్రవాహంపై తీవ్ర ప్రభావం చూపుతుంది.విశ్లేషకుల అంచనా ప్రకారం, రూపాయికి 88.20 వద్ద నిరోధం ఎదురుకావచ్చు. ఒకవేళ రూపాయి 87.90 స్థాయిని దాటి మరింత బలపడితే, 87.50 లేదా 87.20 స్థాయులకు కూడా చేరే అవకాశం ఉందని వారు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు, డాలర్ ఇండెక్స్ 0.11 శాతం పెరిగి 96.73 వద్ద ఉండగా, బ్రెంట్ ముడిచమురు ఫ్యూచర్స్ ట్రేడ్‌లో 0.20 శాతం తగ్గి బ్యారెల్‌కు 68.33 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

# అసెంబ్లీకి వైసీపీ ఎమ్మెల్యేలు



**విజయవాడ :** ప్రజాస్వామ్యంలో అసెంబ్లీని రాజకీయ కారణాలతో బహిష్కరించిన పార్టీగా ప్రజల్లో ఛీత్కారాలను ఎదుర్కొంటున్న వైసీపీ.. తమపై ప్రజాగ్రహం వెల్లువెత్తే అవకాశాలను గుర్తించినట్లుగా కనిపిస్తోంది. రాజ్యాంగం ప్రకారం ప్రజా ప్రతినిధి పని.. అసెంబ్లీకి హాజరై.. చట్టాలు చేయడంలో పాలు పంచుకోవడం.. తమ నియోజకవర్గ సమస్యలను ప్రస్తావించడమే. బయట దందాలు చేసుకుంటామని.. రాజకీయాలు చేయడానికి ఎమ్మెల్యే పదవి అవసరం లేదు. బాధ్యతలు నిర్వహిస్తేనే పదవి ఉంటుంది. ఇప్పటి వరకూ వైసీపీ ఎమ్మెల్యేల్లా ఎవరూ వ్యవహరించలేదు.ఇది వైపరీత్యం కిందకే వస్తుంది. అందుకే ప్రజలు కూడా వీరి గురించి ఆలోచించాల్సిన పరిస్థితిలో పడ్డారు.జగన్ మోహన్ రెడ్డి తనకు అనుకూల మీడియాతో సమావేశం పెట్టినా.. వారు కూడా అసెంబ్లీకి ఎందుకు వెళ్లరని ప్రశ్నిస్తున్నారు. ఇటీవల నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఓ జాతీయ మీడియాకు చెందిన రిపోర్టర్ ఇదే ప్రశ్న అడిగారు. ఇక్కడ ప్రెస్మీట్లు పెట్టి గంటల తరబడి మాట్లాడే బదులు ఆ చెప్పేదేదో అసెంబ్లీకే వెళ్లి చెప్పవచ్చు కదా అని అడిగితే జగన్ సమాధానం చెప్పడానికి ఇబ్బంది పడ్డారు. జాతీయ మీడియాలోనూ ఆయన వ్యవహారశైలి, చేస్తున్న రాజకీయంపై చర్చ జరుగుతోంది. ప్రజాస్వామ్యంపై ఏ మాత్రం నమ్మకం లేని ఆయన రాజకీయాలపై విమర్శలు వస్తున్నాయిఅసెంబ్లీకి హాజరు కాని వాళ్లకు జీతభత్యాలు ఆపేయడం, అనర్హతా వేటు వేయడంపై సముచితమని.. ముఖ్యంగా.. సరైన కారణం లేకుండా.. చిన్నపిల్లల్లా చట్ట విరుద్ధమైన డిమాండ్లను పెట్టి.. అవి ఇస్తేనే వస్తామని మంకుపట్టు పట్టే రాజకీయ నేతలకు షాక్ ట్రీట్ మెంట్ అవసరమని భావిస్తున్నారు. భవిష్యత్ లో ఇలాంటివి పెరగకుండా ఉండాలంటే.. ఇప్పుడు ఇలాంటి తప్పుడు పనులు చేయుకండా శిక్షించాల్సిందేనన్న భావన ఉంది. అందులో భాగంగానే .. స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ఈ అంశాన్ని విస్తృతంగా చర్చల్లోకి పెడుతున్నారు. ప్రజల్లో కూడా వైసీపీ ఎమ్మెల్యేలు, జగన్ తీరుపై చర్చ జరుగుతోంది.గతంలో పార్టీల అధినేతలు అసెంబ్లీని బహిష్కరించారు కానీ మొత్తం ఎమ్మెల్యేలు కూడా వెళ్లవద్దని ఎవరూ నిర్ణయం తీసుకోలేదు. ఆ తరహాలోనే జగన్ కూడా.. ఇప్పుడు తన విధానం మార్చుకుని పార్టీ ఎమ్మెల్యేలను పంపించాలని.. తాను మాత్రం దూరంగా ఉండాలని అనుకుంటున్నారు. మాట్లాడే అవకాశం వస్తే తాము అసెంబ్లీకి వస్తామని ఎమ్మెల్యే చంద్రశేఖర్ ఇప్పటికే మీడియాకు చెప్పారు. స్పీకర్, డిప్యూటీ స్పీకర్ మాట్లాడే అవకాశం ఇస్తామని అంటున్నారు. వారు అసెంబ్లీకి వెళ్తేనే కదా మాట్లాడే అవకాశం ఇస్తారో లేదో తెలిసేది. అందుకే.. ఎమ్మెల్యేలను అసెంబ్లీకి పంపాలని జగన్ ప్రాథమికంగా నిర్ణయించుకున్నట్లుగా చెబుతున్నారు. కానీ ఆయనకు ఓ ఆత్మన్యూనతాభావం ఉంది. అసెంబ్లీలో ఎవరైనా బాగా మాట్లాడితే.. తనను డామినేట్ చేశారనుకుంటారు. ఆ భావన పెరిగితే.. పంపినా డ్రామాలాడి బయటకు వచ్చేలా చేస్తారు.

# టీటీడీ కేంద్రంగా రాజుకున్న రాజకీయం



**తిరుమల :** తిరుమల తిరుపతి దేవస్థానాలను రాజకీయాలు వదిలి పెట్టడం లేదు. తాజాగా మాజీ టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అలిపిరి వద్ద ఓ విగ్రహం పడి ఉందని .. ఈ విగ్రహం చూస్తుంటే కన్నీళ్లు వస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైందవ ధర్మం పట్ల తీవ్ర నిరక్ష్యం జరిగిందన్నారు. తక్షణమే టీటీడీ చైర్మన్, పాలకమండలి రాజీనామా చేయాలని, సీఎం, డిప్యూటీ సీఎం స్పందించాలని డిమాండ్ చేశారు. అలిపిరి ఓల్డ్ చెక్ పాయింట్ కారు పార్కింగ్ ఆ విగ్రహం ఉంది. టీటీడీ చైర్మన్ ఆరోపణలపై టీటీడీ బోర్డు సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అబద్దపు, అసత్య ప్రచారాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ...తిరుమల పవిత్రత టీటీడీ ప్రతిష్ఠ దెబ్బతీస్తున్నారని టీటీడీ బోర్డు సభ్యులు భానుప్రకాష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బెంగళూరు కి చెందిన ఓ భక్తుడు శనీశ్వరుడు విగ్రహం ఆర్డర్ ఇచ్చాడని.. శిల్పం తయారీలో లోపం రావడంతో.....ఆ రాతివిగ్రహం అక్కడ పడేశారని.. గత పదేళ్లుగా ఆ విగ్రహం ఆ ప్రాంతంలోనే ఉంది....నేడు కరుణాకర్ రెడ్డి ఆ విగ్రహాన్ని మహావిష్ణువు విగ్రహమని అబద్ధపు ప్రచారం చేస్తున్నారన్నారు. ప్రక్కా ప్లాన్ ప్రకారం ఆ విగ్రహం చుట్టుప్రక్కల నిన్న రాత్రి మద్యంసీసాలు పడేసి... పనిగట్టుకొని టీటీడీపై దుష్ప్రచారం చేయడం మానుకోవాలని హెచ్చరించారు. గతంలో శ్రీవారి ఆలయంలోని రాములవారి ఉత్సవవిగ్రహానికి వేలు విరిగిపోయింది ..మూడున్నర సంవత్సరాలు పట్టించుకున్న పాపానపోలేదు..కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాములవారి విగ్రహానికి ఆగమశాస్త్రం ప్రకారం మరమ్మత్తు చేశాన్నారు. స్వామివారి పట్ల ఇంత నిర్లక్ష్యం ఉన్న నువ్వా..? హిందుత్వం గురించి మాట్లాడేదని ప్రశ్నించారు. అసత్య ప్రచారాలు మానుకోకపోతే కఠిన చర్యలు తప్పవని మరో బోర్డు సభ్యుడు ఎంఎస్ రాజు హెచ్చరించారు. ఇంట్లో ఆచరించే మత విశ్వాసాలు వేరు...బయట రాజకీయ ఉనికి కోసం, ధనర్జాన కోసం హిందువుడిలా కరుణాకర్ రెడ్డి నటిస్తున్నారని మండిపడ్డారు. రాజకీయ ఉనికి కోసం, మీడియాలో కనిపించాలనే ఉద్దేశంతో....భూమన కరుణాకర్ రెడ్డి దిగజారిపోయారని మరో సభ్యుడు దివాకర్ రెడ్డి అన్నారు. టీటీడీ పై అసత్య ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకోవడం చాలా దారుణమనన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక...అసత్య ప్రచారాలతో హిందువుల మనోభావాలు దెబ్బతీయడమే పనిగట్టుకున్నారని.. మహావిష్ణువు విగ్రహానికి.... అసంపూర్ణమైన శనిభగవానుడి విగ్రహానికి తేడా తెలీదని విమర్శించారు. ఇలాగే ఉంటే.... కరుణాకర్ రెడ్డిని ప్రజలు తిరగబడి తరమికొట్టడం ఖామమని మరో సభ్యురాలు పనబాక లక్ష్మి విమర్శించారు. అలిపిరి సమీపంలో ఉన్న విగ్రహం శనేశ్వరుడిది అని 22 సంవత్సరాల నుండి అక్కడే ఉందని స్తపతి గురుస్వామి తెలిపారు. తిరుమల అన్నమయ్య భవన్ వద్ద మీడియాతో మాట్లాడారు. రాయచెరువు రోడ్డు లో తాము నివాసం ఉండగా విగ్రహం సిద్దం చేశామని.. ఆ విగ్రహం తయారు చేయమని ఆర్డర్ ఇచ్చిన ఆ దాత మరణించారు. ఆ స్థలం సరిపోకపోవడంతో అక్కడి నుంచి అలిపిరి మార్చామన్నారు. బాంబు దాడి ఘటన అనంతరం అక్కడి నుంచి ఖాళీ చేయించారని.. దీంతో చిన్న విగ్రహాలను తీసుకుని ఆ విగ్రహం అక్కడే వదిలేసి వెళ్లామని తెలిపారు. వైఖానస ఆగమ సత్రం తెలియని వాళ్ళు నాపై అసత్యాలు మాట్లాడుతున్నారని భూమన ఆరోపిచారు. ఆది శనీశ్వర విగ్రహం అని చెప్తున్నారు. శంకు చక్రాలు ధరించిన విగ్రహం ఎలా శనీశ్వర విగ్రహము అవుతుందని ఆయన ప్రశ్నించారు. ఆది శిల్పి చెక్కి పడేశారు అని నిరక్ష్యంగా పడేశారు నిరక్ష్యపు సమాధానం చెప్తున్నారని మండిపడ్డారు. నాపై తప్పుడు కేసు పెట్టీ, జైల్లో వేసినా నేను చెప్తూనే ఉంటానన్నారు. తాను హిందూ ధర్మం పట్ల పూర్తి నమ్మకం ఉన్నవాడిని, నాపై ఎన్ని సార్లు దుష్ప్రచారం చేసిన ఎవ్వరు నమ్మరన్నారు.

# కాక రేపుతున్న కోవర్టు రాజకీయాలు

**కాకినాడ :** శెట్టిబలిజ సమాజిక వర్గానికి జారీ చేసే కుల ధృవీకరణ పత్రాల్లో గౌడ్ శెట్టిబలిజ పేరున పత్రాలు జారీ అవుతుండడంపై వైసీపీకి చెందిన శెట్టిబలిజ నేతలు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారని ప్రచారం జరుగుతున్న నాటి నుంచి అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రాజుకున్న రగడ నానాటికీ ముదురుతోంది. ఇది టీడీపీ, వైసీపీ శెట్టి బలిజ నాయకుల్లో మరింత మాటల యుద్ధం కొనసాగుతోంది. చినికి చినికి గాలివానలా మారి ఇప్పుడు టీడీపీలోనే నిప్పును రాజేసింది. అది ఎంతలా అంటే ఏపీ మంత్రి వాసంశెట్టి సుభాష్ వైసీపీ కోవర్టుగా మారి సొంత పార్టీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావుపై విజిలెన్స్ కమిటీకు ఫిర్యాదు చేశారని, వైసీపీ నేత ఆరోపణలు చేయడం మరింత అగ్గి రాజేసింది.ఇటీవల శెట్టిబలిజ సామాజిక వర్గీయులకు కుల ధృవీకరణ పత్రాల్లో శెట్టిబలిజ అని కాకుండా గౌడ్ శెట్టిబలిజ అని రావడంతో ఆ సామాజిక వర్గానికి చెందిన అమలాపురానికి చెందిన వైసీపీ నేతలు కోనసీమ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఆ సమయంలో అక్కడున్న వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి కూడా దీనిపై స్పందించి ఇది ముమ్మాటికీ శెట్టిబలిజలను ఓసీలోకి మార్చే కుట్ర అని విమర్శించారు. అధికార పార్టీలో ఉన్న మంత్రి వాసంశెట్టి సుభాష్ శెట్టిబలిజ అయి ఉండి అవగాహన లేకుండా ఉన్నారా అంటూ ప్రశ్నించారు.దీనికి కౌంటర్‌గా మాట్లాడిన మంత్రి సుభాష్ మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డిపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు.. నువ్వు ఒక జోకర్‌లా మాట్లాడుతున్నావని, చిర్ల జగ్గిరెడ్డివి కాదు నువ్వు చీరల జగ్గిరెడ్డి అంటూ వ్యాఖ్యలు చేయడంతో వివాదం మరింత ముదిరింది. దీనికి కౌంటర్‌గా



అమలాపురం చిర్ల జగ్గిరెడ్డితోపాటు పట్టణ వైసీపీ శెట్టిబలిజ నాయకులు వేర్వేరుగా ప్రెస్‌మీట్లు పెట్టి మండిపడ్డారు. ఈ సమావేశంలో వైసీపీ నేత, మంత్రి సామాజిక వర్గానికి చెందిన సంసాని నాని చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపాయి. టీడీపీ మంత్రి వాసంశెట్టి సుభాష్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్‌గా అమలాపురం పట్టణ వైసీపీ నేత సంసాని బులినాని చేసిన వ్యాఖ్యలు అంబేద్కర్ కోనసీమ జిల్లాలో తీవ్ర దుమారాన్ని రేపుతున్నాయి. మంత్రిగా ఉన్న టీడీపీ నేత వాసంశెట్టి సుభాష్ వైసీపీ కోవర్టు అని, నీ పార్టీకి చెందిన అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తులు ఆనందరావుపై విజిలెన్స్ ఎంక్వయిరీ వేయించావని ఆరోపించారు. సొంత పార్టీ ఎమ్మెల్యే పైనే మంత్రి సుభాష్ విజిలెన్స్ కంప్లైంట్ ఇవ్వడం సిగ్గుచేటన్నారు. మంత్రి సుభాష్ వ్యవహార శైలి వల్ల బీసీ సామాజిక వర్గం ఇతర సామాజిక వర్గాలతో సంబంధాలు దెబ్బతింటున్నాయని, అవగాహన రాహిత్యంతో వ్యవహరిస్తూ సొంత సామాజిక వర్గానికి అందర్నీ దూరం చేస్తున్నారన్నారని మండిపడ్డారు. గతంలో ఎంతో మంది శెట్టిబలిజ సామాజికవర్గం నుంచి మంత్రులుగా పనిచేశారని, అయితే వారు చాలా హుందాగా వ్యవహరించేవారని, నువ్వు అయితే దిగజారి ప్రవర్తిస్తున్నావని దుయ్యబట్టారు. అమలాపురానికి చెందిన మంత్రి వాసంశెట్టి సుభాష్ రామచంద్రపురం నుంచి ఎమ్మెల్యేగా పోటీచేసి తొలిసారిగా గెలవడమే కాదు.. సామాజిక సమీకరణాల్లో ఏకంగా మంత్రి పదవిని సొంతం చేసుకున్నారు. అమలాపురం నియోజకవర్గం నుంచి రెండో సారి ఎమ్మెల్యే అయిన అయితాబత్తుల ఆనందరావు మంత్రి పదవి ఆశించారు కానీ ఆయనకు దక్కలేదు.. దీనిపై కొంత అసంతృప్తిలో ఉన్న ఆనందరావు, మంత్రి సుభాష్‌ల మధ్య పెద్దగా సత్సంబంధాలు లేవనే చెప్పవచ్చు. తన నియోజకవర్గంలో కొన్ని వ్యవహారాల్లో మంత్రి సుభాష్ పెత్తనం కొనసాగుతోందని ఎమ్మెల్యే అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని వినిపిస్తోంది. అయితే మంత్రి సుభాష్ దీనిని పలుస్లార్లు కొట్టిపడేశారు.అమలాపురం మున్సిపాలిటీలో జరుగుతోన్న అభివృద్ధి పనులకు సంబందించి మాత్రం ఎమ్మెల్యే వర్గీయులకు, మంత్రి సుభాష్ వర్గీయులకు మధ్య అంతర్గత పోరు మాత్రం నడుస్తోందంటూ గుసగుసలు వినిపిస్తున్నాయి. ఎమ్మెల్యే అవినీతికి పాల్పడుతున్నాడంటూ కొంత మంది విజిలెన్స్ కు కంప్లైంట్ చేయడం వెనుక మంత్రి ఉన్నారని, దీనికి బలం చేకూరేలా వైసీపీ నేత తాజాగా సొంత పార్టీకి చెందిన ఎమ్మెల్యేపై విజిలెన్స్ ఎంక్వయిరీ వేయించాడన్న ఆరోపణలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. అయితే ఈ ఎపిసోడ్‌లో టీడీపీ ఎమ్మెల్యే అయితాబత్తులు ఆనందరావు సైలెంట్‌గా ఉండడం గమనార్హం..

## మహిళల భద్రతలో విశాఖ అగ్రస్థానం

-మొదటిపేజీ తరువాయి

వివిధ వ్యాపార ఆలోచనలతో యువత ముందుకొచ్చింది. ఉద్యోగాలు ఇచ్చే విధంగా యువత తయారు కావాలి. ఏ దేశంలో చూసినా భారతీయులు అధిక తలసరి ఆదాయం కలిగి ఉన్నారు. నాలెడ్జ్ అకానమీ వల్లే ఇదంతా సాధ్యమైంది. సంపద సృష్టి కోసం మంచి ప్రభుత్వ విధానాలు ఉండాలి. భారత్‌ను అగ్రస్థానంలో నిలపడమే కేంద్ర ప్రభుత్వ ఉద్దేశం. 2047 నాటికి భారత్ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగనుంది. మహిళల భద్రత విషయంలో విశాఖ అగ్రస్థానంలో ఉన్నట్టు ఇటీవల సర్వేలో తేలింది. విశాఖలో అద్భుత వాతావరణం ఉంది.. సముద్రం, అందమైన కొండలు ఉన్నాయి. అరకు కాఫీ కూడా చాలా ప్రసిద్ధి చెందింది" అని చంద్రబాబు తెలిపారు. ఈ సమ్మిట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో పాటు పలువురు వ్యాపార వేత్తలు పాల్గొన్నారు.

## ఆ డబ్బంతా ఎవరి జేబుల్లోకి వెళ్తోంది?

**తాడేపల్లి:** యూరియాను టీడీపీ నేతలు బ్లాక్ మార్కెట్‌క తరలించి భారీగా సొమ్ము చేసుకుంటున్నారని.. అలాంటి వారిపై చర్యలు తీసుకునే దమ్ము చంద్రబాబుకు ఉందా? అంటూ వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి మేరుగ నాగార్జున నిలదీశారు. బుధవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. జగన్ తెచ్చిన మెడికల్ కాలేజీలను చంద్రబాబు సర్కార్ అమ్ముకునే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు "అసలు మెడికల్ కాలేజీల కోసం చంద్రబాబు, జగన్‌లలో ఎవరు కృషి చేశారో చర్చించే దమ్ము టీడీపీ నేతలకు ఉందా?. చివరికి జగన్ ఇచ్చిన ఇళ్ల పట్టాలను కూడా రద్దు చేసే ఆలోచన చేయటం సిగ్గుమాలిన చర్య. రెండు రోజులపాటు నిర్వహించిన కలెక్టర్ల సమావేశంలో ఏం నిర్ణయం తీసుకున్నారు?. ప్రజలకు ఉపయోగపడే ఒక్క నిర్ణయమైనా తీసుకున్నారా?. కలెక్టర్ల సమావేశంలో చంద్రబాబు ఆత్మస్తుతి, పరనింద తప్ప మరేమీ లేదు. తన గురించి డబ్బా కొట్టుకోవడం తప్ప రాష్ట్ర ప్రజలకు ఒరిగిందేమీ లేదు. సంక్షోభంలో ఉన్న రైతులను అందుకోవటానికి ఏం చర్యలు తీసుకున్నారు?" అంటూ మేరుగ నాగార్జున ప్రశ్నించారు. "యూరియా కొరత నుండి గిట్టుబాటు ధరల వరకు అన్నివిధాలా రైతులు నష్టపోతున్నా పట్టించుకోవటం లేదు. ముఖ్యమైన కలెక్టర్ల సమావేశం అంటే పవన్ కళ్యాణ్, లోకేష్‌లకు లెక్కలేదు. పవన్ ఒకసారి వచ్చి కాసేపు కూర్చుని వెళ్తే, లోకేష్ దుమ్మా కొట్టారు. ఉల్లి, టమోటా రైతుల గురించి చర్చే జరగలేదు. జగన్ ఆందోళనలకు దిగితే తప్ప చంద్రబాబు రైతుల గురించి ఆలోచించటం లేదు. మాపై ఎన్ని కేసులు పెట్టినా రైతుల కోసం పోరాటం చేస్తూనే ఉంటాం. టమోటా, ఉల్లి రైతులను ఆదుకోవడానికి కర్నూలు కలెక్టర్ కి ఎన్ని నిధులు ఇచ్చారో చెప్పాలి" అని మేరుగ డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను వెలుగులోకి తెస్తే మీడియా సంస్థలపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు. జగన్ తెచ్చిన మెడికల్ కాలేజీలపై చర్చకు వచ్చే దమ్ము టీడీపీ నేతలకు ఉందా?. 'మెడికల్ కాలేజీలను అమ్ముకునేందుకు రంగం సిద్ధం చేశారు. సంక్షేమ పథకాలను కోత కోసి పేదల నడ్డి విరిచారు. సూపర్ సిక్స్ పేరుతో ప్రజలను నిలువునా మోసం చేశారు. రెండు లక్షల కోట్లు అప్పు చేసిన చంద్రబాబు ఆ డబ్బంతా ఏం చేశారు?. ఆ డబ్బంతా ఎవరి జేబుల్లోకి వెళ్లాయో చెప్పాలి" అని మేరుగ నాగార్జున నిలదీశారు.

## ఇది ఆరంభం మాత్రమే..

## ఇంకా ఎన్నో సంస్థలతో చర్చలు జరుగుతున్నాయి

-మొదటిపేజీ తరువాయి

దేశంలో అతిపెద్ద డేటా సెంటర్ త్వరలో విశాఖపట్నానికి రాబోతోంది. టీసీఎస్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలను రాష్ట్రానికి రప్పించేందుకు మేం ఎకరా 99 పైసలకే భూములు ఇచ్చాం. మా వద్ద కొత్తతరం యువ నాయకత్వం ఉంది. మొత్తం శాసనసభలో 50 శాతం తొలిసారి గెలిచినవారున్నారు. మంత్రివర్గంలోని 25 మందిలో 17 మంది కొత్తవారే. వారందరికీ స్టార్టప్ మైండ్‌సెట్ ఉంది. ఆంధ్రప్రదేశ్ ఒక స్టార్టప్ స్టేట్. మేమంతా రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలన్న తపన, పట్టుదలతో పనిచేస్తున్నాం. దక్షిణాసియాలో తొలి 158 బిట్ క్వాంటమ్ కంప్యూటర్ జనవరిలో అమరావతికి రాబోతోంది. ప్రధాని మోదీ క్వాంటమ్ మిషన్‌ను ముందుండి నడిపించేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. దీని ద్వారా అమరావతిలో అద్భుతమైన ఎకో సిస్టమ్ ఏర్పాటు కాబోతోంది. విశాఖలో డేటా సిటీ నిర్మాణం వల్ల అక్కడ కేబుల్స్ ల్యాండ్ అవుతాయి. ముంబయి కన్నా రెట్టింపు సామర్థ్యంతో 1.5 గిగావాట్ల డేటా సెంటర్స్ విశాఖకు రాబోతున్నాయి. రాబోయే మూడేళ్లలో అవి పూర్తవుతాయి. ఇది ఆరంభం మాత్రమే.. ఇంకా ఎన్నో ప్రతిష్ఠాత్మక సంస్థలతో చర్చలు జరుపుతున్నాం" అని లోకేశ్ వివరించారు.

# డంపింగ్ యార్డు రహిత రాష్ట్ర సాధనే లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

కేపీ నగర్‌లో జరిగిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వయంగా పార్కు వద్ద రహదారులను శుభ్రంచేసే కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. స్వచ్ఛతా హీ సేవా బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు పండగలా జరుగుతాయని.. స్వచ్ఛ ఉత్సవం ఇతివృత్తంతో క్లీన్, గ్రీన్, వేస్ట్ మేనేజ్‌మెంట్ లక్ష్యాలుగా వినూత్న కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. బహిరంగ ప్రదేశాలను, పబ్లిక్ ప్రాంతాలను శుభ్రంగా ఉంచడం, అదేవిధంగా పారిశుద్ధ్య కార్మికుల క్షేమం, సంక్షేమానికి కృషిచేయడం వంటివి చేయడం జరుగుతుందన్నారు. ప్లాస్టిక్ రహిత జీవనశైలిని ప్రోత్సహించడంలో భాగంగా తొలి అడుగుగా మునిసిపల్ శాఖ ఆధ్వర్యంలో సచివాలయం, విభాగాధిపతుల కార్యాలయాల్లో ప్లాస్టిక్ బాటిళ్లకు ప్రత్యామ్నాయ బాటిళ్లు ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. అక్టోబర్ 2వ తేదీ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాలు, శాఖల కార్యాలయాల్లోనూ ఇదేవిధమైన చర్యలు తీసుకొని.. దశల వారీగా ప్రజలను కూడా ఈ మంచి ప్రయత్నానికి చేరువచేసేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. ప్రతినెలా మూడో శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను వివిధ ఇతివృత్తాలతో నిర్వహించడం జరుగుతోందని.. గౌరవ ముఖ్యమంత్రి సైతం ఈ కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలను స్వచ్ఛతపై చైతన్యవంతులను చేస్తున్నారన్నారు.

**అమృత్-2.0 పనులకు త్వరలో టెండర్లు పిలుస్తాం:**

నిర్లక్ష్యానికి గురైన అమృత్ కార్యక్రమానికి జీవం పోస్తూ త్వరలోనే పనులకు టెండర్లు పిలుస్తామని మంత్రి నారాయణ తెలిపారు. వచ్చే రెండేళ్లలో ప్రతి ఇంటికీ కుళాయిల ద్వారా స్వచ్ఛమైన తాగునీటిని అందించనున్నట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం రూ. 10 లక్షల కోట్లు అప్పులు చేసి వెళ్లిందని.. అయినా గౌరవ ముఖ్యమంత్రి అపార అనుభవంతో అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామని.. ఒకవైపు అప్పులు తీరుస్తూనే మరోవైపు ప్రజలకిచ్చిన హామీల మేరకు సూపర్ 6 పథకాలను అమలుచేస్తున్నట్లు వివరించారు. గత ప్రభుత్వం ప్రజలపై చెత్త పన్ను వేసి 85 లక్షల టన్నుల చెత్తను వదిలివెళ్లిందని.. ఈ చెత్తను ఏడాదిలోగా తొలగించాలని గత అక్టోబర్ 2న గౌరవ ముఖ్యమంత్రి సూచించారని.. ఇప్పటివరకు 83 లక్షల టన్నుల చెత్తను పూర్తిగా తొలగించామన్నారు. మరో అయిదు రోజుల్లో మిగిలిన చెత్తనూ తొలగిస్తామన్నారు. ఇందుకు కృషిచేసిన స్వచ్ఛ భారత్ కార్పొరేషన్, మునిసిపల్ శాఖ ఇంజనీర్లు, కమిషనర్లు ఇలా ప్రతిఒక్కరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. జపాన్, సింగపూర్ తదితర దేశాల్లోని రహదారులపై చెత్త మచ్చుకైనా కనిపించదని... ఇదేవిధమైన స్వచ్ఛత దిశగా సమష్టిగా ముందుకు కదలాలన్నారు. స్వచ్ఛమైన తాగునీరు, ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ, చక్కని రహదారులు, వాన నీరు నిలవని పరిస్థితులు వంటివి పట్టణ ప్రాంతాల ప్రజలుకోరుకుంటారని.. ఇందుకు అనుగుణంగా ప్రభుత్వం వీటికి ప్రాధాన్యమిస్తున్నట్లు పేర్కొన్నారు. త్వరలో కొత్తగా ఆరు వేస్ట్ టు ఎనర్జీ ప్లాంటులు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కె. పట్టాభిరామ్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎస్. సురేష్ కుమార్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీశ, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎండి బి. అనిల్ కుమార్ రెడ్డి, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం, మెప్మా ఎండి తేజ్ భరత్, 1 0వ డివిజన్ కార్పొరేటర్ దేవినేని అపర్ణ, వివంసి అధికారులు పాల్గొన్నారు.

# స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభి యాన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ లక్ష్మీనరసయ్య







**రాయచోటి సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కుటుంబ సంక్షేమ శాఖ ద్వారా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వ తేదీ వరకు రెండు వారాల పాటు స్వస్త్ నారి సశక్త్ అభియాన్( ఆరోగ్య వంత మైన మహిళ- శక్తి వంత మైన కుటుంబం) అను సమగ్ర ఆరోగ్య ప్రచార్ మరియు సేవా కార్యక్రమము ఈ దినం రాయచోటి నందలి ఏరియా హాస్పిటల్ నందు ఆంజనేయులు, మరియు డాక్టర్ కె లక్ష్మీ నరసయ్య జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి వారి ఆధ్వర్యంలో నిర్వహించడమైనది . ఈ కార్యక్రమం ద్వారా మహిళల ఆరోగ్యాన్ని కాపాడి కుటుంబం బలపరిచే లక్ష్యం తో ప్రణాళికలు సిద్ధం చేయడమైనది. కార్యక్రమం ముఖ్య ఉద్దేశాలు 1. మహిళ ఆరోగ్యం పై అవగాహన పెంచడం. 2. మహిళలకు సమయానుకూల వైద్య సేవలు అందించడం. 3. పోషకాహారాన్ని ప్రోత్సహించడం 4. కుటుంబాలను స్వశక్తి చేయడం. ఈ కార్యక్రమం యొక్క లాభాలు 1. మహిళ ఆరోగ్యం బలపడితే కుటుంబం మొత్తం సంతోషంగా ఉంటుంది. 2. తల్లి ఆరోగ్యంగా ఉంటే తన పిల్లలు ఆరోగ్యం గా పెరుగుతారు. 3. మహిళా శక్తి సమాజ శక్తికి పునాది అవుతుంది. ఈ కార్యక్రమం యొక్క నినాదాలు 1. తల్లి కుటుంబానికి సంతోషం 3. ఆరోగ్య అవగాహన- సమాజాభివృద్ధి 4. ఆరోగ్య వంతమైన మహిళ శక్తివంతమైన కుటుంబానికి ఆధారం. 5. ఆరోగ్య వంతమైన స్త్రీ అభివృద్ధి చెందిన సమాజానికి ఆధారం.

కార్యక్రమానికి సంబంధించి జిల్లా లోని అన్ని గ్రామీణ మరియు పట్టణ ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు, ఏరియా హాస్పిటల్స్, సామాజిక ఆరోగ్య కేంద్రాలలో ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు ప్రత్యేక వైద్య శిబిరాలు వైద్య నిపుణులు మరియు పారా మెడికల్ సిబ్బంది ద్వారా నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం నిర్వహణ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, జిల్లా ఆసుపత్రుల కో ఆర్డి నేటర్ మరియు ప్రభుత్వ సర్వ జన ఆస్పత్రి సమన్వయం తో నిర్వహించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కమీషనర్ గారు ఆదేశాలిచ్చారు. ఈ వైద్య శిబిరాల నిర్వహణ సంబంధిత ఆరోగ్య కేంద్ర/ ఆసుపత్రి వైద్యాధికారులు నేత్రత్వం లో నిర్వహించ బడుతుంది. అంతే కాకుండా జిల్లా మండల మరియు గ్రామ స్థాయిలో వైద్య శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, పంచాయత్ రాజ్ శాఖ మునిసిపల్ శాఖ, డిఆర్ డిఏ మొదలగు శాఖల సమన్వయం తో ఈ బృహత్తర కార్యక్రమం నిర్వహించ బడుతుంది.ప్రత్యేక వైద్య శిబిరాలలో అందించే వైద్య సేవలు 1. మహిళల లో గుండె జబ్బులు, మధు మేహం, నోటి కాన్సర్ మరియు గర్భాశయ కాన్సర్ లను పరీక్షల ద్వారా తగిన వైద్య చికిత్స లను మరియు రెఫరల్ సేవలను అందించడం జరుగుతుంది. 2. మహిళలు మరియు కిషోర బాలికలలో రక్త హీనత ను గుర్తించి తగిన చికిత్సలను చేయడం.బాలికలలో రక్తహీనత ను గుర్తించి తగిన చికిత్స చేయడం. 3. గర్భవతుల ను పరిక్షించి సరైన పోషకాహారం ఆవశ్యకతను తీసుకోవల్సిన జాగ్రత్తల ను గురించి కౌన్సిలింగ్ నిర్వహించడం. 4. కిశోర బాలికలలో హిమా గ్లోబిన్ పరీక్షలు చేయడం,రక్త హీనత కల వారికి చికిత్స చేయడం జరుగుతుంది. గర్భిణులకు ఎమ్ సి పి కార్డ్ లు అందజేయడం జరుగుతుంది. 5. పిల్లల లో సికిల్ సెల్ అనీమియా గుర్తించి అవసరమైన వారికి చికిత్స చేయడం జరుగుతుంది. 6. పిల్లలకు మరియు గర్భిణి స్త్రీలకు వ్యాధి నిరోధక టీకాలు అంద జేస్తారు. 7. యుక్త వయస్సు బాలికలు మరియు మహిళల కు బహిస్టు పరిశుభ్రత గురించి అవగాహన కల్పించడం జరుగుతుంది. 8. రక్తదాన శిబిరాలు నిర్వహించడం జరుగుతుంది 9. ఆయుష్మాన్ ఆరోగ్య కార్డులు అందించడం జరుగుతుంది. 10. ప్రత్యేక అవగాహనా కార్య క్రమాలు నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమం నందు ప్రోగ్రామ్ స్టేట్ అబ్జర్వర్ శ్రీ మధుకర్ గారు, డాక్టర్ డి సంధ్య గారు,ప్రోగ్రాం నోడల్ ఆఫీసర్ డాక్టర్ శివప్రతాప్ గారు, డి ఐ ఓ డాక్టర్ ఉషశ్రీ గారు ఏరియా హాస్పిటల్ సూపర్నెంట్ డాక్టర్ దేవిడ్ సుకుమార్, ఆర్ ఎం ఓ డాక్టర్ కిరణ్ కుమార్ గారు,వైద్యులు మరియు సిబ్బంది ,ఐసిడిఎస్ పిడి శ్రీమతి కె హైమావతి గారు, శ్రీమతి దేవశిరోమణి డెమోగారు , వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ,సిబ్బంది,పీపీ యూనిట్ సిబ్బంది , కొన్ని స్వచ్ఛంద సంస్థలు , మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు, త్రాగునీటి సమస్యల పరిష్కారానికి దృష్టి సారించండి

**రాయచోటి మున్సిపల్ అభివృద్ధిపై గళమెత్తిన కౌన్సిలర్ డా. మదన మోహన్ రెడ్డి**



**రాయచోటి,సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** రాయచోటిమున్సిపాలిటీ అభివృద్ధికి సంబంధించి బుధవారం జరిగిన మున్సిపల్ సమావేశంలో 20వ వార్డు కౌన్సిలర్ డా. పాపిరెడ్డి మదన మోహన్ రెడ్డి పలువురు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందని అన్నారు.రూ. 90 కోట్లతో చేపట్టిన అదనపు త్రాగునీటి ట్యాంకుల నిర్మాణాలు ఆలస్యం కావడంతో, పలు ప్రాంతాల్లో త్రాగునీటి ఎద్దడి తీవ్రంగా నెలకొన్నదని తెలిపారు. ఎగువ అబ్బవరం, పొదలపల్లె, ఏజీ గార్డెన్, రాయుడు కాలనీ వంటి ప్రాంతాల్లో నీటి కష్టాలు వాడివేడి సమస్యగా మారాయని వివరించారు. ఈ ట్యాంకుల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేస్తే, భవిష్యత్‌లో త్రాగునీటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఇంతేగాక, రూ. 250 కోట్లతో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ పనుల్లో కేవలం 40 కిలోమీటర్ల మేర మాత్రమే పనులు పూర్తయ్యాయని, మిగిలిన భాగాన్ని వేగంగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పట్టణం జిల్లా కేంద్రమైనందున వేగంగా అభివృద్ధి చెందుతోందని, అందుకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. రహదారులు, డ్రైనేజీలు, స్ట్రీట్ లైట్ల ఏర్పాటుపై నిర్లక్ష్యం కనపడుతోందని విమర్శించారు. మూడు నెలల క్రితమే టెండర్లు పిలిచినప్పటికీ, అభివృద్ధి పనులు మొదలు కాకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. స్ట్రీట్ లైట్లు వెలగకపోవడం వల్ల రాత్రివేళలూ ఇబ్బందులు ఎదురవుతున్నాయని, కుక్కల బెడద పెరిగి ప్రజలు భయాందోళనలో ఉన్నారని వివరించారు.అలాగే, ఎగువ అబ్బవరం నుంచి నగరవనం వరకు సీసీ రోడ్ నిర్మించాలని డిమాండ్ చేశారు. పారిశుద్ధ్య చర్యలు మెరుగుపరచాలని, దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో స్మశాన వాటికల ఏర్పాటు కోసం ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. విధులు సక్రమంగా నిర్వర్తించని అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, మున్సిపల్ సిబ్బందిని బాధ్యతతో పనిచేయించేలా చర్యలు చేపట్టాలని డా. మదన మోహన్ రెడ్డి అధికారులను కోరారు.అభివృద్ధి పనుల కోసం మంత్రి మండిపల్లె రామ్ ప్రసాద్ రెడ్డి ప్రత్యేకంగా చొరవ చూపుతున్నారని, ఆయన కృషితోనే నిధులు మంజూరు కావడంతో టెండర్లు పిలవడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, విలేఖరులు పాల్గొన్నారు.

# నేపాల్ తరహాలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తరిమేస్తారు



**హైదరాబాద్ :** కాంగ్రెస్‌ను మరోసారి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి టార్గెట్ చేశారు. యువతను ఉద్యోగాల పేరుతో మోసం చేసిందన్నారన్నారు. తెలంగాణ లిబరేషన్ డే సందర్భంగా హైదరాబాద్‌లోని గన్ పార్క్ అమరవీరుల స్థూపానికి నిరుద్యోగ యువతతో కలిసి నివాళులు అర్పించిన తర్వాత మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన 2 లక్షల ఉద్యోగాల హామీని నిలబెట్టుకోలేదని, యువతను మోసం చేసిందని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు సంచలనాత్మకంగా మారాయికాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, గ్రూప్-1, గ్రూప్-2 తదితర పోటీ పరీక్షల ద్వారా యువతకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చిందని తెలిపారు. కానీ, మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పి, కేవలం 50 వేల నియామకాలు మాత్రమే చేపట్టారని అన్నారు. “కాంగ్రెస్ ప్రభుత్వం 2 లక్షల ఉద్యోగాలు ఇస్తానని మోసం చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 2 లక్షల ఉద్యోగాలు వచ్చి మాకు న్యాయం జరుగుతుందని నిరుద్యోగులు భావించారు.. కానీ అనుకున్న స్థాయిలో 2 లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదు” అని ఆయన స్పష్టం చేశారు. ఇప్పుడు తెలంగాణలో 30 లక్షల మంది ఉద్యోగాల కోసం కోరుకుంటున్నారని రాజగోపాల్ రెడ్డి తెలిపారు. నిరుద్యోగ యువతకు “నేను మీతో ఉంటాను, మీ కలలు, ఆశల కోసం మద్దతుగా నిలుస్తాను. మీరు నిరాశ పడకండి” అని హామీ ఇచ్చారు. “నిరుద్యోగులకు ఓ అన్నలాగా అండగా ఉంటాను” అని భరోసా ఇచ్చారు. టీజీపీఎస్సీ గ్రూప్-1 పరీక్షల్లో అవకతవకలు జరిగాయని.. చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ అవకతవకలు సరి చేయకపోతే యువత తిరుగుబాటు చేస్తారని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హెచ్చరిక జారీ చేశారు. “యువత తలుచుకుంటే సాధ్యం కానిది ఏదీ లేదు. నేపాల్‌లో యువత తిరుగుబాటు చేసి ప్రభుత్వాన్ని కూల్చేసిన విషయాన్ని గుర్తు చేస్తున్నాను. యువతతో పెట్టుకున్న ప్రభుత్వాలేవీ మనుగడ సాధించలేదు. నేపాల్ తరహాలో యువత తిరగబడి మన ప్రభుత్వాన్ని కూల్చేయడం ఖాయం” అని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వం జాగ్రత్తగా ఉండాలని, ఉద్యోగాల భర్తీలో హామీలు నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. మంత్రి పదవి ఇవ్వలేదని రాజగోపాల్ రెడ్డి తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. ప్రభుత్వానికి, రేవంత్ కు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. ఇప్పుడు నేరుగా ఇలాంటి వ్యాఖ్యలు చేయడం వివాదాస్పదమయింది. కాంగ్రెస్ ప్రభుత్వం నుండి ఈ ఆరోపణలపై ఇప్పటివరకు అధికారిక స్పందన రాలేదు. రాజగోపాల్ రెడ్డిపై తనకు ఎలాంటి ఫిర్యాదు రాలేదని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. క్రమశిక్షణా కమిటీ సుమోటోగా తీసుకుంటుందేమోనన్నారు.

## ప్రణీత్ ఫౌండేషన్ వ్యవస్థాపకులును కలిసిన గంగమ్మ గుడి చైర్మన్...



**తిరుపతి జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి** ఇటీవలే గంగమ్మ గుడి చైర్మన్ గా మహేష్ యాదవ్ నియమితులైన విషయం విధితమే. ఈ క్రమంలో ఎడిఫై స్కూల్ అధినేత, ప్రణీత్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రణీత్ పెనుమాదును మహేష్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రణీత్ ను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. మహేష్ యాదవ్ గంగమ్మ గుడి చైర్మన్ అయిన సందర్భంగా ప్రణీత్ పెనుమాదు ఆయనను అభినందించి తిరుపతి గంగమ్మ గుడి అభివృద్ధిలో తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని హామీ ఇచ్చారు..

## పులివెందుల టీడీపీ కార్యాలయంలో ప్రజా దర్బార్ బీటెక్ రవి



**పులివెందుల సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)** పులివెందుల టీడీపీ కార్యాలయంలో టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి గారు ప్రజా దర్బార్ నిర్వహించారు.ప్రజల సమస్యలను తెలుసుకోవడం, వెంటనే పరిష్కారం చూపించడానికి అవసరమైన చర్యలు తీసుకోవడం లక్ష్యంగా ఈ దర్బార్ ఏర్పాటు చేశారు. ప్రజలు తమ ప్రాంతాల్లో ఎదుర్కొంటున్న సమస్యలు, స్థానిక సమస్యలు, అభివృద్ధి అవసరాలు వంటి అంశాలను బీటెక్ రవి గారికి వివరించారు. ఆయన వాటిని ఓర్పుతో విని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కార దిశగా ముందడుగు వేశారు.ప్రజా దర్బార్‌కు హాజరైన స్థానిక ప్రజలు బీటెక్ రవి గారి స్పందన పట్ల సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది.

## మల్లన్న పార్టీ పేరు టీఆర్ పీ

**హైదరాబాద్ :** తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కుమార్ తన కొత్త రాజకీయ పార్టీని అధికారికంగా ప్రకటించారు. తన పార్టీకి ‘తెలంగాణ రాజ్యాధికార పార్టీ’ అనే పేరును ఖరారు చేసినట్లు వెల్లడించారు. ఈ మేరకు హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని తాజ్ కృష్ణా హోటల్‌లో నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఆయన పార్టీ పేరు, జెండాను ఆవిష్కరించి ప్రజల ముందుకు తెచ్చారు.ఈ సందర్భంగా పార్టీ జెండాను కూడా పరిచయం చేశారు. పార్టీ జెండాను రెండు రంగులతో రూపొందించారు. జెండా పైభాగంలో ఎరుపు రంగు, కింది భాగంలో ఆకుపచ్చ రంగు ఉన్నాయి. తీన్మార్ మల్లన్న అసలు పేరు చింతపండు నవీన్ కుమార్. ఆయన మొదట జర్నలిస్ట్‌గా పని చేశారు. తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. రాజకీయ ప్రవేశం 2015లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో నల్గొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గం పోటీ చేసి ఓటమిపాలయ్యారు. 2021 డిసెంబర్ 7న భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో చేరారు. 2023 నవంబర్ 8న మళ్లీ కాంగ్రెస్ పార్టీలోకి తిరిగి చేరారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్ రావు థాక్రే సమక్షంలో చేరారు. 2024లో కాంగ్రెస్ పార్టీ నుండి పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. అయితే, కులగణనపై దారుణమైన విమర్శలు చేయడంతో 2025 ఫిబ్రవర్ 5న కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ అయ్యారు. పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడినట్లు ఆరోపణలు చేస్తూ టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ షోకాజ్ నోటీసు జారీ చేసింది. ఆయన సమాధానం ఇవ్వకపోవడంతో సస్పెన్షన్ వేటు వేశారు. తన కొత్త పార్టీ బీసీ సమాజాన్ని ఏకం చేసి, వారి రాజకీయ, ఆర్థిక హక్కుల కోసం పోరాడే ప్లాట్‌ఫారమ్‌గా రూపొందించానని అంటున్నారు.బీసీల చేతిలో భూములు, సంపద మ, జకీయ అధికారం అమలు చేయడం లక్ష్యమని చెబుతున్నారు. “తెలంగాణ గడ్డ మీద బీసీలు తమకు తాముగా ఒక రాజకీయ పార్టీని తీసుకొచ్చామని బీసీలు ఏకం చేసి, వారి హక్కుల కోసం పోరాడతాము.” అని ప్రకటించారు. అయితే మల్లన్న పార్టీ పెట్టడం ఇదే మొదటి సారి కాదు. 2023లో ‘తెలంగాణ నిర్మాణ పార్టీ’ పేరుతో కొత్త పార్టీ ప్రకటించారు, కానీ అది ముందుకు సాగలేదు. ఇప్పుడు బీసీ ఎజెండాతో కొత్తగా ప్రయత్నిస్తున్నారు. తీన్మార్ మల్లన్న రాజకీయంగా ముఖ్యమంత్రి స్థానాన్నిపొందాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. గతంలో బీసీ సంఘాల కోసం సభలు నిర్వహించారు. ఇప్పుడు నేరుగా పార్టీ పెట్టడం ద్వారా.. బీసీల్లోని అన్ని కులాలను ఏకంగా చేసి ఆయన రాజ్యాధికారం చేపట్టాలని అనుకుంటున్నారు.

## మెంటల్లీ డిసేబుల్ పిల్లలకు సౌకర్యాలు ఇంకా మెరుగవ్వాలి

**హైదరాబాద్ :** ;మెంటల్లీ డిసేబుల్ పిల్లలకు సౌకర్యాలు ఇంకా మెరుగవ్వాలని మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ప్రధాని మోదీ గారి జన్మదిన సందర్భంగా బోయినపల్లి లో వృద్ధులకు, దివ్యాంగులకు వీల్ చైర్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈసందేర్భంగా ఆతన మాట్లాడుతూ ఈ సమస్యలు ఎందుకు వస్తున్నాయి రీసెర్చ్ పెరగాలి.ఈ కుటుంబాలు చాలా బాధల్లో ఉంటారు. వారికి నేను ఎల్లవేళలా అండగా ఉంటానన్నారు. వారి సమస్యలు తీర్చడానికి అన్నివిధాలుగా కృషి చేస్తా. దివ్యాంగులు సమాజంలో గౌరవప్రదంగా బ్రతకడానికి కేంద్రం ప్రభుత్వం, నరేంద్ర మోడీ గారు సహకారం అందించడానికి సిద్ధంగా ఉన్నారు. జీనోం యుగంలో ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం కనుగొనబడాలి. మెంటల్లి డిజేబుల్డ్ కాకుండా చూసుకో వాలి. ఎర్లీ డిటెక్షన్ వల్ల సమస్యను పరిస్కరించవచ్చునన్నారు..మోడీ ప్రధానమంత్రిగా 12వ సంవత్సరంలోకి అడుగు పెట్టారు. 75 సంవత్సరాల వయసులో కూడా నిరంతరం పనిచేస్తున్నారు. 25 ఏళ్ల యువకుని వలె ఆలోచన చేస్తారు. జ్వరం వచ్చింది, మోకాళ్ళ నొప్పులు వచ్చాయి అని ఒక్క రోజు కూడా పడుకోకుండా 365 రోజులు పనిచేస్తున్నారు.మోడీ గారి హయాంలో జన్ ధన్ అకౌంట్స్ ఓపెన్ చేశారు. పళ్ళు అమ్ముకొనేవారు కూడా డిజిటల్ పే మెంట్ చేస్తున్నారు. బిచ్చగాళ్ళ దగ్గర కూడా స్కానర్ కోడ్స్ పెట్టుకుంటున్నారు. మోదీ గారికి జన్మదిన పురస్కరించుకొని జరుగుతున్న ఈ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నాను.ఇలాగే అనేకమంది ముందుకు వచ్చి సేవను అందించాలని కోరుతున్నానన్నారు.

# యావత్ ప్రపంచానికి శాస్త్ర సాంకేతిక నైపుణ్యాన్ని అందించిన దివ్యశిల్పి, కార్మికుల పితామహుడు విశ్వకర్మ మహర్షి అని జాయింట్ కలెక్టర్ కె కార్తీక్ అన్నారు.



**సెప్టెంబర్ 17 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** బుధవారం ఉదయం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో విశ్వకర్మ జయంతిని బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. తొలుత విశ్వకర్మ మహర్షి చిత్రపటానికి అతిథులు పూలమాలలు వేయగా, అర్చకులు శాస్త్రోక్తంగా పూజాకార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కార్తీక్ మాట్లాడుతూ శిల్పకళానైపుణ్యం, నిర్మాణ రూపకల్పన, దేవతల రథాలు, ఆయుధాల తయారీకి ఆద్యుడిగా విశ్వకర్మ పూజలందుకుంటు న్నారన్నారు. ఎటువంటి సాంకేతిక పరిజ్ఞానం లేని రోజుల్లోనే అద్భుతమైన శిల్పకళా నైపుణ్యం ప్రదర్శించిన గొప్ప మహర్షిగా విశ్వకర్మ ఖ్యాతి గడించారని చెప్పారు. చేతివృత్తుల వారికి ఆ మహనీయుడి స్ఫూర్తి, వృత్తినైపుణ్యం ఆదర్శమన్నారు. రాష్ట్రప్రభుత్వం విశ్వకర్మ జయంతిని రాష్ట్రపండువగా నిర్వహిస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు పిఎం విశ్వకర్మ యోజన పథకం ద్వారా చేతివృత్తుల వారికి ఆర్థిక సహాయం, ప్రోత్సాహాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. 18రకాల చేతివృత్తుల అభ్యున్నతి, వృత్తినైపుణ్యం మెరుగుపరచడం ఈ పథకం ముఖ్య ఉద్దేశంగా జేసీ వివరించారు. జిల్లా పరిశ్రమలశాఖ, బీసీ వెల్ఫేర్ అధికారులు ఈ పథకాన్ని చేతివృత్తి దారులందరూ సద్వినియోగం చేసుకునేలా ప్రత్యేక శ్రద్ధపెట్టాలని సూచించారు. లబ్ధిదారులకు రుణాల మంజూరు, వృత్తినైపుణ్యం పెంపొందించడం, మార్కెటింగ్ సౌకర్యాలపై పూర్తిగా అవగాహన కల్పించాలన్నారు. తొలుత విశ్వకర్మ జీవిత విశేషాలను, కీర్తిని బీసీ వేల్ఫేర్ అధికారి వెంకటలక్ష్మమ్మ, పలువురు బీసీ సంఘ నేతలు వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌వో విజయకుమార్, బీసీ కార్పొరేషన్ ఈడి నిర్మలాదేవి, విశ్వబ్రాహ్మణ సేవాసంఘం నేతలు వెంకటశేషయ్య ఆచారి, సుబ్రహ్మణ్యం ఆచారి, చంద్రశేఖర్ ఆచారి, శ్రీహరి, పద్మ,శైలజ, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్యము సమాజానికి భద్రత





**బద్వేల్ సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి న్యూస్)** బుధవారం నాడు బద్వేల్ మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొట్టిగారిపల్లి లో గౌరవనీయులైన భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి పుట్టినరోజు కానుకగా స్వస్థ నారి స్వశక్తి పరి వార అభయం మహిళల ఆరోగ్యము కోసము తొట్టిగారిపల్లిలో మెగా వైద్య శిబిరము ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలోబద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ గౌరవనీయులైన రితీష్ కుమార్ రెడ్డి ప్రారంభోత్సవం చేసినారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గౌరవ నీయులైన భారత దేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి బర్త్ డే సందర్భంగా ఆరోగ్య సేవలు సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ రెండవ తారీకు వరకు ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రము విలేజి హెల్త్ క్లినిక్ నందు మరియు గ్రామాల నందు నిర్వహించి క్యాన్సర్ కు సంబంధించిన ముందస్తు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాల్సిన ఆవశ్యకత ఎంతైన ఉన్నదని వైద్యాధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమం నంద నిపుణులైన డాక్టర్ల ద్వారా స్త్రీ వ్యాధి నిపుణులు,చిన్నపిల్లల వ్యాధి నిపుణులు జనరల్ మెడిసిన్ మరియు కంటి పరీక్షలు మొదలగు ఆరోగ్య సేవలు అందించి ప్రజల్లో రక్తహీనత పైన క్షయ వ్యాధి పైన చికిత్స గర్భిణి స్త్రీలు ప్రస్తుత పరీక్షలు మరియు చిన్నపిల్లల వ్యాధి నిరోధక టీకాలు ఎన్టీఆర్ వైద్య పరీక్షలు మొదలగు కార్యక్రమాల పైన ప్రజలకు అవగాహన కల్పించవలసిన ఆవశ్యకత ఎంతైనదని సిబ్బందికి ఆదేశాలు ఇవ్వడమైనది, అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొట్టిగారిపల్లెలో ఏర్పాటుచేసిన ప్రతిష్టాలను సందర్శించి సరైన సలహాలు సూచనలు మరియు ఆరోగ్య విద్య స్టాల్స్ మరియు పోషకాహార స్టాల్స్ నమోదు పీఎంజేవై కార్డులు డౌన్లోడ్ చేయడం మరియు సంక్రమణ అసంకరణ వ్యాధులపై స్టాల్స్ ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి రితీష్ కుమార్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ ప్రజా ప్రతినిధులు రామ సుబ్బారెడ్డి, కూటమి ప్రజాప్రతినిధులు స్థానిక మండల తాసిల్దారు మండల ప్రజా పరిషత్ అధికారిని మున్సిపల్ కమిషనర్ అదన్నపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవిబాబు, వైద్యాధికారులు డాక్టర్ జి రాజేష్ కుమార్, డాక్టర్ వి సుబ్బారెడ్డి సంజీవిని హాస్పిటల్ వెంకట సుమన్ డాక్టర్ సరస్వతి డాక్టర్ జె వినయ్ కుమార్ మరియు కంటి వైద్య నిపుణులు బద్వేల్ సబ్ యూనిట్ ఆఫీసర్ టి నరసింహ రెడ్డి పాల్గొని దోమల ద్వారా వచ్చు అంటు వ్యాధుల పైనఅవగాహన కల్పించడం జరిగింది. డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ శంభో ప్రసాద్,డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య జనార్దన్ రావు శ్రీరాములయ్య వెంకటసుబ్బయ్య ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంచి కళాకారులను కోల్పోయాం .కళాకారులను కోల్పోవడం బాధాకారం.





ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ వల్లి.

**పోడూరు, సెప్టెంబర్ 17,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**కళా రంగంలో కళాకారులను కోల్పోవడం బాధాకర విషయం అని ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ కే వల్లి అన్నారు.పశ్చిమగోదావరి జిల్లా ఆచంట మండలం చిన్నమల్లం గ్రామంలో బుధవారం సిపిఎం నాయకులు, డప్పు కళాకారుడు కామ్రేడ్ కొండేటి రాఘవులు సంస్కరణ సభ పెనుమంచిలి గ్రామ శాఖ కార్యదర్శి సిర్రా నరసింహమూర్తి అధ్యక్షతన జరిగింది. ముందుగా రాఘవులు చిత్రపటానికి ఎస్ కే వల్లి, పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా రాఘవులపై రాసిన విప్లవ గీతాన్ని సంతాప సభలో కళారూపంగా డప్పు వాయిద్యాలతో ఆలపించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేతా గోపాలం, వల్లి మాట్లాడుతూ మంచి కళాకారుడు కల్మషం లేని మంచి మనిషి రాఘవులకు ఈ సంస్కరణ సభలో అరుదైన గౌరవం లభించిందని కొనియాడారు. గత వారం రోజుల క్రితం కోలాట దళానికి శిక్షణ ఇచ్చి అనారోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా మంచి డప్పు కళాకారుడుగా అకాల మృతి చెందడం బాధాకర విషయమని, ఆయన లేని లోటు సిపిఎం పార్టీకి కళా రంగానికి తీరని లోటు అన్నారు డప్పు కళాకారుడుగా ప్రజలందరినీ చైతన్యపరిచి కలల రూపంలో మమేకమైన వ్యక్తి అన్నారు. రాఘవులు బౌద్ధికంగా మన మధ్య లేకపోయినా ఆయన భావజాలాలను నిరంతరం స్మరించుకుంటూ ఆయన ఆశయ సాధన కోసం సిపిఎం నిష్పక్షపాతంగా పని చేస్తుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ సభ్యులు పి శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు ఎన్ సాయి, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఉదుర్తి శ్రీను, మామిడి శెట్టి రామాంజనేయులు సిపిఎం మండల కార్యదర్శి పి మోహన్ రావు, మండల కమిటీ సభ్యులు గుత్తుల రంగారావు, మచ్చ సుబ్బారావు, కుసుమే జయరాజు, గెద్దాడ వెంకట్రావు, మానుకొండ వీర్రాజు, కారుపల్లి రాజు, కేతా నాగ ఆంజనేయులు, దేవా బత్తుల రాధాకృష్ణ, ప్రసాద్, బొర్రా ధర్మారావు, దేవదానం, గోపాలకృష్ణ, చదలవాడ కృపావరం, జోగి వెంకట సత్యనారాయణ, మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## చిట్వేల్ జడ్పీ హైస్కూల్‌లో ఘోర ప్రమాదం తప్పింది

### వర్షానికి ప్రహరీ గోడ కూలిపోవడంతో విద్యార్థులు తృటిలో ప్రాణాలతో బయటపడ్డ ఘటన



**చిట్వేలి సెప్టెంబర్ 17( ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** చిట్వేల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం తెల్లవారుజామున పెద్ద ప్రమాదం తప్పింది. తెల్లవారుజామున కురిసిన వర్షానికి పాఠశాల ప్రహరీ గోడలో ఒక భాగం ఆకస్మికంగా కూలిపోయింది. సాధారణంగా ఆ సమయానికి పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు చేరుకునే అవకాశం ఉన్నప్పటికీ, అదృష్టవశాత్తూ ఘటన జరిగిన సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు.గోడ ఒక్కసారిగా కూలిపోవడంతో పెద్ద శబ్దం రావటంతో స్థానికులు అక్కడికి చేరుకున్నారు. వెంటనే పాఠశాల సిబ్బందికి సమాచారం అందించగా, వారు సంఘటనా స్థలాన్ని పరిశీలించి విద్యార్థుల భద్రత కోసం వెంటనే చర్యలు తీసుకున్నారు. గ్రామస్థులు, తల్లిదండ్రులు సంఘటనను చూసి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా ప్రహరీ గోడ మొత్తాన్ని బలపరిచేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.వర్షాలు కొనసాగుతున్న దృష్ట్యా విద్యార్థుల ప్రాణాలకు ఎలాంటి ప్రమాదం వాటిల్లకుండా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని గ్రామస్థులు కోరుతున్నారు. పాఠశాల విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో, వారి భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని తల్లిదండ్రులు పట్టుబడుతున్నారు. అదృష్టవశాత్తూ ప్రాణాపాయం జరగకపోవడంతో తల్లిదండ్రులు, గ్రామస్థులు ఊపిరి పీల్చుకున్నారు.

## విద్యా రంగంలో విద్యా దీపం పరిమళ జ్యోతి



**బద్వేల్ సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి న్యూస్)** కడప జిల్లా కాశినాయన మండలం లోని రెడ్డి కొట్టాల జడ్పీ హైస్కూల్ లో పరిమళ జ్యోతి ని ఘనంగా సన్మానించారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పరిమళ జ్యోతిని రెడ్డికొట్టాల గ్రామం లోని జెడ్పీ హైస్కూల్లో నాలుగు సంవత్సరాలు గా ఆమె పాఠశాల అభివృద్ధికి ఆమె చేసిన కృషి, విద్యార్థుల విద్యాభివృద్ధికి ఆమె చేసిన వినూత్న కార్యక్రమాలను ప్రశంసించి రెడ్డి కొట్టాల పంచాయతీ సర్పంచ్ గుర్రమ్మ, సర్పంచి కుమారుడు తిరుపతి పాఠశాల ఉపాధ్యాయులందరి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు సందర్భంగా పరిమళ జ్యోతి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి విద్యార్థులు మంచి మార్గంలో నడిచే విధంగా అంతేకాకుండా విద్యార్థులకు మంచి మధ్యాహ్నం భోజనం చేసే విధంగా ప్రతిరోజు పరిశీలించి వారిని దగ్గర ఉండి చూసుకుంటానని రెడ్డి కొట్టాల జడ్పీ హైస్కూల్ అభివృద్ధి పథంలో నడిపే దానికి ముందు ఉంటానని ఇలాంటి అవార్డులు రావడం వల్ల నాకు మరింత బాధ్యత పెంచిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వాకా చంద్రశేఖర్,ఖదీర్ బాష, రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదాపీర్, బాష,దేవరాజు, సురేష్, మహేష్, విద్యార్థుల తండ్రులు, సిద్దయ్య,కొండయ్య,శ్రీలత, సావిత్రి , టీచర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పోరాడితే పోయేది ఏమీ లేదు బానిస సంకెళ్లు తప్ప"

### దివిటీ పద్మ యాదవ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షురాలు



**రాయచోటి సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** అన్నమయ్య జిల్లా రాయచోటి నుంచి పాల్గొన్న దివిటీ పద్మ యాదవ్ నేతృత్వంలో విజయవాడలో ఈనెల 13న గుప్తంగా పలు వివిధ ప్రాంతాలలో బీసీ సమావేశాలు జరిగాయి. జాతీయ బీసీ సంక్షేమ సంఘాలు, సిపిఐ, ప్రాంతీయ రాజకీయ నాయకులు, బీసీ కుటుంబాలు కలిసి బీసీల్లో జరుగుతున్న అన్యాయంపై తీసుకువచ్చిన డిమాండ్లను అధికారులకు పుందుతూ కులగణనతో సహా బిసి క్యాటగిరిలో ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలన్న ఆహ్వానాన్ని చేశారు. ప్రతి జిల్లా స్థాయిలో బీసీ సంఘాలు ఏకైకంగా ఏర్పడి సీఎం, గవర్నర్ దృష్టికి సమస్యలను తీసుకెళ్లి స్థానిక ఎన్నికలకు ముందస్తు నిర్ణయాలు తీసుకునేలా డిక్లరేషన్ ఇచ్చే ప్రతిజ్ఞ చేయాలని ప్రకటించారు. "పోరాడితే పోయేది ఏమీ లేదు ు బానిస సంకెళ్లు తప్ప" అంటూ ఉద్యమాన్నీ బలపరచారు. దివిటీ పద్మ యాదవ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షురాలు, రాయచోటి, అన్నమయ్య జిల్లా

## అద్దేపల్లి కళాశాలలో ఈనెల17 నుంచి స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రామ్.



స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ స్వయంప్రతిపత్తి కళాశాల నందు ది ఈనెల 17 నుండి అక్టోబర్ 18 వరకు స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రాం -దీక్షారంభ్ ప్రారంభోత్సవ కార్యక్రమాలు జరుగునని ప్రిన్సిపాల్ డా. టి రాజరాజేశ్వరి తెలిపారు. ఈకార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ డా టి. రాజరాజేశ్వరి అధ్యక్షతన నిర్వహించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొదటి సంవత్సరం విద్యార్థినీ విద్యార్థులకు అటానమస్ కళాశాల కు ఉండే సౌకర్యాలు అవకాశాలు గురించి వివరించారు.ఈనెల 17 నుంచి అక్టోబర్ 18వరకు జరిగే స్కిల్ డెవలప్మెంట్ కోర్సులు , ఎన్ఈపి 2020, ఈ- లెర్నింగ్ రిసోర్సెస్ ,బెస్ట్ ప్రాక్టీసెస్ ,కెరియర్ గైడెన్స్ మొదలైన అన్ని రకాల సబ్జెక్టులకు సంబంధించి అధ్యాపకులు సమగ్రంగా మధ్యాహ్నం మూడు గంటల నుండి 5 గంటల వరకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తారని ఆమె అన్నారు .ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ టి కృష్ణ, ఐక్యూఏసి కోఆర్డినేటర్ కె. భద్రాచలం, అకాడమిక్ కోఆర్డినేటర్ డా వి యామిని, స్టూడెంట్ కౌన్సిల్ కన్వీనర్ డా సిహెచ్ ఉషారాణి, డిసిప్లిన్ కమిటీ కన్వీనర్ డా బూసి వెంకటస్వామి, అధ్యాపకులు డాక్టర్ వి. విజయలక్ష్మి, కే శివకృష్ణ ,పి శ్రీనివాసరావు, జీడి శ్రీనివాస్, కె పార్థసారథి బి రమేష్ కుమార్ ,వి శిరీష ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# సేవలో ఆనందం రుచులలో ఐక్యం

### ప్రధాని మోదీ గారి పుట్టినరోజు సందర్భంగా ఫుడ్ ఫెస్టివల్ బీరం శ్రీధర్ రెడ్డి కళాశాల



**ఖాజీపేట సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** బీరం శ్రీధర్ రెడ్డి అంతర్జాతీయ పాఠశాల నందు ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ ప్రత్యేక సందర్భంలో విద్యార్థులందరూ ఎంతో ఉత్సాహంతో పాల్గొని, తాము సిద్ధం చేసిన రుచికరమైన వంటకాలను ప్రదర్శించారు. శాకాహారం, మాంసాహారం, సాంప్రదాయ వంటకాలు, స్వీట్స్ స్నాక్స్ పాఠశాల ఆవరణం మొత్తం రుచుల పండుగలా మారింది. ప్రతి వంటకం వెనుక ఉన్న విద్యార్థుల శ్రద్ధ, సృజనాత్మకత అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్బారెడ్డి , పలువురు బీజేపీ కార్యకర్తలు హాజరయ్యారు. విద్యార్థుల ప్రతిభను పరిశీలించి వారు హృదయపూర్వకంగా అభినందించారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి ప్రధాని నరేంద్ర మోదీ ప్రజా సేవకుడిగా దేశ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారు. విద్యార్థులు కూడా ఆయన జీవితంలో ఉన్న క్రమశిక్షణ, కృషి, దేశభక్తిని ఆదర్శంగా తీసుకోవాలి. ఇటువంటి సృజనాత్మక కార్యక్రమాలు పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి అని తమ అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. అతిథులందరూ విద్యార్థులు తయారు చేసిన రుచికరమైన వంటకాలను ఆస్వాదించి, రుచి, నాణ్యత, వైవిధ్యం చూసి చాలా సంతోషం వ్యక్తం చేశారు. వారు విందు వంటకాలను ఆరగించి, విద్యార్థుల ప్రతిభను మెచ్చుకొని, భవిష్యత్తులో ఇలాంటివి మరింత విస్తృతంగా జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులంతా సమిష్టిగా పాల్గొని పాఠశాల వాతావరణాన్ని ఆనందోత్సాహాలతో నింపారు. ఈ ఫుడ్ ఫెస్టివల్ నిజంగా ఒక రుచుల పండుగ మాత్రమే కాకుండా, సృజనాత్మకత, ఐక్యత, ఆనందాలకు ప్రతీకగా నిలిచింది.

# చెరువులను తలపిస్తున్న రహదారులు.





### అధ్వానంగా పొలమూరు ఆర్ అండ్ బి రహదారి.
### అయోమయంలో ప్రజలు.
### పట్టించుకోని అధికారులు.

**పోడూరు, సెప్టెంబర్ 17,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** పశ్చిమగోదావరి జిల్లా పెనుమంత్ర మండలం పొలమూరు సరిహద్దు ఆర్ అండ్ బి రహదారి పెద్ద పెద్ద గోతులతో అధ్వానంగా మారింది. ఈ గోతులు వర్షం వస్తే చెరువులను తలపిస్తున్నాయని ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. ఈరోడ్డు లో ప్రయాణించాలంటేనే నరకయాతనగా ఉందని ప్రయాణికులు వాపోతున్నారు. ప్రయాణికుల ద్విచక్ర వాహనాలు గోతుల్లో పడి అనేక ప్రమాదాలకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్ అండ్ బి రహదారిని అధికారులు పట్టించుకోవడంలేదని వాపోయారు . తక్షణమే ఆర్ అండ్ బి రహదారి మరమ్మతులు చేపట్టాలని కోరుతూ బుధవారం పొలమూరు, నవుడూరు సెంటర్ సరిహద్దులో అఖిలపక్ష ఆధ్వర్యంలో రోడ్డుకు అడ్డంగా నిలబడి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వాహనదారులందరూ నినాదాలు చేస్తూ ఆర్ అండ్ బి రహదారి గత నాలుగు సంవత్సరాల నుండి పెద్ద పెద్ద గోతులతో ఉన్నప్పటికీ అధికారులు ప్రజాప్రతినిధులు చోద్యం చూస్తున్నారని నిరసనలు తెలిపారు . తక్షణమే ఆక్రమణలను తొలగించి రోడ్డుకి ఇరిపక్కల పంట కాల్వ ఆధునికరించి ఆర్ అండ్ బి రహదారి శాశ్వతంగా సిమెంటు రోడ్డు నిర్మించాలని కోరారు . వర్షం వచ్చినప్పుడు గోతులు ఎక్కడున్నాయో తెలియని పరిస్థితిలో అనేకమంది వాహనదారులు ప్రమాదాల గురయ్యారని. ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు వెంట వెళ్లే మోటార్ సైకిల్ వైకిల్ ప్రజలు అందరూ కూడా నిరసన ఆందోళన కార్యక్రమం మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా చింతపల్లి గురు ప్రసాద్,మేనేడి సత్యనారాయణ, కొట్టాల మధు, కేతా గోపాలన్,తూటే సురేష్, రాపాక ఆశీర్వాదం, తాడిపర్తి నరేంద్ర, పిల్లి రాజకుమార్, పిల్లి శ్రీనివాస్, చిక్కాల సత్యనారాయణ, లక్ష్మీనారాయణ, తదితరులు నాయకత్వం వహించి రోడ్డు వేయాలని అధికారులని, ప్రజా ప్రతినిధులను వారు కోరారు.

# నిత్యం ఆయిల్ కంపెనీ యజమాని హరనాథ్ కార్మికులకు జీతాలు ఇవ్వకుండా బానిసలు గా చూస్తున్న వైనం

శ్రమకు తగ్గ వేతనాలు లేవు!
కార్మికులకు గుర్తింపు కార్డులు లేవు !
పని గంటలు పాటించని యజమాని !
కార్మికులపై నేపం మోపుతూ జీతాలు ఎగ్గొడుతున్న వైనం!
లేబర్ యాక్ట్ అమలుపరచని యజమాని!
పిఎఫ్,ఈఎస్ఐ లు కార్మికులకు చెల్లించని యజమాని!

**జి.కొండూరు:(సెప్టెంబర్ 17,ప్రజా జ్యోతి రిపోర్టర్ ):** జి.కొండూరు మండల పరిధిలోని మునగపాడు గ్రామ సమీపాన..నిర్మించి ఉన్న"నిత్యం ఆయిల్ కంపెనీ యజమాని హరినాథ్" తన కంపెనీలో ఉద్యోగం చేస్తున్న కార్మికులను చీటికి-మాటికి హింసిస్తూ,సక్రమంగా జీతాలు ఇవ్వకుండా కార్మికులపై అనేక నేపాలు మోపుతూ...జీతాలు ఇవ్వకుండా కార్మికులను బానిసలుగా చూస్తున్నారని పలువురు కార్మికులు ఆరోపణ చేశారు. వివరాలు ప్రకారం..... మండల కేంద్రమైన జి. కొండూరులో... నిత్యం ఆయిల్ కంపెనీలో ఉద్యోగాలు చేస్తున్న బి.అనిల్ బాబు,కే.మధుబాబు, చెరువు మాధవరం గ్రామానికి చెందిన శ్రావణి, కొత్తూరు గ్రామానికి చెందిన ప్రియాంక,మరొక కార్మికుడు రాజు తదితరులు మంగళవారం పత్రికా ముఖంగా మాట్లాడుతూ,తాము నిత్యం ఆయిల్ కంపెనీలో పనిచేస్తున్నామని కంపెనీ యజమాని హరనాథ్ కార్మికులను బానిసలుగా చూస్తూ...కార్మికులపై పలు నేపాలు మోపుతూ...జీతభత్యాలు ఎగ్గొడుతున్నాడని ఆవేదన చెందారు. ఈ సందర్భంగానే వారు మాట్లాడుతూ, కార్మికులకు గుర్తింపు ఐడికార్డులు లేవని, పిఎఫ్, ఈఎస్ఐలు కార్మికుల పేరు మీద లేవని, బోనస్ ఇవ్వడంలేదని, పని గంటలు ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9:30 గంటల వరకు సుమారు 12:30 గంటలు వరకు పని చేయిస్తూ,అదేమని అడిగితే మా కంపెనీ రూల్స్ ఇలాగే ఉంటాయి!మీకు ఇష్టమైతే చేయండి!లేకపోతే మానేయండి! అంటూ కార్మికులను హెచ్చరిస్తున్నాడని, ఎవరైనా కార్మికులు మానేస్తే స్టాక్ రిపోర్టులో తేడా ఉంది!ఏయో పోయాయి అని... అబద్ధాలు చెబుతూ,ఆ కార్మికుల పై నేరం మోపుతూ కార్మికుల జీతాలు ఇవ్వకుండా కంపెనీ యజమాని హరనాథ్ కార్మికులను బెదిరిస్తున్నాడని ఆరోపించారు. ఈ విషయం పై స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఎస్సై ,మండల తహసిల్దార్ వారికి ఫిర్యాదు చేసినప్పటికీ వారి చెప్పిన మాటలు ఏమాత్రం కూడా వినకుండా కంపెనీ యజమాని హరనాథ్ నియంత లాగా వ్యవహరిస్తున్నాడని వారు తెలిపారు. అలాగే ఈ విషయం పై డిప్యూటీ లేబర్ కమిషనర్ విజయవాడ వారికీ ఫిర్యాదు చేయడం జరిగిందని,అలాగే జీతభత్యాలపై శుక్రవారం కంపెనీ వద్ద ధర్నా నిర్వహించడం జరుగుతుందని కార్మికులు తెలిపారు. కార్మికుల ప్రక్షాన తెలుగుదేశం పార్టీ పలువురు నేతలు,సిఐటియు నాయకులు,నాయి బ్రాహ్మణ సంఘ నేతలు, కార్మికులైన బాధితులు ధర్నాలో పాల్గొంటారని వారు తెలిపారు.




# ఘోర రోడ్డు ప్రమాదంపై ఎంపీ వేమిరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి

**సెప్టెంబర్ 17 నెల్లూరు జిల్లా ప్రతినిధి ( ప్రజా జ్యోతి )** నెల్లూరు జిల్లా సంగం మండలం పెరమన వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మృతి చెందడంపై ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కారును ఇసుక టిప్పర్ ఢీకొని చిన్నారితో సహా ఏడుమంది మృత్యువాత పడటం అత్యంత బాధాకరమని ఆయన పేర్కొన్నారు. ప్రమాదం తీవ్ర ఆవేదన మిగిల్చిందని చెప్పారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిసిన ఎంపీ వేమిరెడ్డి.. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు.






## డిసీసీబీ చైర్మన్ నెట్టెం రఘురామ్ ని కలిసిన అంకేం ఇందిరా ప్రియదర్శిని



**జి.కొండూరు:(సెప్టెంబర్ 17,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజవర్గం జి కొండూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, మైలవరం తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి అంకేం సురేష్ వారు సతీమణి విజయవాడ పార్లమెంటు తెలుగు మహిళ కార్యదర్శి, ఇరిగేషన్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా ఇటీవల నియమితులైన అంకెం ఇందిరా ప్రియదర్శిని విజయవాడ బందర్ రోడ్ లోని డీసీసీబీ ప్రాంతీయ కార్యాలయం లో డీసీసీబీ చైర్మన్ నెట్టెం రఘురామ్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

## అన్నమయ్య జిల్లా నూతన ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, డీజీపీ హరీష్ కుమార్ గుప్తాను మర్యాదపూర్వకంగా కలిసారు




**అన్నమయ్య జిల్లా, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతిజిల్లారిపోర్టర్ రాణాప్రతాప్)** అన్నమయ్య జిల్లా నూతన ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ బుధవారం రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ ను విజయవాడలోని డీజీపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేస్తూ డీజీపీని పలకరించారు. ఈ సందర్భంగా డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఎస్పీకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రాధాన్యతనివ్వాలని, నేరాల నివారణకు కఠిన చర్యలు చేపట్టాలని సూచించారు. మహిళలు, చిన్నారులు, వృద్ధులు సురక్షితంగా ఉండేలా పోలీసింగ్ అమలు చేయాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం అవగాహన కార్యక్రమాలతో పాటు కఠిన నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. “పోలీసు వ్యవస్థ లక్ష్యం నేరస్థులకు కఠిన శిక్ష ప్రజలకు న్యాయం కావాలి” అని డీజీపీ స్పష్టం చేశారు. ఎస్పీ ధీరజ్ కునుబిల్లి మాట్లాడుతూ జిల్లా ప్రజల భద్రత, న్యాయం, శాంతి స్థాపనలో తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. డీజీపీ సూచనలను మార్గదర్శకంగా తీసుకుని చట్టవ్యవస్థను బలోపేతం చేస్తానని తెలిపారు. ప్రజలతో సులభంగా అందుబాటులో ఉండే పారదర్శక పోలీసింగ్ కొనసాగిస్తానని ఎస్పీ ధీరజ్ కునుబిల్లి స్పష్టం చేశారు.

## మరోసారి మానవత్వం చాటుకున్న ముదునూరి మురళీ కృష్ణంరాజు




**కాకినాడ సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** వెంకటనగరంలో మట్టల వారి కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాయం కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో నిరుపేదలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటున్న వైసీపీ నాయకుడు ముదునూరి మురళీ కృష్ణంరాజు బుధవారం మరో కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు.ప్రత్తిపాడు మండలం వెంకటనగరం గ్రామంలో దళిత యువకుడు మట్టల జానురాజు ఇటీవల అకాలంగా మృతి చెందిన సమాచారాన్ని తెలుసుకున్న వైసీపీ నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు,ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీ కృష్ణంరాజు వారి కుటుంబాన్ని పరామర్శించారు. వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆ దళిత నిరుపేద కుటుంబానికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో ముప్పిడి నూకరాజు,రేస్ ప్రకాష్ ,మట్టల వారి కుటుంబ సభ్యులు,కోలా తాతబాబు,తిమ్మిశెట్టి రాజా,అంబటి గణేష్ తదితరులు పాల్గొన్నారు

## స్వస్త్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ



**కాకినాడ సెప్టెంబర్ 17( ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు మహిళలకు మెరుగైన వైద్యసేవలు,ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వస్త్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్ (ఆరోగ్యవంతమైన మహిళ-శక్తిమంతమైన కుటుంబం) కార్యక్రమాన్ని వైద్యాధికారులు కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం రాచపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు డాక్టర్ వై గీతాసుధ,డాక్టర్ ఉషశ్రీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈనెల 17 నుంచి వచ్చే నెల 2 వరకూ నియోజకవర్గాల పరిధిలో ప్రభుత్వ ఆసుపత్రిలలో సమగ్ర ఆరోగ్య ప్రచార,సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్య ప్రభ మాట్లాడుతూ మహిళలకు ఆరోగ్యంపై అవగాహన పెంచడం, పోషకాహార ప్రాధాన్యత గురించి వివరించడం,తల్లీబిడ్డల ఆరోగ్యం వంటి అంశాలను వైద్య బృందం ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేస్తూ ఉండాలని కోరారు.ఆరోగ్యకరమైన శిశువుల ద్వారానే మెరుగైన సమాజం రూపొందుతుందనే విషయాన్ని ప్రతి ఒక్కరు గ్రహించాలని ఎమ్మెల్యే సత్యప్రభ అన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ వైద్యులు డాక్టర్ వై గీతాసుధ,డాక్టర్ ఉషశ్రీ, స్థానిక నాయకుడు బుద్ధరాజు గోపిరాజు,బిజెపి నాయకులు సింగిలిదేవి సత్తిరాజు,సుబ్బారెడ్డి సాగర్ చైర్మన్ ఇళ్ల అప్పారావు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సుంకర సోమరాజు,సిబిఎన్ ఆర్మీ కోఆర్డినేటర్ యాళ్ల జగదీష్,వైద్య సిబ్బంది,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఉద్యోగుల ఆందోళన తీవ్రతరం






**తిరుపతి జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి** రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి (జేఏసీ) ఇచ్చిన దశలవారీ ఉద్యమ పిలుపు మేరకు, తిరుపతిలోని ఏపీఎస్పీడీసీఎల్ సంస్థాగత కార్యాలయం ప్రధాన ద్వారం వద్ద మూడవ రోజున మధ్యాహ్న భోజన సమయంలో ధర్నా కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో డిస్కం ఐక్య కార్యాచరణ సమితి నాయకులతో పాటు సుమారు 200 మంది కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిస్కం జేఏసీ అధ్యక్షులు వి. దేవేంద్ర రెడ్డి మాట్లాడుతూ, యాజమాన్యం అనుసరిస్తున్న ఏకపక్ష వైఖరిని ఖండించారు. యాజమాన్యం తమతో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందం (ఎంవోయూ) ప్రకారం ఆదేశాలు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నందుకు నిరసన తెలిపారు. అదేవిధంగా ఒప్పంద కార్మికులకు రావాల్సిన పీఆర్సీ బకాయిలను వెంటనే ఇవ్వాలని, జేఎల్ఎం గ్రేడ్-2 కార్మికులకు సాధారణ జేఎల్ఎంల మాదిరిగానే పని విధానాలు ఉండాలని, వారిని శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని తెలిపారు. ఒప్పంద కార్మికులకు మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా వేతనాలు ఇవ్వాలని కోరారు. 1999 నుండి 2004 వరకు నియమితులైన వారికి ఈపీఎఫ్ నుండి జీపీఎఫ్ సౌకర్యం కల్పించాలని, పదవీ విరమణ చేసిన మరియు సాధారణ కార్మికులకు పరిమితులు లేని వైద్య సదుపాయం కల్పించాలని ఆయన సూచించారు. అదేవిధంగా 1993 బ్యాచ్ వారికి ఉన్న జీతభత్యాల వ్యత్యాస సమస్యను, ఓఅండ్ఎం నుండి జూనియర్ ఇంజనీర్ మరియు జూనియర్ అసిస్టెంట్ హోదాలకు పదోన్నతుల సమస్యను తక్షణమే పరిష్కరించాలని అన్నారు. డిస్కం ఐక్య కార్యాచరణ సమితి సహాధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ, కార్మికుల సాధారణ సమస్యలను మాత్రమే తాము కోరుతున్నామని, వాటిని పరిష్కరించడానికి కంపెనీ మరియు కార్మిక నాయకుల మధ్య కుదిరిన త్రైపాక్షిక ఒప్పందం ప్రకారం యాజమాన్యం నడుచుకోవాలని తెలిపారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడానికి ఖాళీగా ఉన్న పదవులను వెంటనే భర్తీ చేసి, ఉద్యోగుల పైన పని భారాన్ని తగ్గించాలని ఆయన కోరారు. డిస్కం కన్వీనర్ మురళీధర్ మాట్లాడుతూ, యాజమాన్యం కార్మిక సంఘాలకు కుదిరిన త్రైపాక్షిక ఒప్పందం మరియు ఎంవోయూ ప్రకారం వెంటనే సమస్యలపై పరిష్కారం చూపాలని, లేకపోతే రాష్ట్ర జేఏసీ ఇచ్చిన దశలవారీ ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్కం నాయకులు, జేఏసీ కన్వీనర్ మురళీధర్, సహాధ్యక్షులు నాగరాజు, ఉపాధ్యక్షులు ఐ. సుబ్రహ్మణ్యం, జయమణి, చలపతి, తిరుపతి జిల్లా జేఏసీ అధ్యక్షులు వెలకటూరి గోపి, అభినయ్ కార్తీక్, బాలకృష్ణ, వేణుగోపాల్, మహదేవ రెడ్డి, శశిధర్ రెడ్డి, గుణశేఖర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్య భద్రత కోసమే స్వస్త నారీ సశక్త్ పరివార్ అభియాన్






**సెప్టెంబర్ 17 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** అక్టోబర్ 2వ తేదీ వరకు మహిళలందరికీ ఆరోగ్య పరీక్షలు జిల్లాలో వైద్యరంగానికి అత్యంత ప్రాధాన్యత జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మహిళల ఆరోగ్య భద్రతే స్వస్త నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా చెప్పారు. బుధవారం నగరంలోని ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలో స్వస్త నారీ సశక్త్ పరివార్ అభియాన్ (ఆరోగ్యవంతమైన మహిళ... శక్తివంతమైన కుటుంబం) కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల ఆరోగ్యమే కుటుంబ ఆరోగ్యానికి మూలాధారం నినాదంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో "స్వస్త నారీ సశక్త్ పరివార్ అభియాన్" ను ఈనెల 17 నుంచి అక్టోబర్ రెండో తేదీ వరకు విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళల్లో ఆరోగ్య, పోషకాహార అవగాహన పెంపొందించడం, సమయానుకూల వైద్య పరీక్షలు చేయించడం, రక్తహీనత నివారణ, తల్లి-శిశు ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించడమే లక్ష్యంగా జిల్లాలో ఈ కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపట్టాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. వైద్య శిబిరాలు నిర్వహించి మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్యం పై అవగాహన కల్పించాలన్నారు. విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. జాయింట్ కలెక్టర్ గా పని చేస్తున్నప్పుడు కరోనా సమయంలో డాక్టర్లతో కలిసి పనిచేశానని, డాక్టర్ల వృత్తి ఎంతో విలువైనదన్నారు. ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలన్నారు. జిల్లాలో వైద్య రంగ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ చెప్పారు. మహిళలు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ సుజాత, జి జి హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కే మాధవి, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ రాజేశ్వరి, టీబీ నివారణ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రమేష్ బాబు, ఐసిడిఎస్ పీడీ హేనాసుజన్, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ సుధీర్, డి సి హెచ్ ఎస్ పరిమళ, ఆర్థోపెడిక్ హెచ్ఓడి డాక్టర్ మస్తాన్ బాషా,పలువురు వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రైవేటు ఆసుపత్రుల దోపిడీలను అరికట్టాలి

**- డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని**



**బద్వేల్ సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ పట్టణంలో ప్రస్తుతం జ్వరాలు ఎక్కువ ఉన్న తరుణంలో ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలు ఇదే అదునుగా చూసుకొని ప్రజలను నిలువు దోపిడి చేస్తున్నాయని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని తెలిపారు. బుధవారం బద్వేల్ పట్టణంలో డివైఎఫ్ఐ పట్టణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ.... జిల్లా లో ప్రస్తుతం విష జ్వరాలు ఎక్కువ గా వస్తున్నాయని అన్నారు.విష జ్వరాలు బారిన పడిన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు.అయితే ఇటువంటి పరిస్థితిని జిల్లా లోని కొన్ని ప్రైవేటు ఆసుపత్రులు రకరకాల టెస్టుల పేరుతో పరీక్షలు నిర్వహించి చికిత్స కోసం ప్రజల వద్ద నుండి వేల రూపాయలు వసూలు చేస్తున్నారని అన్నారు. ఇదే అదునుగా చూసుకున్న డయాగ్నొస్టిక్ సెంటర్లు కూడా అధిక ఫీజులు టెస్టులకు వసూలు చేస్తున్నారని అన్నారు. ఆసుపత్రులు యాజమాన్యాలు డయాగ్నొస్టిక్ సెంటర్ల తో టయ్యప్ అయి కమీషన్ తో ప్రజలను పంపిస్తున్నారని అన్నారు.అలాగే ఆర్ ఎం పి క్లినిక్ నడుపుకునే వారు కూడా అర్హత లేకున్న సెలైన్ బాటిల్లు ఎక్కిస్తూ ఇంజక్షన్ వేస్తూ డబ్బులు అధికంగా వసూలు చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాట మారుతున్నారన్నారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఇటువంటి వాటి పై తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నామని లేకుంటే డివైఎఫ్ఐఅధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బద్వేల్ డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్ ఆదిల్ రూరల్ అధ్యక్షులు ముడుమాల ఓబుల్ రెడ్డి పట్టణ ఉపాధ్యక్షులు యువరాజ్ సహాయ కార్యదర్శి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామిక వాదులపైసీఐ కక్ష సాధింపు మానుకోవాలి

**పీలేరు సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** పీలేరులో సిపిఐ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించబడింది. సిపిఐ పీలేరూ నియోజకవర్గ కార్యదర్శి వెంకటేష్, ఏంర్పీస్, టీడీపీ మాజీ ఎంపీటీసీ, ఎస్సీ, ఎస్టీ సెల్ అధ్యక్షులు నాగరాజు తదితరులు పాలుగోన్నారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు మాట్లాడుతూ.. కలిగిస్తున్నారన్నారు. మే 11న పట్టిన దొంగ రేషన్ బియ్యాల వ్యవహారంపై విచారణ జరపాలని అన్నారు. నాయకులు శాంతి భద్రతను కాపాడుతూ కక్ష సాధింపు ధోరణి మానుకోవాలన్నారు. రాష్ట్ర డిజిపీకి ఫిర్యాదు చేస్తామని తెలిపారు.



## తిరుచానూరు విజయ గణపతి ఆలయంలో ప్రధానమంత్రి పుట్టిన రోజు ప్రత్యేక పూజలు

**-పాల్గొన్న బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జల్లి మధుసూదన్**




**తిరుపతి జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి** తిరుచానూరు పంచాయతీ పరిధిలోని ఫ్లై ఓవర్ వద్ద ఉన్న స్ప్రింగ్ హోటల్ ప్రక్క వీధి నేతాజీ నగర్ లో వెలసిన ఉన్న విజయ గణపతి ఆలయంలో బుదవారం భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ పుట్టిన రోజు పురస్కరించుకుని, విజయ గణపతి ఆలయ ధర్మకర్త,బిజెపి మహిళా నాయకురాలు పుష్ప మునిరామ్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జల్లి మధు సూదన్ పాల్గొనగా,అర్చకులు మధు స్వామి ప్రధాని నరేంద్ర మోడీ పేరున అర్చన,పూజాది కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జల్లి మధు సూదన్ ను అర్చకులు సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ వరుసగా మూడు పర్యాయాలు ప్రధాన మంత్రి గా ఎన్నికై జన హృదయ నేతగా ,భారతమాత ముద్దుబిడ్డగా,ప్రపంచ దేశాల అభిమాన నాయకుడిగా నిలిచిన నరేంద్ర మోడీ గారు ఆయురారోగ్యాలతో ,దృడ సంకల్పంతో భారత ప్రజలకోసం, అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న మరింత శక్తిని ప్రసాదించాలని, తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని, విజయ గణపతి స్వామి వారినీ కోరుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు విజయ కుమార్, వెంకటేశ్, పుష్ప రెడ్డి, మునిరామ్ రెడ్డి ,పొన్న రవి,మణి,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రవేష్ సర్టిఫికెట్స్ పంపిణీ

**విద్యార్థులలో సేవాభావం పెంపొందించడమే లక్ష్యం**

**జిల్లా కార్యదర్శి మడితాటి నరసింహారెడ్డి**



**రాయచోటి సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ నందు ప్రవేశం పొందిన విద్యార్థులు మూడు నెలల శిక్షణ పూర్తి చేసుకున్న సందర్భంగా వారికి ప్రవేష్ సర్టిఫికెట్స్ పంపిణీ చేసినట్లు జిల్లా కార్యదర్శి మడితాటి నరసింహారెడ్డి తెలిపారు. జిల్లాలోని 262 పాఠశాలల్లో నిర్వహిస్తున్న స్కౌట్స్ గైడ్స్ యూనిట్లలో దాదాపు 2,500 మంది విద్యార్థులకు ఈ సర్టిఫికెట్లు ప్రధానం చేసినట్లు చెప్పారు. వీరికి మరొక ఆరు నెలల శిక్షణ అనంతరం మార్చిలో ప్రథమ సోపాన్ పరీక్ష నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్కౌట్ మాస్టర్లు మహమ్మద్ ఇలియాస్, చంద్రశేఖర్ , గైడ్ కెప్టెన్లు సుజాత, రాజేశ్వరి, డైట్ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ను కలిసిన డైరెక్టర్ అంకేం సురేష్ ,ఇందిరా ప్రియదర్శిని



**జి.కొండూరు:(సెప్టెంబర్ 17,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):**ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజవర్గం జి.కొండూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మైలవరం నియోజకవర్గ తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి అంకెం సురేష్, వారి సతీమణి విజయవాడ పార్లమెంటు తెలుగు మహిళ కార్యదర్శి, ఇరిగేషన్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకేం ఇందిరా ప్రియదర్శిని, మంగళవారం ఇరిగేషన్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ కార్యాలయంలో చైర్మన్ వేగుళ్ళ లీలా కృష్ణ ని,విజయవాడ పార్లమెంటు తెలుగు మహిళ కార్యదర్శి, ఇరిగేషన్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా ఇటీవల నియమితులైన అంకెం ఇందిరా ప్రియదర్శిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం ఇచ్చి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం జరిగిన ప్రమాణ స్వీకార, భవిష్యత్తు కార్యాచరణ సమావేశంలో ఐడిసి డైరెక్టర్ ఇందిరా ప్రియదర్శిని పాల్గొని వారి సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది.

## అన్నమయ్య జిల్లాలో 10 ఎర్రచందనం దుంగలు స్వాధీనం ఇద్దరు స్మగ్లర్లు అరెస్టు




**అన్నమయ్య జిల్లా సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** అన్నమయ్య జిల్లా కోడూరు పరిధి కేవీ బావి అటవీ ప్రాంతంలో టాస్క్ ఫోర్స్ పోలీసులు కూంబింగ్ నిర్వహించి 10 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా తమిళనాడుకు చెందిన ఇద్దరు స్మగ్లర్లను అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు పర్యవేక్షణలో, ఎస్పీ పీ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో, డీఎస్పీ ఎండీ షరీఫ్ మార్గనిర్దేశకత్వంలో బృందం బుధవారం తెల్లవారుజామున కూంబింగ్ చేపట్టింది. నొక్కోడి గుండం వద్ద స్మగ్లర్లు దుంగలను మోసుకెళుతుండగా గుర్తించి వారిని వెంబడించి పట్టుకున్నారు. అరెస్టయిన వారిని దుంగలతో సహా తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోగిరెడ్డి గోపాల్ రెడ్డి గారి తల్లి పెంచలమ్మ గారి పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొన్న కాకాణి.





**సెప్టెంబర్ 17 నెల్లూరు జిల్లా ప్రతినిధి ( ప్రజా జ్యోతి )** సర్వేపల్లి నియోజకవర్గం, పొదలకూరు మండలం, మహమ్మదాపురం గ్రామంలో పర్యటించిన మాజీ మంత్రివర్యులు మరియు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా కాకాణి గోవర్ధన్ రెడ్డి గారు. గ్రామాల్లో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులు, ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు, యూరియా అందక, గిట్టుబాటు ధర లేక రైతులకు ఎదురవుతున్న గడ్డు పరిస్థితులు, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ, తదితర అంశాలపై విస్తృతంగా చర్చించిన కాకాణి. గ్రామాల్లో ప్రజలు అనేక రకాల సమస్యలతో సతమతమవుతున్నారు. చంద్రబాబు సూపర్ సిక్స్ లో భాగంగా తాను ఇచ్చిన హామీలను కొన్నింటిని అసలు అమలు చేయకుండానే, మరికొన్నింటిని అరకొరగా అమలు చేస్తూ, సూపర్ సిక్స్ సూపర్ హిట్ అంటూ సభలు, సమావేశాలు నిర్వహించడం హాస్యాస్పదం. చంద్రబాబు మాటల ముఖ్యమంత్రి కానీ, చేతల ముఖ్యమంత్రి కాదని రుజువు చేసుకున్నాడు. వరి పండించిన రైతులు గిట్టుబాటు ధర లేక నెల్లూరు జిల్లాలో తీవ్రంగా నష్టపోతున్నారు. ధాన్యం రేట్లు రోజురోజుకి దిగజారి పోతున్నా, రైతుకు కనీస మద్దతు ధర కల్పించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైంది. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి గారి హయాంలో ఉల్లి ధర క్వింటాలు రూ??3500/-లు ఉంటే, నేడు క్వింటాలు ధర 600/- రూపాయలకు దిగజారడం దౌర్భాగ్యం. రైతులు యూరియా అందక నానా అవస్థలు పడుతుంటే, చంద్రబాబు పూటకో మాట మాట్లాడుతూ, కాలక్షేపం చేస్తున్నాడు. జగన్మోహన్ రెడ్డి గారు 17 మెడికల్ కాలేజీలను మంజూరు చేయించి, నిర్మిస్తే, చంద్రబాబు ప్రైవేట్ పరం చేయడం ఆంధ్ర రాష్ట్ర ప్రజలను తీవ్రంగా కలచి వేస్తుంది. చంద్రబాబు తన అనుకూల పత్రికల్లో ఎన్ని రకాల విష ప్రచారాలు చేసినా, పేద విద్యార్థులు వైద్య విద్యను అభ్యసించే అవకాశం లేకుండా, వాళ్ళ ఆశలపై నీళ్లు చల్లాడు. అనుభవజ్ఞుడు అని చెప్పుకునే చంద్రబాబు పాలనలో ఆంధ్ర రాష్ట్రం అధోగతి పాలైంది. చంద్రబాబు లక్షల కోట్లు అప్పు తెచ్చి అప్పుల ఆంధ్ర ప్రదేశ్ గా రాష్ట్రాన్ని మార్చేశాడు. చంద్రబాబు పాలన ప్రచార ఆర్భాటంలో "మిన్న" కార్యరూపంలో "సున్న" అన్నట్లు తయారైంది. కూటమిపాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ప్రతిపక్షంలో ఉన్నా, జగన్మోహన్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, అన్ని విధాలా అండగా నిలుస్తాం.

# చమర్తి నీ సన్మానించిన ఎంజీపురం గ్రామస్తులు

నీటి సమస్యను పరిష్కరించిన రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి
ప్రజలకు సేవ చేయడమే నా కర్తవ్యం
గజమాలతో కృతజ్ఞతలు తెలియజేసిన గ్రామస్తులు



**రాజంపేట, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** తమ గ్రామంలో ఎప్పటి నుంచో ఉన్న నీటి సమస్యకు పరిష్కారం చూపుతూ, తమ సమస్యను పరిష్కరించిన రాజంపేట టిడిపి ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్మోహన్ రాజు గారిని ఎంజీపురం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ నీటి సమస్యను పరిష్కరించాలని, ప్రస్తుతం గ్రామంలో నీటి సమస్య లేకుండా చేయడంలో చమర్తి జగన్మోహన్ రాజు గారు గ్రామంలో తమకు మద్దతుగా నిలిచారని, ఆయన ఆధ్వర్యంలో తాము పని చేస్తామని, అలాగే గ్రామస్తుల తరఫున ఆయనకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని వారు తెలిపారు. ఈ సందర్భంగా రాజంపేట టీడీపీ ఇంచార్జ్ చమర్తి మాట్లాడుతూ గ్రామాలలో ఎటువంటి సమస్యలున్నా పరిష్కరించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని, ప్రతి గ్రామం అభివృద్ధి దిశగా పయనించాలన్నదే తన ఉద్దేశమని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు జంగం శెట్టి సుబ్బయ్య, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్ కుమార్ సర్పంచ్ బూశెట్టి వెంకటసుబ్బయ్య, గ్రామ టిడిపి అధ్యక్షుడు ముమ్మిడిశెట్టి రమేష్ నీటి సంఘం అధ్యక్షులు బూసెట్టి వెంకటసుబ్బయ్య, కో కన్వీనర్ కోటకొండ కృష్ణయ్య, బూత్ కన్వీనర్లు, వెంకటసుబ్బయ్య నాగ సుబ్బారెడ్డి, సంఘ రాజు వెంకట సుబ్బరాజు, పసుపులేటి శ్రీనివాసులు పలువురు టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఎంబీఏ విద్యార్థుల ఓరియంటేషన్ కార్యక్రమం







**రాయచోటి సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** అన్నమయ్య జిల్లా రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం నాడు మొదటి సంవత్సరం ఎంబీఏ విద్యార్థుల కోసం "స్వాగత్25" ఓరియంటేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా రాయచోటి పట్టణ ప్రముఖ వ్యాపారవేత్త, కన్యకా పరమేశ్వరి దేవాలయ చైర్మన్ శ్రీ పబ్బిశెట్టి సురేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో యువజన శాతం అత్యధికమని, క్రమశిక్షణతో పాటు అంకితభావంతో ముందుకు సాగితే లక్ష్యాలను చేరుకోవచ్చని పేర్కొన్నారు. తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా ఉన్నత స్థానాలకు చేరి, మేనేజ్మెంట్ రంగంలో లభ్యమయ్యే అధిక వేతన ఉద్యోగాలను వినియోగించుకోవాలని సూచించారు.డిజిటల్ రంగం కీలకపాత్ర పోషిస్తోందని, ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని ఉపయోగించి పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. కమ్యూనికేషన్ నైపుణ్యాలు, పోటీ తత్వాన్ని ఎదుర్కోవడం, సీనియర్ల అనుభవాన్ని నేర్చుకోవడం ద్వారా విజయం సాధించవచ్చని వివరించారు.శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ హీరా రాజ్‌పుత్ మాట్లాడుతూ విద్యార్థుల 100 శాతం ఉద్యోగ అవకాశాల కోసం కావలసిన మౌలిక వసతులు కళాశాలలో కల్పించామని, సెమినార్లు, వెబినార్లు, కమ్యూనికేషన్ స్కిల్స్ శిక్షణల ద్వారా పరిశ్రమలకు తగిన విధంగాతీర్చిదిద్దుతున్నామని తెలిపారు.అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మేనేజ్మెంట్ రంగం ఉత్పాదకత పెంపుదలలో కీలకమని, భారత్ పెట్టుబడుల స్వర్గధామంగా మారిందని, ఈ కామర్స్, అకౌంటెన్సీ, బ్యాంకింగ్, మార్కెటింగ్ రంగాలలో విస్తృత అవకాశాలు ఉన్నాయని వివరించారు .మేనేజ్మెంట్ విభాగాధిపతి డాక్టర్ ఇంతియాజ్ మాట్లాడుతూ కళాశాలలో డిజిటల్ లైబ్రరీతో పాటు అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉన్నారని, కమ్యూనికేషన్, అర్థమెటిక్, రీజనింగ్ అంశాలపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు.ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం అతిథిని సన్మానించి జ్ఞాపికను బహుకరించింది . ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ. బాలాజీ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి. వెంకటరమణ, రోటరీ క్లబ్ సభ్యుడు అష్రఫ్, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లిదిన్నెపాడు వైఎస్ఆర్ సిపి నాయకుడు గజేంద్రా రెడ్డి తండ్రి మృతికి నివాళులు అర్పించిన

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి




**లక్కిరెడ్డిపల్లి సెప్టెంబర్ 17 ( ప్రజా జ్యోతి)** లక్కిరెడ్డిపల్లె మండలం దిన్నెపాడు గ్రామ వైఎస్ఆర్ సిపి నాయకుడు గజేంద్రా రెడ్డి తండ్రి శివప్రతాప్ రెడ్డి (65) అనారోగ్యంతో బుధవారం సాయంత్రం మృతి చెందారు.సమాచారం తెలుసుకున్న మాజీ ఎంఎల్ఏ లు శ్రీకాంత్ రెడ్డి, మోహన్ రెడ్డి, రమేష్ కుమార్ రెడ్డి లు పర్వతరెడ్డిగారిపల్లెలో శివ ప్రతాప్ రెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అతని మృతిపట్ల సంతాపం తెలిపి, గజేంద్రా రెడ్డిని,వారి కుటుంభ సభ్యులను పరామర్శించారు. వైస్ ఎంపిపి సమరసింహా రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి,వైఎస్ఆర్ సీపీ నాయకులుప్రసాద్ రెడ్డి, నరసరాజు, కాలాడి వినయ్ కుమార్ రెడ్డి తదితరులు నివాళులర్పించారు.

## తడిసి ముద్దైన పాఠశాల గది ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులు



**బి. కొత్తకోట సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** అన్నమయ్య జిల్లా బి.కొత్తకోట మండలం సొరుపొరుపల్లి పంచాయతీ లోని కొత్తవుడియం చిన్న పల్లె ఆ చిన్న పల్లెటూరులో ఒక ప్రాధికమిక పాఠశాల అందులో 14 మంది విద్యార్థులు చవుకునుచున్నారు. ఆ పాఠశాలలో 14 మంది పిల్లలకు ఒక ఉపాధ్యాయుని నియమించింది ప్రభుత్వం. కొత్తవుడియం శెట్టి పల్లి పాఠశాలలో మంగళవారం రాత్రి బుధవారం తెల్లవారుజామున కురిషిన వర్షానికి స్కూలు అంత తడిసి పై కప్పు , గోడలు అంత లీక్ ఐ కారడం వల్ల పిల్లలు అంత చాలా ఇబ్బంది పడుచున్నారు పాఠశాలలో పిల్లలు చీపురు , బట్టలతో క్లిన్ చేయడం పిల్లల తల్లిదండ్రులు, ప్రజల మనసును కలచివేసింది .పాఠశాల లోపల అంత తడిసిపోవడం తో పిల్లలు బయట నిలబడి పోవాల్సిన పరిస్థి ఏర్పాడ్డాది. పాఠశాల తడచడం వల్ల మధ్యాహ్న భోజనం వంట వండే వారింటిలో కూర్చొని భోజనం చేయవలసిన పరిస్థి ఏర్పడ్డాది అంటే పాఠశాల పరిస్థి అర్థం చేసుకోవచ్చు. పాఠశాల తరగతి గది పెచ్చులూడం పిల్లల పై పడుతాయోమో అని బయపడుచున్న పిల్లల తల్లిదండ్రులు.గత ప్రభుత్వం నాడు-నేడు క్రింద స్కూల్ ళ్లు అభివృద్ధి చేసాం అని చెప్పుకున్న పాలకుల మాటలకు కొత్తవుడియం శెట్టి పాఠశాల నిదర్శనం కాబోలు..ఇప్పటి కూటమి ప్రభుత్వం అయిన ఇలాంటి మారుమూల గ్రామాల పాఠశాలఅభివృద్ధికి తోడ్పాటును ఇస్తుందోలేదో వేచి చూడాలి..

## చిట్వేల్ తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్



**చిట్వేల్, సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** అన్నమయ్య జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ చిట్వేలు మండల తహసిల్దార్ కార్యాలయాన్ని బుధవారం ఉదయం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ మండల తహసిల్దార్, ఎంపీడీవో, వ్యవసాయ అధికారి, ఉద్యాన శాఖాధికారి, వీఆర్వోలు, సర్వేయర్లు, పంచాయతీ సెక్రటరీలతో రీ సర్వే, ఈ-పంట, స్వామిత్వ తదితర అంశాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించి పలు సూచనలు చేశారు.

## రెడ్డికొట్టాల పాఠశాల హెచ్ఎం రాధిక సేవలకు గ్రామ గౌరవం





**బద్వేల్ సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి న్యూస్)** కడప జిల్లా కాశినాయనమండలంలోని రెడ్డి కొట్టాల ఎస్టీకాలనీ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం రాధికను రెడ్డి కొట్టాల సర్పంచ్ మూల గురమ్మ, ఆమె కుమారుడు తిరుపతి బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ ఏడాది జూన్లో రాధిక రెడ్డి కొట్టాలలోని ఎస్టీ కాలనీ ప్రాథమిక పాఠశాలకు బదిలీపై వచ్చారు. నాటినుండి పేద విద్యార్థుల చదువు కోసం తన వంతు కృషి చేస్తున్నారు. ఈ క్రమంలో ఆగస్టు 15న జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ నుండి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ప్రతిభా పురస్కారం పొందారు. అలాగే సెప్టెంబర్ 5న జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని బుధవారం రాధికను సర్పంచ్ మూల గురమ్మ, ఆమె కుమారుడు తిరుపతి శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించి ఆమె సేవలను కొనియాడారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్పీహెచ్ఎస్ రెడ్డి కొట్టాల హెచ్ఎం వాకా చంద్రశేఖర్ మాట్లాడుతూ స్వల్ప కాలంలోనే రాధిక రెడ్డికొట్టాల ఎస్టీ కాలనీవిద్యార్థులకు చక్కగా బోధన చేస్తూ మంచి పేరు తెచ్చుకున్నారని ప్రశంసించారు. తనను సన్మానించిన సర్పంచ్ కు, సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయులకు రాధిక ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఖదీర్ బాష, దేవరాజు, స్థానికులు కొండయ్య, బాలకృష్ణ, సిద్దయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


## మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి

జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్



**బాపట్ల సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐపీఎస్ విద్యార్థులు, యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల్లో పోలీసులు, ఈగలు బృందాలు మత్తుపదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గంజాయి వంటి మత్తుపదార్థాలు మెదడు, ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపి భవిష్యత్తు నాశనం చేస్తాయని ఎస్పీ హెచ్చరించారు. వాటి విక్రయం, వినియోగం నేరమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. మత్తుకు బానిసలైనవారికి చికిత్స, కౌన్సిలింగ్ కోసం చిన్నగంజాం డి-అడిక్షన్ సెంటర్‌లో సదుపాయం కల్పిస్తున్నట్టు తెలిపారు. గంజాయి లేదా ఇతర మత్తుపదార్థాలపై సమాచారం 1972, 112 నంబర్లకు ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎస్పీ హామీ ఇచ్చారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ


లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే వసంత!

**జి.కొండూరు:(సెప్టెంబర్ 17,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజవర్గం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ బుధవారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మైలవరం నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఇప్పటివరకు కూటమి ప్రభుత్వ హయాంలో 1100 మందికి పైగా రూ.9 కోట్లకు పైగా ఆర్థిక సహాయం మంజూరైనట్లు ఎమ్మెల్యే వసంత తెలిపారు.అలాగే సీఎంఆర్ఎఫ్ నుంచి రియంబర్స్మెంట్ కింద నలుగురికి రూ.14,45,888లు, ఎల్.ఓ.సి ఒకరికి రూ.10లక్షలు మొత్తం రూ.24,45,888లు మంజూరయ్యయన్నారు.అలాగే అనారోగ్యంతో బాధపడుతూ ఆపదలో ఉన్న పేదలకు సీఎంఆర్ఎఫ్ ఆసరాగా నిలుస్తోందని పేర్కొన్నారు.చెక్కులను, సీఎం చంద్రబాబు సందేశ పత్రాలను అందచేసిన అనంతరం లబ్ధిదారులతో మాట్లాడుతూ వారి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. వారి ఆరోగ్యం కుదుట పడి ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల రామ్మోహన్ రావు(గాంధీ), తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు




**రాయచోటి సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలోని కొత్తపేట బాలికల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల నందు బుధవారం దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా రాయచోటి బిజెపి శాఖ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచిపెట్టారు. సందర్భంగా కార్యక్రమాలను ఇప్పటికే నిర్వహించామన్నారు ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు శివ గంగి రెడ్డి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఎన్నో దేశాలు ఉన్నప్పటికీ నరేంద్ర మోడీ నాయకత్వంలో పటిష్టంగా అత్యంత శక్తివంతంగా తయారైంది అన్నారు ఎన్నో దేశాలు భారత దేశ మైత్రి కోసం అన్నారు. ఈ సందర్భంగా భాజపా రాష్ట్ర మాజీ సభ్యులు, జిల్లా అధికార ప్రతినిధి, డాక్టర్ పాలగిరి శ్రీనివాస్ రాజు మాట్లా మాట్లాడుతూ దేశ గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ప్రపంచ దేశాలతో పోటీపడి భారతదేశ ఆర్థిక వ్యవస్థను మూడో స్థానంలో నిలపడం ఆయన యొక్క దేశాభివృద్ధిలో సంక్షేమ పథకాలు ఆర్థిక వ్యవస్థ జిఎస్టి వసూళు దృఢ సంకల్ప నిర్ణయాలు భారతదేశం యొక్క ఆర్థిక స్థితిగతులు మార్చి ప్రపంచం లో ఏ దేశానికి వెళ్లిన తమదైన ముద్ర వేస్తూ గొప్ప గుర్తింపు తెచ్చుకున్న నేతగా ప్రపంచంలోని అత్యంత ఆదరణ కలిగిన ప్రజానాయకుడు అని తెలియజేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్ గజపతిరాజు మాట్లాడుతూ భారతదేశ జనహృదయనేత ప్రియనేత ప్రధాని నరేంద్ర మోడీ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు పక్షం రోజులు నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా స్వచ్ఛ కార్యక్రమం మెడికల్ క్యాంపులు బ్లడ్ క్యాంప్ ఉంటే కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు భారత దేశ గౌరవ ప్రధానమంత్రి ప్రపంచ దేశాల్లో తమదైన ముద్ర వేస్తూ భారతదేశ ప్రజలలో సుస్థిర స్థానం సంపాదించుకున్న గొప్ప నాయకుడిని తెలిపారు చుట్టుపక్కల దేశాల పరిస్థితి ఆందోళనలు కరంగా ఉండడంతో భారతదేశంలో స్థిర ఆర్థిక వ్యవస్థను తీసుకొచ్చిన ఘనత నరేంద్ర మోడీకి దక్కుతుంది అని తెలిపారు. రాయచోటి అసెంబ్లీ కో కన్వీనర్ నిర్మల్ కుమార్, ఓబీసీ జిల్లా మోర్చా అధ్యక్షుడు రేపన శివప్రసాద్, పట్టణ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, బిజెపి నాయకులు వెంకటరామరాజు, మస్తాన్ బిజెపి కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మను ఆదర్శంగా తీసుకుని చేతి, కుల వృత్తుల నాణ్యతను పెంచుకోవాలి





డిఆర్ఓ మధుసూదన్ రావు

**రాయచోటి, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** రకరకాల వృత్తులకు ఆద్యుడైన దైవిక వాస్తుశిల్పి విశ్వకర్మను ఆదర్శంగా తీసుకుని చేతి, కుల వృత్తుల వారు తమలో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని డిఆర్ఓ మధుసూదన్ రావు తెలిపారు. బుధవారం రాయచోటి కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ హాల్ నందు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దైవిక వాస్తుశిల్పి విశ్వకర్మ జయంతిని నిర్వహించారు. ఈ వేడుకలకు డిఆర్ఓ మధుసూదన్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ. విశ్వకర్మ ప్రోగ్రాంను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము స్టేట్ ప్రోగ్రామ్ గా ప్రతి ఒక్క జిల్లాలో ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. హిందూ పురాణాల ప్రకారం విశ్వకర్మ స్వయంభుగా, ప్రపంచ సృష్టికర్తగా పరిగణించబడ్డాడని చెప్పారు. కృష్ణుడు పరిపాలించిన పవిత్రమైన ద్వారక నగరాన్ని, పాండవుల కోసం ఇంద్రప్రస్థ రాజభవనాన్ని నిర్మించడంతోపాటు దేవతలకు అనేక అద్భుతమైన ఆయుధాలను తయారుచేశాడని ప్రతీతి. విశ్వకర్మను దివ్య వడ్రంగి అని కూడా భావిస్తుంటారన్నారు. కర్మాగారాలు, పారిశ్రామిక ప్రాంతాలలో ఇంజనీరింగ్, ఆర్కిటెక్చరల్ వాళ్ళు మాత్రమే కాకుండా వడ్రంగులు, చేతివృత్తుల వారు, హస్తకళాకారులు, మెకానిక్స్, స్మిత్‌లు, వెల్డర్లు, పారిశ్రామిక కార్మికులు, ఫ్యాక్టరీ కార్మికులు మొదలైన వారు ఆయనను భగవంతుడిగా భావిస్తుంటారని, కార్మికులు విశ్వకర్మను కొలిచి తమ పరికరాలను, పనిముట్లను పూజిస్తారని, అలాగే రైతులు తమ నాగళ్ళు, ఇతర వ్యవసాయ పనిముట్లను పూజిస్తారని డిఆర్ఓ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి సురేష్ , కలెక్టరేట్ ఏవో నాగభూషణం, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్ లు, సిబ్బంది వివిధ చేతి కుల వృత్తుల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్వస్థ నారీ - స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముప్పిడి




**తాళ్లపూడి, సెప్టెంబర్17, ప్రజాజ్యోతి న్యూస్** ప్రక్కిలంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం "స్వస్థ నారీ స్వశక్త్ పరివార్" కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ కా ర్య క్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వ రరావు హాజరయ్యారు. ఈ సం దర్భంగా ఆయనమాట్లాడుతూ ప్రజల ఆరోగ్యంపై వైద్య సిబ్బం దంతా సమన్వయంతో పని చేయాలని అన్నారు. టీబీ కేసులకు ఫుట్ బాస్కెట్ లు అందించారు. ఈ సందర్భంగా కుటుంబ నియంత్రణ, మాత- శిశు సంరక్ష ణ, టీకాలు, కాన్స ర్, ఎన్సీడీ ులు, సికిల్ సెల్ అనీమియా, రక్తపోటు, మధు మేహం, టీబీ నివారణ, అవ యవదానం, రక్తదానం వంటి అంశాలపై ప్రజలకు అవగాహ న కల్పించారు. అన్నదేవపేట గ్రామంలో ఏర్పాటు చేసిన స్వస్థనారి స్వశక్త్ పరివార్ లో ముఖ్య అతిథి గా టిడిపి యు వ నాయకులు అల్లూరి. వి క్రమాదిత్య పాల్గొని పలు సూ చనలు చేశారు.ఈ కార్యక్ర మం లో డాక్టర్ హారిక, స్వర్ణలత, న వ్య శ్రీ, నిహారిక, కొటారు. వెంక ట్రావు, సొసైటీ డైరెక్టర్ చెవ్వూ రి బంగారాజు, వెలుగుబంటి బాలకృష్ణ, కూచిపూడి. గణప తి, చెవ్వూరి. రాము, కవల.రా మాంజనేయులు, సిహెచ్ఓ వెంకటేశ్వరరావు , హెచ్.ఎస్. రాయ్, హెచ్ వి బేగం మరియు వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు మరియు ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు

## రోడ్డు నిర్మాణం కొరకు జడ్పీ చైర్మన్ కి వినతిపత్రం సమర్పించిన సొసైటీ అధ్యక్షుడు నామా.కొండబాబు



**తాళ్లపూడి ,సెప్టెంబర్ 17, ప్రజాజ్యోతి న్యూస్** ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ చైర్మన్ గంటా. పద్మశ్రీ ని జంగారెడ్డిగూడెం జడ్పిటిసి పోల్నాటి .బాబ్జి నివాసం లో మ ర్యాద పూర్వకంగా కలవ డం జరిగిందని తాడిపూడి సొసైటీ అధ్యక్షులు నామా. వెంకట సుబ్బారావు (కొండబా బు) తెలిపారు. అనంతరం తాడిపూడి గ్రామ రైతులు పంట పొలాలకు వెళ్లే దారి అద్వానంగా ఉండడంతో రైతులు పడుతున్న ఇబ్బందు లను గూర్చి వివరించి చెప్పడం జరిగిందనిఅలాగేడ్రైనేజీలు మరియు పుంత రోడ్డు నిర్మా ణానికి నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగిందని తెలిపారు

## సీసీ రోడ్డు నిర్మించి వీధి నివాసుల ఇక్కట్లు తీర్చి ఆరోగ్యాలను కాపాడండి...




**ప్రజా జ్యోతి రిపోర్టర్ మధు పామిడి..** పామిడి మండల కేంద్రమైన పామిడి పట్టణంలోని నెహ్రూ నగర్ లోని చివారున గల నూతన ఈద్గా వెనుక భాగంలో ఉండే సిహెచ్ ఐ చర్చి వీధిలో సిసి రోడ్డును డ్రైనేజీ నిర్మించి వీధి నివాసుల ఇక్కట్లను తీర్చి,ఆరోగ్యాలను కాపాడవలసినదిగా ఆ వీధి నివాసకులు బుధవారం ఎంపీడీవో తేజోష్ణకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా నివాసకులు మాట్లాడుతూ వీధి మురికి నీరు తడి పొడి చెత్త చతారంతో దుర్గంధం వెదజల్లుతూ ఉంటుందని, దోమలు ఈగలు కీటకాలు పందులు స్వైర విహారం చేస్తున్నాయని,వాటి వల్ల నిరుపేదలైన కుటుంబాల వీధి నివాసకులు అనారోగ్యాలకు గురి అవుతున్నాయన్నారు. ఇందుకు ఎంపీడీవో తేజష్ణ స్పందించి సీసీ రోడ్డు డ్రైనేజీలు నిర్మిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

## వర్షం పడినప్పుడల్లా చెరువులు తలపిస్తున్న హైస్కూల్ గ్రౌండ్



**వీరబల్లి సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** వీరబల్లి మండలం, అన్నమయ్య జిల్లా వీరబల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు వర్షం పడినపుడల్లా స్కూల్, గ్రౌండ్ మొత్తం నీళ్లతో చెరువులా నిండిపోతుంది, విద్యార్థులకు చాలా ఇబ్బందిగా ఉంది, కావున గ్రౌండ్ ని మట్టితో గుంతలను పూడ్చి లెవెల్ చేయవలెను, విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సిమెంట్ రోడ్డుని నిర్మిచవలెను అని మండల బీసీ టిడిపి నాయకుడు తుమ్మల రమేష్ బాబు, ఎంపీడీవో కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

## తైక్వాండోలో కృష్ణవేణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థుల ప్రతిభ



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** మండల పరిధిలోని కృష్ణవేణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు చదువుతున్న విద్యార్థులు ఈనెల 12 నుంచి 14 వరకు హైదరాబాద్ నగరం జిఎంసి బాలయోగి ఇండోర్ స్టేడియం నందు నిర్వహించిన "1స్ట్" ఏషియన్ ఓపెన్ ఇంటర్నేషనల్ తైక్వాండో ఛాంపియన్షిప్ నందు పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి పలు పతకాలు సాధించారు. 18 కేజీల విభాగంలో తలారి సత్య బ్రూస్ లీ గోల్డ్ మెడల్, 21 కేజీల విభాగంలో హెచ్. నవనీత్ బ్రాంజ్ మెడల్, 25 కేజీల విభాగంలో తిరుపతి అభిరామ్ బ్రాంజ్ మెడల్, 24 కేజీల విభాగంలో నేనావత్ కీర్తి వన్నె శ్రీ బ్రాంజ్ మెడల్ సాధించింది. ఈ సందర్భంగా కరస్పాండెంట్ అనురాధ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు, చదువుతోపాటు గేమ్స్, స్పోర్ట్స్ ముఖ్యమని అవి విద్యార్థులకు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. తైక్వాండో క్రీడలో ప్రతిభ కనబరిచిన చిన్నారులను కరస్పాండెంట్ అనురాధ రెడ్డి, ఇంచార్జ్ శశికళ, పీఈటి రమణ మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## వర్షం పడినప్పుడల్లా చెరువులు తలపిస్తున్న హైస్కూల్ గ్రౌండ్

**వీరబల్లి సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** వీరబల్లి మండలం, అన్నమయ్య జిల్లా వీరబల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు వర్షం పడినపుడల్లా స్కూల్, గ్రౌండ్ మొత్తం నీళ్లతో చెరువులా నిండిపోతుంది, విద్యార్థులకు చాలా ఇబ్బందిగా ఉంది, కావున గ్రౌండ్ ని మట్టితో గుంతలను పూడ్చి లెవెల్ చేయవలెను, విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సిమెంట్ రోడ్డుని నిర్మిచవలెను అని మండల బీసీ టిడిపి నాయకుడు తుమ్మల రమేష్ బాబు, ఎంపీడీవో కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.



# ఆరోగ్యశ్రీని అనారోగ్యశ్రీగా మార్చిన కూటమి ప్రభుత్వం

**రాష్ట్ర ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం**

**ఆడుతున్న కూటమి ప్రభుత్వం**

**ప్రొద్దుటూరు కాంగ్రెస్ ఇంచార్జ్ ఎస్. ఇర్ఫాన్**




**ప్రొద్దుటూరు సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** పేద ప్రజల ఆరోగ్యాన్ని గాలికి వదిలేస్తున్న కూటమి ప్రభుత్వం.ప్రైవేట్ ఆసుపత్రులలో లు కూడా చూడటం లేదు.2,500 కోట్ల రూపాయల మేర ఆరోగ్యశ్రీ బకాయిలు పెండింగ్‌లో.నాడు వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకం. మీనేడు కూటమి ప్రభుత్వం ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేయాలని చూస్తోంది. సంవత్సరానికి సగటున 2,500 3,000 కోట్ల రూపాయలు అవసరం.ఆరోగ్యశ్రీని ప్రైవేటీకరణ చేసే యోచనలో కూటమి ప్రభుత్వం.ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ప్రతి కుటుంబానికి రూ.3,000 ప్రీమియం చెల్లించే ఆలోచన విరమించుకోవాలి. తిరిగి యధావిధిగా ఆరోగ్యశ్రీని ప్రవేశపెట్టాలి అని డిమాండ్. ఆరోగ్యశ్రీ ద్వారా నేరుగా 2,500 కోట్లు చెల్లించేదయితే ఇన్సూరెన్స్ ద్వారా అయ్యే ఖర్చు 4,800 కోట్లు.రాష్ట్రంలో 1 కోటి 60 లక్షల కుటుంబాలు మొత్తం ప్రీమియంకు అయ్యే ఖర్చు దాదాపు రూ.4,800 కోట్లు, ఇందులో ఆంతర్యమేమిటి? ప్రభుత్వం నేరుగా చెల్లిస్తేనే ప్రభుత్వానికి భారం తగ్గుతుంది. ఏడాదికి 2,500 కోట్లు చెల్లించలేని ప్రభుత్వం 4,800 కోట్ల రూపాయలు ఇన్సూరెన్స్ కంపెనీలకు కట్టబెట్టే యోచనలో ఉన్న ఆంతర్యమేమిటి? ఆసుపత్రులకు పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి. రాష్ట్ర వ్యాప్తంగా విషజ్వరాలు ప్రభలుతున్నాయి, కానీ ఆరోగ్యశ్రీ తాత్కాలికంగా నిలిఓ వేయడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.పేదవారు వైద్యానికి దూరం కాకూడదు పేదరికం చికిత్సకు అడ్డు కాకూడదు.

# అటువైపు వెళ్ళాలంటే భయపడుతున్న గ్రామస్తులు

**సుండుపల్లి సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** – వర్షం వస్తే అటువైపు వెళ్లాలంటే ప్రజలు భయపడుతున్నారు – ఈ వంకకు బ్రిడ్జి సాంక్షన్ అయిన సంవత్సరాలు అయింది – వంకను రెండు రోజులు క్రితం తవ్వించి తర్వాత దాన్ని పట్టించుకోవడం వదిలేశారు – నాయనవారిపల్లెలో 60ఇల్లులు ఉన్నాయి అటువైపు పశువులు మేపడానికి వెళ్లాలన్న ఇబ్బందిగా ఉంది అన్నమయ్య జిల్లా టి సుండుపల్లి మండలం మడితాడు గ్రామం, నాయుని వారి పల్లి వంకకు, రెండు సంవత్సరాల క్రితమే బ్రిడ్జ్ శాంక్షన్ అయింది మేము ఈ వంకకు బ్రిడ్జ్ వేయిస్తాము బిల్ చేయడానికి కూడా సమయం తక్కువ ఉన్నది కాబట్టి మేము దీనిని త్వరగా పూర్తి చేస్తామని చెప్పి కొందరు నాయకులు జెసిబి తో రెండు రోజులు వంకను తవ్విచ్చి తరువాత దానిని పట్టించుకోకుండా వెళ్లిపోయారు ఊరి ప్రజలు వెళ్లి మాకు వర్షం వస్తే ఆ వంక దాటడానికి చాలా కష్టంగా ఉందని మీరు ఆ పనిని పూర్తిచేయాలని ఆ నాయకులను అడగగా వారు వారం రోజుల్లో చేస్తాము రెండు రోజుల్లో వస్తాము అని చెప్పి తరువాత మేము ఆ వంక చేయట్లేదు అని చేతులెత్తేశారు ఇప్పుడు అధిక వర్షాల కారణంగా వంకనుండి ఎక్కువగా వాగు సాగుతున్నది నాయునివారిపల్లెలో దాదాపు 60 ఇల్లు ఉన్నాయి 60 ఇళ్ల ప్రజలు గోవులను మరియు సన్న జీవాలను(గొర్రెలు, మేకలు ) మేపుకు రావడానికి మరియు వారి యొక్క పొలాల్లోకి వెళ్ళడానికి కచ్చితంగా ఆ వంక దాటుకుని వెళ్ళాలి అధిక వర్షాలు వచ్చినప్పుడల్లా ఆ వాగు దాటలేకపోతున్నామని ఎంత చెప్పినా ఏ నాయకులు గానీ అధికారులు గానీ పట్టించుకోవటం లేదని వాపోతున్నారు.



# పార్టీ కోసం పని చేయడానికి పదవులు అక్కరలేదు





**కష్టపడి పని చేస్తే పార్టీ కచ్చితంగా గుర్తిస్తుంది**

**స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర డైరెక్టర్ భవాని రవికుమార్**

**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** మెగాస్టార్ కుటుంబాన్ని నమ్ముకుని కొన్ని సంవత్సరాల నుండి మెగాస్టార్ కుటుంబం కోసం పనిచేస్తున్నటువంటి చిరంజీవి రాష్ట్ర యువత అధ్యక్షుడు స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర డైరెక్టర్ భవాని రవి కుమార్ ని బుధవారం పామిడి మండల జనసేన పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు అనంతరం జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ పార్టీ కోసం మీరు కొన్ని సంవత్సరాల నుంచి పని చేసినందుకు పార్టీ గుర్తింపు ఇచ్చి పదవి అప్పజెప్పినందుకు శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ డైరెక్టర్ భవాని రవికుమార్ మాట్లాడుతూ పార్టీ కోసం నిరంతరం పనిచేస్తే పార్టీ ఖచ్చితంగా పార్టీ ఎవరినైనా గుర్తించడం ఖాయం దానికి ఉదాహరణ నేనే ప్రజారాజ్యంలో పనిచేశాను జనసేన పార్టీ కష్టపడ్డాను ఎంతమంది అడ్డుకున్న ఎవరు ఎగతాళి చేసినా ఎవరికీ తలవంచకుండా పార్టీ కోసం పని చేశాను నాకు పార్టీ పదవి ఇచ్చిందానికి ఇప్పటినుండి ఇంకా బాధ్యత పెరిగినది నేను ఎప్పటికీ మెగాస్టార్ చిరంజీవి కుటుంబ కోసం ప్రాణం ఉన్నంతవరకు పని చేస్తాను మీరు కూడా పార్టీ కోసం పని చేస్తే పదవులతో పనిలేదు ఎందుకంటే కొంతమంది పదవులు ఉంటేనే పనిచేయాలని వారిని పక్కనపెట్టి పార్టీ కోసం పనిచేస్తే త్వరలో అందరికీ న్యాయం జరుగుతుందని భరోసా ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు వడ్డే రాము,కత్రిమల సుబ్బు,లాయర్ సతీష్, లాలు, షేక్షావలి ,వడ్డే రవి, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు

## శ్రీమత్ కన్యకాపరమేశ్వరి దేవి శరన్నవ రాత్ర మహొత్సవాలకు చమర్తిని ముఖ్యఅతిథిగా ఆహ్వానించిన ఆర్యవైశ్య సంఘం

**రాజంపేట సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** రాజంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు గారిని మర్యాదపూర్వకంగా కలసి శ్రీ మత్కన్యాకా పరమేశ్వరి దేవి శరన్నవరాత్ర బ్రహ్మోత్సవాలకు ముఖ్యఅతిథిగా ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేటలో దేవి శరన్నవరాత్రులు ఎంతో వైభవోపేతంగా జరపడం చాలా అభినందనీయం అని, రాజంపేట దసరా ఉత్సవాలకు ప్రత్యేకత ఉందని, అలాగే ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు జరగకుండా అధికారులు సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేయాలని, అలాగే అమ్మవారి కృప ఆశీస్సులు ప్రజలకు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఆర్యవైశ్య సంఘం ఆలయ కమిటీ సభ్యులు గ్రంధి నాగ సత్యనారాయణ, తలిశెట్టి రమేష్, రవికుమార్, పురుషోత్తం, పద్మశ్రీ మనీ, వెంకటేశ్వర్లు, నవీన్, సత్యనారాయణ, చంద్ర, సింగంశెట్టి రవి, పలువురు



తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## మండల అభివృద్ధికి కృషి చేస్తా

**- నూతన పొందూరు ఎంపిడిఓగా భాద్యతలు చేపట్టిన ఎస్ వాసుదేవ రావు**



**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఎస్ వాసుదేవ రావు బుధవారం నాడు భాద్యతలు చేపట్టారు. ఈయన గతంలో మందస జూనియర్ అసిస్టెంట్ గా జాయిన్ అయి ,అనంతరం సోంపేట , గార , శ్రీకాకుళం జిల్లా పరిషత్ లో సీనియర్ అసిస్టెంట్ గా అనంతరం పదోన్నతి పై ఆమదాలవలస ఆర్. డబల్యూ .ఎస్ లో సీనియర్ అసిస్టెంట్ గా , రేగిడి ఆమదాలవలస లో సూపరిండింటెండ్ గా పదోన్నతి పొందారు. వీటితో పాటు జిల్లా పరిషత్ కు బదిలీ పై వచ్చి ఐదు సంవత్సరాలు సేవలందించిన తర్వాత ఆమదాలవలసలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా సేవలు అందించిన తదుపరి పొందూరు మండల ఎంపిడిఓ గా పదోన్నతి పొందారు. జిల్లా పరిషత్ సి.ఈ. ఓ ఉత్తర్వులు మేరకు పదవీ బాధ్యతలు చేపట్టిన వాసుదేవ రావుకు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి వహిస్తానన్నారు. ప్రభుత్వం నుండి అందే సంక్షేమ పథకాలు , అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైన ప్రజలకు అందేలా కృషి చేస్తానన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని సమస్యలు ఏమి ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని కోరారు.

## హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి వ్యతిరేకంగా ధర్నాలు.

**ర్యాలీలు నిర్వహిస్తే ముందుగా పోలీస్ శాఖ అనుమతి పొందాలి.**

**అనంతగిరి ఎస్సై శ్రీనివాసరావు వెల్లడి.**



**అనంతగిరి మండలం. సెప్టెంబర్ 17. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం గుమ్మ కోట.పెద్దకోట పంచాయతీల పరిధి గిరిజనగ్రామాల్లో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం కొరకుఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నవయుగ. ఆదా నీ కంపెనీలకు అనుమతులు మంజూరు చేసి ఉన్న నేపథ్యంలో ప్రాజెక్ట్ నిర్మాణానికి వ్యతిరేకంగా ర్యాలీలు.సభలు. ధర్నాలు నిర్వహించాలి అనుకుంటే ముందస్తు సమాచారం ప్రకారం మూడు రోజులు ముందుగా పోలీస్ శాఖ అనుమతి పొందవలసి ఉంటుందని అనంతగిరి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ డి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో వెల్లడించారు. అనంతగిరి మండల పరిధిలో జరిగే సభలు.ర్యాలీలు.ధర్నాలకు ఇతర మండలాలకు చెందిన నాయకులు గాని. ప్రజలు గాని పాల్గొన రాదు. సభలు. ర్యాలీలు. నిర్వహించే సమయంలో శాంతి భద్రతల సమస్య ఏర్పడితే సంబంధిత నిర్వాహకులే పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుందని ఎస్.ఐ శ్రీనివాసరావు బుధవారం నాడు ప్రజా జ్యోతి కి వివరించారు. ఈ విషయం తప్పనిసరిగా గిరిజన ప్రజలు గమనించాలి.

## ఆర్ఎంపీలు నిర్వహిస్తున్న హాస్పిటల్ ను ఆకస్మికంగా తనకి చేసిన డి ఎం అండ్ హెచ్ ఓ ఈ బి. దేవి

**తనిఖీలతో ఆర్ఎంపీలు క్లినిక్లకు మూత వేసుకొని పరార్**



**గుంతకల్లు సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):**పట్టణంలో స్థానిక భాగ్యనగర్ లో స్వస్తినారి సాశక్తి పరివార్ కార్యక్రమానికి వచ్చి డి ఎం హెచ్ వో ఈ బి. దేవి పట్టణంలోని ఆర్ఎంపి క్లినిక్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ తనిఖీలు పట్టణం లోని బస్టాండ్ దగ్గర రాగం హొటల్ పక్కన ప్రధమ చికిత్స కేంద్రం ఎం ఎం కేర్ ను సీజ్ చేయడం జరిగిందినీ అన్నారు. ఆమె మాట్లాడుతూ ఆర్ఎంపీ లు ఫస్ట్ ఎయిడ్ ఒక్కటే చేయాలని ఇంజక్షన్లు గానీ, స్టెతస్కోప్ గాని,సెల్లింగ్ బాటిల్ గాని,డాక్టర్లని చెప్పుకోకూడ దని ఎంఎం కేర్ ప్రథమ చికిత్స కేంద్రంలో సెలూన్ బాటిల్స్, ఇంజక్షన్లు,స్టెతస్కోపు ఉన్నాయని ఈ ప్రధమ చికిత్స కేంద్రాన్ని సీజ్ చేశామని అన్నారు.అలాగే ధర్మవరం గేట్ వద్దగల పుష్ప ప్రథమ చికిత్స కేంద్రాన్నికి నోటీసులో జారీ చేశామని అన్నారు.మెడికల్ ఆఫీసర్ గంగాధర్ పాల్గొన్నారు.

## అంగీకార్ 2025 ప్రచార పత్రికల ఆవిష్కరణ

**పాలకొల్లు మున్సిపల్ కమిషనర్ విజయ సారథి ఆధ్వర్యంలో పీఎంఈఏ వై 2.0 పథకం ఏడాది పూర్తి.**




**ప్రజాజ్యోతి(జిల్లా స్టాఫ్ రిపోర్టర్) న్యూస్, పాలకొల్లు, సెప్టెంబర్ 17 :** పాలకొల్లు మున్సిపల్ కార్యాలయం మెప్మా కార్యాలయంలో బుధవారం కమీషనర్ ఆధ్వర్యంలో "అంగీకార్" 2025 ప్రచార పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ బి. విజయసారథి మాట్లాడుతూ పీఎం ఏవై 2.0 పథకం ప్రారంభమై ఏడాది పూర్తి కావడంతో పీఎంఈవై ఆవాస్ దివాస్ ను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపార. సెప్టెంబర్ నెల నుండి అక్టోబర్31 వరకు అంగీకార్ కార్యక్రమం జరుగుతుందని. పీఎంఏవై 2.0 పథకం వివరాలను లబ్ధి దారులకు తెలియజేయడం, పీఎంఏవై . 2.0 పథకంలో స్వంత స్థలం కలిగి ఉండి ఇల్లు నిర్ధించుచునే లబ్ధిదారులను కేంద్రం 1.50 లక్షలు, రూ. రాష్ట్ర ప్రభత్వం రూ. లక్ష కలిపి రూ.2.50 లక్షలు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు పీఎం సూర్య ఘర్ ముస్తి మలియోగ ఉచిత విద్యుత పథకం , కేంద్ర ప్రభుత్వం అమలు చేసే ఇతర పథకాలు లబ్ధిదారులకు అందుతుందన్నారు. దీనిపై అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో టీపీవో వీరబ్రహ్మం , సీఎంమ్ రత్నాకర్, ఏఈ డి.రమేష్ సీవోఎస్ సునేత్ర, రాధి, వీరభద్రరావు, సూరిబాబు, లు, మున్సిపల్ సిబ్బంది, హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో విజయవంతంగా జరిగిన స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్

**భాగ్యనగర్ అర్బన్ హెల్త్ కేంద్రంలో వైద్య సేవలు బేస్**

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఈ. బి. దేవి**

**గుంతకల్లు సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):** గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో మహిళలకు సంపూర్ణ వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో బుధవారం ప్రారంభమైన స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా విజయవంతం అయిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఈ.బి .దేవి పేర్కొన్నారు. బుధవారం గుంతకల్ పట్టణంలోనే భాగ్యనగర్ అర్బన్ హెల్త్ కేంద్రంలో జరిగిన స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ఆకస్మికంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఈ.బి .దేవి సందర్శించారు. అక్కడ అందుతున్న వైద్య సేవలను ఆమె స్వయంగా పరిశీలించారు .అనంతరం ఆమె మాట్లాడుతూ భాగ్యనగర్ అర్బన్ హెల్త్ కేంద్రంలో స్థానిక వైద్యులు, వైద్య సిబ్బంది చక్కగా వైద్య సేవలు అందిస్తున్నారని ఆమె ప్రశంసించారు. అనంతరం స్థానిక పిపి యూనిట్ వైద్యులు డాక్టర్ గంగాధర్, డాక్టర్ అరుణ, డాక్టర్ హరిత, వైద్య సిబ్బంది మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి, వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఈ. బి . దేవి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో అక్టోబర్ రెండో తేదీ వరకు జిల్లాలో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. అందువల్ల ఈ అవకాశాన్ని జిల్లా మహిళలు సద్వినియోగం చేసుకొని సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి డాక్టర్ సెల్ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు, కౌన్సిలర్ విద్యా రాణి, టిడిపి నాయకులు శ్రీనివాసులు, జిల్లా వైద్య శాఖ ప్రోగ్రాం అధికారి డాక్టర్ యుగంధర్, హెల్త్ ఎడ్యుకేటర్ వేణుగోపాల్, సూపర్వైజర్ పద్మలత, హెల్త్ అసిస్టెంట్ ఆర్ .పద్మలత, హెల్త్ కార్యదర్శులు,ఆశ కార్యకర్త లు,తదితరులు పాల్గొన్నారు.




# చేతివృత్తులకు ఆద్యుడు విశ్వకర్మ







- విశ్వబ్రాహ్మణులను ప్రభుత్వం ఆదుకోవాలి
- సబ్సిడీ రుణాలు కల్పించి ఆర్థిక భరోసా కల్పించాలి
- ఆలయ కమిటీ చైర్మన్ సింహాద్రి ధనుంజయ రావు
- కంచి కామాక్షి ఆలయంలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** దైవిక వాస్తు శిల్పి విరాట్ విశ్వకర్మ చేతివృత్తులకు ఆద్యుడని ఆలయ కమిటీ చైర్మన్ సింహాద్రి ధనుంజయ రావు అన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు కూటమి ప్రభుత్వం విశ్వకర్మ జయంతి ఉత్సవాలను రాష్ట్ర పండుగగా గుర్తించడంతో పొందూరు మండల కేంద్రంలో కంచి కామాక్షి ఆలయంలో విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కంచి కామాక్షి ఆలయ కమిటీ చైర్మన్ సింహాద్రి ధనుంజయ రావు,అధ్యక్షులు కొండపల్లి సూర్యనారాయణ ,విశ్వబ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆమదాలవలస ఎమ్మెల్యే ,రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ సతీమణి , మండల మాజీ ఎంపీపీ కూన ప్రమీల,టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మీ, స్థానిక సర్పంచ్ రేగిడి లక్ష్మీ ,నాల్గవ ఎంపీటీసీ బాడాన హారిక,మాజీ ఎంపీటీసీ కోరుకొండ సాయికుమార్ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణం వద్ద తరణి అప్పలరాజు ,శారద దంపతులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ సందర్భంగా పలువురు హస్తకళాకారులను ఘనంగా సన్మానించారు. వీరితో పాటు కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులకు విశ్వబ్రాహ్మణ సేవా సంఘం, ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. అనంతరం చైర్మెన్ సింహాద్రి ధనుంజయ రావు అధ్యక్షులు కొండపల్లి సూర్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విశ్వకర్మ జయంతి నీ రాష్ట్ర పండుగగా గుర్తించడం సంతోషకరమన్నారు. 1981 లో విశ్వ బ్రాహ్మణ సేవా సంఘం ఏర్పడిన నాటి నుండి ఎన్నో సంక్షేమ ,ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. విశ్వకర్మ ఆశీస్సులు ప్రజలందరిపైన ఎల్లవేళల ఉండాలన్నారు. కుల ,మత ,ప్రాంతీయ విభేదాలు లేకుండా ప్రతీ ఒక్కరూ జరుపుకునే పండుగ ఇది అని గుర్తు చేశారు. వెనుకబడిన విశ్వబ్రాహ్మణులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు. విశ్వబ్రాహ్మణుల అభివృద్ధి కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేసి హస్తకళా నైపుణ్యాలను గుర్తించి సబ్సిడీ రుణాలు కల్పించాలని ఆర్థికంగా ఎదుగులకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కూటమి పాలనలో రోడ్లకి మహర్దశ







- సర్వాంగ సుందరంగా మారుతున్న గ్రామాలు
- పి. ఏ.సి.ఎస్ మాజీ అధ్యక్షులు కూన వెంకట సత్యన్నారాయణ


**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్ :** కూటమి పాలనతో గ్రామాలకు మహర్దశ పట్టిందని పి. ఏ.సి.ఎస్ మాజీ అధ్యక్షులు కూన వెంకట సత్యన్నారాయణ అన్నారు. పొందూరు మండలం మజ్జిల పేట గ్రామంలో హనుమాన్ గుడి వద్ద నుండి పెయ్యల నరసమ్మ ఇంటి వరకు ఎన్.ఆర్.జి.ఈ. ఎస్ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆమదాలవలస నియోజకవర్గంలో ప్రతీ ఒక్క గ్రామాన్ని సర్వాంగ సుందరంగా మార్చడమే ఆమదాలవలస ఎమ్మెల్యే, రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ అభిమతమని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన అతి కొద్ది రోజుల్లోనే అనేక అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రతీ గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను శరవేగంగా చేపడుతున్నట్లు తెలిపారు. ఎక్కడిక్కడ మురికి నీరు రోడ్లపై నిల్వ ఉండకుండా ప్రతీ గ్రామంలో కాలువలు , సీసీ రోడ్డు నిర్మాణాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్,ప్రస్తుత ఎమ్మార్వో ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ జనక చక్రవర్తి, ఎన్ని ప్రభాకర ,తెలుగుదేశం గ్రామ కమిటీ అధ్యక్షురాలు గురుగుబెల్లి భవాని , పైడి లక్ష్మం నాయుడు , , పూతి మల్లేశ్వర రావు , లొట్టి రాము , పోలాకి వెంకట రమణ ,గురుగుబెల్లి ప్రసాద రావు , గురుగుబెల్లి గద్దెం నాయుడు , సువ్వారి చంద్ర రావు , గురుగుబెల్లి సాంబ మూర్తి , నేతల రమణ ,జి.గోపాలం తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన సమాజం కోసం మహిళలు తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలి

**బాపట్ల సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** అసంక్రమిత వ్యాధుల నివారణ కోసం మహిళలు ముందస్తుగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ వి. వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. ఏరియా హాస్పిటల్‌లో శాసన సభ్యుడు వేగేశన నరేంద్ర వర్మతో కలిసి స్వస్థ నారీ సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. 18 ఏళ్లు నిండిన మహిళలు తప్పనిసరిగా క్యాన్సర్ స్క్రీనింగ్ చేయించుకోవాలని సూచించారు. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఈ పరీక్షలు జరుగుతాయని తెలిపారు. తరువాత కలెక్టర్ హాస్పిటల్ వార్డులను పరిశీలించి రోగులతో సమస్యలు తెలుసుకున్నారు. ఐసిడిఎస్ విభాగం ఏర్పాటు చేసిన స్టాల్‌ను సందర్శించి బాలింతలకు గర్భిణులకు పిల్లలకు అందించే బలమైన ఆహారం గురించి వివరాలు తెలుసుకున్నారు. డెంగ్యూ నివారణ చర్యలు, బాపట్లలో ట్రామా కేర్ సెంటర్, మెడికల్ కాలేజీ ఏర్పాటు కోసం చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.




## విశ్వకర్మ జయంతి సందర్భంగా కలెక్టర్, ఎమ్మెల్యే నివాళులు




**బాపట్ల సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లాలో ప్రతి ఒక్కరూ విశ్వకర్మ సిద్ధాంతాలను పాటిస్తూ ముందుకు సాగాలని కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ పిలుపునిచ్చారు.బుధవారం కలెక్టరేట్ పీజీఆర్ఎస్ హాల్లో విశ్వకర్మ జయంతి సందర్భంగా ఆయనతో పాటు బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విశ్వకర్మ జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించేందుకు నిర్ణయించిందని, ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన ద్వారా విశ్వకర్మ వృత్తిదారులకు రుణాలు, సదుపాయాలు అందుతున్నాయని తెలిపారు. ఎమ్మెల్యే నరేంద్ర వర్మ విశ్వకర్మ సంఘ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారి అభివృద్ధికి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ జి. గంగాధర్ గౌడ్, బిసి సంక్షేమ అధికారి బి. శివ నాగేశ్వరరావు, అధికారులు, విశ్వకర్మ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## నెల్లూరు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన వేణుగోపాల్ రెడ్డి



**సెప్టెంబర్ 17 నెల్లూరు జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి** నెల్లూరు, సెప్టెంబర్ 17 : నెల్లూరు జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ (డిఐపిఆర్వో)గా పి వేణుగోపాల్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. బుధవారం ఉదయం నెల్లూరు కలెక్టరేట్లోని సమాచార శాఖ కార్యాలయంలో ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారి చాంబర్ లో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ను, జాయింట్ కలెక్టర్ కే కార్తీక్ ను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. సమాచార శాఖలో సుదీర్ఘ కాలం పాటు వివిధ హోదాల్లో పనిచేసిన వేణుగోపాల్ రెడ్డి శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి సమాచార శాఖలో అసిస్టెంట్ డైరెక్టర్ గా పనిచేస్తూ డిప్యూటీ డైరెక్టర్ గా పదోన్నతి పొంది నెల్లూరుకు బదిలీపై వచ్చారు. జిల్లా మంత్రులు, జిల్లా కలెక్టర్ ఆదేశాలు, సూచనలు పాటిస్తూ, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంతో పాటు ప్రభుత్వపరంగా పాత్రికేయుల సంక్షేమానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా వేణుగోపాల్ రెడ్డి చెప్పారు. పలువురు జర్నలిస్టులు డిప్యూటీ డైరెక్టర్ ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## గుంతకల్లులో కార్పొరేట్ సెలూన్స్ షాపులు తొలగించాలని ప్రజలతో సంతకాల సేకరణ



**గుంతకల్లు సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణంలో కార్పొరేట్ సెలూన్స్ షాపులు తొలగించాలని క్షవరవృత్తి దారుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు ప్రజలతో సంతకాల సేకరణను చేపట్టడం జరిగింది.స్థానిక గుంతకల్లు ప్రజలు అయిన మంగలి బార్బర్ షాపుల జీవన విధానాన్ని కాపాడాలని క్షవర వృత్తిదారులు కడుపు కొడుతున్న కార్పొరేట్ సెలూన్ షాపులను లైసెన్స్ రద్దు పరచి స్థానిక మంగలి కులస్తుల జీవన విధానానికి తోడ్పడాలని వివిధ రూపాలలో సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీ ఎస్ రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామి దాస్ మాదిగ, గుంతకల్లు మండల ఉపాధ్యక్షులు జయరాం మాదిగ,క్రిస్టియన్ యునైటెడ్ ఫోరం పూల చింత ఆంథోనీ, ఎమ్మార్పీఎస్ మండల సహాయ కార్యదర్శి బి.నాగప్ప మాదిగ,వినోద్ కుమార్ మాదిగ,రాంబాబు మాదిగ, వెంకటేశులు మరియు క్షవర వృత్తిదారుల సంఘం సభ్యులు మంగలి బ్రహ్మయ్య,మంగలి బెలగంటి లక్ష్మీనారాయణ, మంగళ శివకుమార్, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## బాపట్లలో గృహాలపై డోర్ టు డోర్ సర్వే ప్రారంభం



**బాపట్ల సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల పురపాలక సంఘంలో ఆస్తి పన్ను పరిధిని విస్తరించేందుకు గృహాలపై డోర్ టు డోర్ సర్వే నిర్వహించాలని కమిషనర్ జి. రఘునాథ రెడ్డి ఆదేశించారు. రెవిన్యూ విభాగ సిబ్బంది, సచివాలయ అడ్మిన్ కార్యదర్శులతో జరిగిన సమీక్ష సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ, పట్టణంలోని పన్ను పరిధిలోకి రాని భవనాలను గుర్తించి,ఈ ఆర్ పి డేటాలో నమోదు చేసి సవరించిన డిమాండ్ నోటీసులను యజమానులకు అందజేయాలని సూచించారు.మొదటి విడతగా సెప్టెంబర్ 18న 10వ సచివాలయం తాలింఖన ఏరియాలో, 20న 11వ సచివాలయం భీమవారిపాలెం, 22న 14వ సచివాలయం శృంగారపురం, 24న ఇమ్మడిశెట్టివారిపాలెం ఏరియాలో సర్వే నిర్వహించనున్నారు. ఈ సర్వే అక్టోబర్ 10లోపు పూర్తికావాలని కమిషనర్ ఆదేశించారు. ఈ సమావేశంలో రెవిన్యూ ఆఫీసర్ అబ్దుల్ జబ్బార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు షేక్ ఇమాం, శివరామకృష్ణ, అన్ని సచివాలయ పరిపాలనా కార్యదర్శులు పాల్గొన్నారు.

# బాపట్లలో స్వాస్థ్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ ప్రారంభించిన కలెక్టర్, ఎమ్మెల్యే

**బాపట్ల సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల ఏరియా వైద్యశాలలో స్వాస్థ్ నారీ – స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వాసుదేవ వినోద్ కుమార్ తో కలిసి బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ, దేశ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమం ప్రారంభించడం ఆనందదాయకమని తెలిపారు. మహిళ ఆరోగ్యం – జాతీయ ఆరోగ్యం అనే ఆలోచనతో స్వాస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ ఆవిష్కరించబడిందని, ఆరోగ్యవంతమైన మహిళ శక్తివంతమైన కుటుంబానికి బలమైన ఆధారమని అన్నారు.మహిళలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు, ముఖ్యంగా క్యాన్సర్ స్క్రీనింగ్ చేయించుకోవాలని సూచించారు. వైద్య రంగంలో నూతన చికిత్సలు అందుబాటులో ఉన్నందున మహిళలు భయపడాల్సిన అవసరం లేదని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అన్నారు.అదేవిధంగా బాపట్ల జిల్లాలో మెడికల్ కాలేజీ, ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు కోసం చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ స్పష్టం చేశారు. అనంతరం ఏరియా ఆసుపత్రిలో వార్డులు, ఓపి విభాగాన్ని పరిశీలించి, రోగులతో మాట్లాడి వారి సమస్యలను



తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, బాపట్ల నియోజకవర్గ పరిశీలకుడు బొంతు శివసామిరెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి తాతా జయప్రకాశ్ నారాయణ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులు మరియు సహకార సంఘం పరస్పర సహకారంతోనే అభివృద్ధి మహాజనసభ లో సొసైటీ అధ్యక్షుడు నామా. కొండబాబు

. అక్టోబర్ నెలలో గ్రామంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

**తాళ్లపూడి ,సెప్టెంబర్ 17, ప్రజాజ్యోతి న్యూస్** ది తాడిపూడి విశాల సహకార పరపతి సంఘం నందు సొసైటీ అధ్యక్షులు నామా. వెంకట సు బ్బారావు (కొండబాబు) ఆధ్వ ర్యంలో మహాజన సభ నిర్వ హించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ రైతు బాగుంటేనే గ్రామం దేశం బా గుంటుందని అటువంటి రైతు అభివృద్ధి కోసమే సొసైటీ లను ఏర్పాటు చేయడం జరిగింద ని. సొసైటీ సేవలు రైతుల కి ఎల్లవేళలా అందుబాటులో ఉంటాయని అన్నారు. సొసైటీ అభివృద్ధి పథంలో నడుస్తుంద ని అంతే కాకుండా పదవి చేప ట్టిన అతి తక్కువ సమయం లోనే 25 లక్షల రూపాయల వరకు ఫిక్స్ డిపాజిట్లు చేయిం చడం జరిగిందన్నారు.ఇప్పటి వరకు గ్రామం లో నాలుగు ద ఫాలుగా యూరియా వచ్చిం దని గ్రామంలో ప్రతి రైతుకు యూరియా కొరత లేకుండా రైతులకు ఇస్తున్నామని, రాబో యే రోజుల్లో రైతులకు ఎటు వంటి ఇబ్బంది కలగకుండా చూస్తానన్నారు.సంఘంలోని క్రాఫ్ లోన్ లు ఇస్తున్నామని లాకర్ సదుపాయం కూడా కల దని అంతే కాకుండా సభ్యులు ఫిక్స్ డిపాజిట్లు చేసి సంఘ అభివృద్ధికి



సహకరించాలని కోరారు. అక్టోబర్ నెలలో సొసై టీ తరఫునుండి ఉచిత నేత్ర శిబిరం ఏర్పాటు చేస్తామన్నా రు .సొసైటీ గోడౌన్ కి సంబంధిం చి మరమ్మత్తులు నిమిత్తం తీర్మానం చేశారు. ఈ కార్యక్ర మంలో డైరెక్టర్లు నామా. రంగ నాయకులు, గొంతి రమేష్, సొసైటీ సీఈవో బొర్రా రామచం ద్రం, మాజీ సర్పంచ్ లింగం పల్లి సత్యనారాయణ, టిడిపి యువ నాయకులు సిద్ధన రాధా కృష్ణ, నామా సురేంద్ర కుమార్, కొలుకుల వెంకన్న బాబు తిరుమలశెట్టి సత్యనా రాయణ, వీరిశెట్టి. రాంబాబు, మల్నిడి చిట్టి దొర మరియు రైతులు సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు

# ప్రధాన నరేంద్ర మోడీ జన్మదినం వేడుకలను ఘనంగా నిర్వహించిన బిజెపి నాయకులు

**గుంతకల్లు సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని గుంతకల్లు పట్టణంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కొలిమి రామాంజనేయులు ఆధ్వర్యం లో ప్రధాని జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు బ్రెడ్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. బిజెపి నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం దేశ ప్రధాని నరేంద్ర మోడీ సారధ్యంలో దేశంలో మరియు ఆంధ్రప్రదేశ్ నందు కూడా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం భాగస్వామ్యంలో అన్ని రంగాలలో అన్ని వర్గాలలో సంక్షేమం,అభివృద్ధి వేగవంతంగా అభివృద్ధి చెందుతుంది అనడంలో ఏమా త్రం సందేహం లేదు అదే విధంగా మోడీ జన్మదిన పురస్కరించుకొని ప్రధానంగా దేశవ్యాప్తంగా మాతృ సమాను లైన మహిళలకు వారు సంపూ ర్ణమైన ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబము సమాజము దేశము బాగుంటుందని ఒక ముందు ఆలోచనతో మహిళ లకు వారి ఆరోగ్యాలు పరిర క్షణకై బుధవారం దేశ ప్రధాని నరేంద్ర మోడీ స్వస్తు నారి స్వశక్తి పరివార్ అభియాన్ పథకాన్ని ప్రారంభించి మహిళ లకు సంపూర్ణమైన ఆరోగ్య రక్షణకు శ్రీకారం చుట్టడమైన దని ఈ యొక్క పథకాన్ని ప్రతి మహిళలు



అందరూ కూడా ఉపయోగించుకోవాలని, తద్వారా సంపూర్ణమైన ఆరోగ్యంగా కాపాడుకోవాలని అలాగే చిన్న పిల్లలకు పోషకాహారం అందించే విధంగా ఈ పథకం దోహద పడుతుందనితెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు కొలిమి రామాంజనేయులు,జిల్లా ప్రధాన కార్యదర్శి నాగసము ద్రం శ్రీదేవి,పట్టణ ఉపాధ్య క్షులు జి.కృష్ణమూర్తి,పట్టణ కార్యదర్శి నారాయణరెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి వెంకట రాఘవేంద్ర,పట్టణ మహిళా అధ్యక్షురాలు లావణ్య,బి ఎం ఎస్ రాష్ట్ర కోకన్వీనర్ నెట్టికల్లు,ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కూటమి పాలనలో శరవేగంగా గ్రామాల అభివృద్ధి

- గ్రామాల అభివృద్ధి తోనే దేశ అభివృద్ధి సాధ్యమని నమ్మిన నాయకుడు చంద్రబాబు
- రాపాక పంచాయతీకి సుమారు 3 కోట్ల అంచనా వ్యయంతో మంజూరైన సీసీ రోడ్లు
- టీడీపీ జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు, మండల తెలుగు యువత అధ్యక్షులు కందాపు శ్రీనివాస రావు

**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది కాలంలోనే రాష్ట్ర వ్యాప్తంగా శరవేగంగా గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని టీడీపీ జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు, మండల తెలుగు యువత అధ్యక్షులు కందాపు శ్రీనివాస రావు అన్నారు. ఇందులో భాగంగా ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ ఆదేశాల మేరకు పొందూరు మండలం రాపాక పంచాయతీకి సంబంధించి సుమారు మూడు కోట్లకు పైగా సీసీ రోడ్లు,కాలువల నిర్మాణాలకు మంజూరైయ్యాయని తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం నాడు ఆయా రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి తోనే దేశ అభివృద్ధి సాధ్యమని నమ్మిన నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని పేర్కొన్నారు. ఎన్నికలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ అటు సంక్షేమాన్ని ఇటు అభివృద్ధిని అందిస్తున్నా ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. గత వైసిపి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని పూర్తిగా విస్మరిస్తే నేటి కూటమి ప్రభుత్వం గ్రామాల రూపురేఖలను ఏడాది కాలంలో పూర్తిస్థాయిలో మార్చివేసిందన్నారు. రాపాక పంచాయతీకి మూడు కోట్లు మంజూరు కాగా ఒక్క రాపాక గ్రామానికే 50 లక్షలు అంచనా వ్యయంతో మంజూరైయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొంచాడ నరేష్ , కొంచాడ గొల్లయ్య , కె చిన్నం నాయుడు , జామానా అప్పల నాయుడు ,పి పారం నాయుడు , శేషగిరి , మనోహర్ రావు , కిషోర్ కుమార్ ,కూటమి నాయకులు





## యూరియా పై రైతులకు అవగాహన ఏడిఏ వెంకట సుబ్బయ్య



**గోపవరం సెప్టెంబర్ 17(ప్రజాజోతిన్యూస్) బుధవారంనాడు** గోపవరం మండలం, టి సండ్రపల్లె గ్రామ పంచాయతీ నందు టి సండ్రపల్లె మరియు యస్ రామాపురం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం లో బాగంగా వ్యవసాయ అధికారి విజయ్ రావు ఆధ్వర్యంలో జరిగింది అయితే ఈకార్యక్రమం ని ఏడిఏ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది అందులో బాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం యూరియా పై అవగాహన కల్పిస్తూ శాస్త్రవేతలు నిర్ణంచిన మొతదులకంటే ఎక్కువగా వాడితే పంటలకు తెగుళ్ల ఎక్కువరావడం జరుగుతుంది, అలాగే వాటికీ పురుగుమందులు స్ప్రే చేయడం వల్ల పెట్టుబడి ఎక్కువ ఆదాయం తక్కువ అన్న రీతిలో ఇపుడు రైతులు అనుసరిస్తున్నారు, కాబట్టి రైతులకు మా విన్నపం ఏమంటే దాదాపుగా ఎరువులు పురుగు మందులు వాడకం మోతదు కంటే మించకుండా వాడాలి లేదా ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటిస్తే మీకు పెట్టుబడి తక్కువ అవుతుంది నాణ్యమైన ఉత్పత్తులు వాడతారని తెలుపుతున్నాం అలాగే పై పాటుగా నానో యూరియా ఎకరాకు 500 పిచికారీ చేసుకుంటే మంచిది. అలాగే ఈ పంట నమోదు తప్పనిసరిగా చేపించు కోవాలి లేదంటే మీకు వచ్చే పథకాలు అన్ని కూడా ఈ పంట నమోదు పై ఆధారపడి ఉంటాయి కాబట్టి బద్వేల్ వ్యవసాయ డివిజన్ పరిధిలోని ప్రతి రైతు ఉపయోగించు కోవాలి అని ఆయన అన్నారు

## ఇన్చార్జి దొర ఆదేశాలు పట్టించుకోని అనంతగిరి మండల మంచినీటి విభాగం అధికారులు.

తెలుగుదేశం నాయకులు ఆరోపణ.



**అనంతగిరి మండలం సెప్టెంబర్ 17. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** మండల కేంద్రమైన అనంతగిరి గ్రామానికినెలరోజులనుండి తీవ్రమైన మంచినీటి సమస్య ఏర్పడిందని స్థానిక ప్రజలు.తెలుగుదేశం పార్టీ నాయకులు సోవెరీ సుబ్బారావు. బాబి. చిట్టి తదితరులుఅరకు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ సివేరిదోన్నుదొరకు ఫిర్యాదు చేయగా స్పందించిన ఇంచార్జ్ వెంటనే సంబంధిత అధికారికి ఫోన్ చేసి అంతగిరి గ్రామానికి మంచినీటి సమస్య ఏర్పడిందని స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు ఫిర్యాదులు అందాయని తక్షణమే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకొని మంచినీటి సరఫరా చేయాలని దొర ఆదేశించిన సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడమేకాకుండా దొర ఆదేశాలను బేకాతరు చేస్తున్నారని నాయకులు తీవ్రంగా ఆరోపించారు. అధికారులు ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో అర్థమవుతుందని వివిధ శాఖలకు చెందిన అనంతగిరి మండల శాఖ అధికారులు ఇంకా వైసీపీ పాలనలో మునిగి తేలుతున్నారని సమస్యపై ఫిర్యాదు చేసిన స్పందించరని సమస్య పరిష్కారానికి చర్యలు కూడా తీసుకోరని ఆరోపిస్తున్నారు. అధికారులతీరుపై కార్యాలయంఎదుట ధర్నా చేస్తామని అన్నారు.

## అంగరంగ వైభవంగా దసరా ఉత్సవాలను నిర్వహిస్తాం

**ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షుడు కొండపల్లి చిన్న సుబ్బారావు**



**బద్వేల్ సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి న్యూస్)** బుధవారం నాడు బద్వేల్ పట్టణంలోని స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారిశాలలో ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షుడు కొండపల్లి చిన్న సుబ్బారావు, సెక్రటరీ ఉరిమి శ్రీనివాసులు మరియు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఈరోజు దసరా ఉత్సవాల ప్రత్యేక పుస్తకాలను ఆవిష్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ 22-09-25-నుండి 03/10/25 వ తేదీ వరకు దసరా ఉత్సవాలను కోలాటం చెక్కభజన కూచిపూడి నాట్యం డీజే లతో గతంలో ఎన్నడూ లేని విధంగా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈ దసరా ఉత్సవాలకు ఆర్యవైశ్యులు అందరూ కూడా సహాయ సహకారాలు అందించి ఈ ఉత్సవాలను జయప్రదం చేయాలని వారు కోరారు. అనంతరం మీడియా వారినీ పిలిచి వారికి పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ భూపాలం నాగరాజారావు, ఉపాధ్యక్షులు చాటకొండు సత్యనారాయణ ప్రసాద్, దర్శి సుబ్బరాజా, యాదాల కృష్ణమూర్తి, జూటూరు నాగరాజా, జాయింట్ సెక్రటరీలు దిండుకుర్తి సుబ్బరాయుడు, బెస్తమల్ల సునీల్ కుమార్, తుమ్మలపెంట వెంకటసుబ్బయ్య, సగల రాధాకృష్ణమూర్తి, గుబ్బ వెంకటేశ్వర్లు, కొండపల్లి సుభాష్ కుమార్, తోపాటు పలువురు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com